

website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com




# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

నవంబర్ 2015 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-



నేపాల్ ప్రధానమంత్రి శ్రీ కె.పి. శర్మ ఓలి

ప్రత్యేక వార్త లోపలి పేజీల్లో...



అవార్డు పొందిన

శ్రీ చంద్రశేఖర కల్కూరా



I.C.H.R. ఫెలోషిప్

అవార్డు పొందిన

డా॥ పుచ్చా వాసుదేవ

పరబ్రహ్మశాస్త్రి



ప్రముఖుని

పరిచయం

శ్రీ కె. వి. ఈశ్వర్



బ్రాహ్మణ

ఆణిముత్యాలు

రాష్ట్ర గీతం

తెలుగు తల్లికి

మల్లెపూదండ గీత

శంకరంబాడి సుందరాచారి





మయూర్

లిక్విడ్ బ్లూ వారి

విశిష్ట ఉత్పత్తులు





మయూర్


టాయ్‌క్లీన్

45-00 రూ॥ల

ఉచితం



# సాయిబాబా భక్తులకు అద్భుత అవకాశం !



ఐదు మంది చందాదారులను చేర్పించండి !
మీరు ఉచితంగా సంవత్సర చందా పొందండి !
పది మంది చందాదారుల్ని చేర్పించండి !
మీరు ఉచితంగా సంవత్సర చందాదారులుగా అవడమేకాక, సాయి పారాయణ గ్రంథం ఉచితంగా పొందటమే కాక, బాబా ల్యామినేటెడ్ ఫోటోను మీరు ఉచితంగా పొందండి !
ఈ అద్భుత అవకాశం పరిమిత కాలం మాత్రమే. త్వరపడండి !!

వివరాలకు : సాయిసన్నిధి, 5/52, శివాలయం వీధి, మార్కాపురం - 523 316.
సెల్ : 99662 50595, 94404 58966

## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



+



= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్చరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేదీ, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది. ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక.**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

**గమనిక:**- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగాచెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING

I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,

I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం

3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ

5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి. మేనేజర్, యజ్ఞోపవీతం,



ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా

సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.






**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన: ప్రచోదయాత్

సంపుటి : 13 (8) నవంబరు 2015 సంచిక : 8

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి.శాశ్వతమైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించుకోవాలి.(15-9-1895న బ్రహ్మావాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి సంచిక వెలువడింది).అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| నవంబరు,డిశంబరు,జనవరి నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| రాజకీయ పరిణామాల వ్యాసాలు . .. | : | 7 |
| ఏ.ఐ.బి.యఫ్ ముఖ్య సలహాదారు శర్మకు వినతి పత్రం | : | 8 |
| కరివెన సత్రంలో మళ్ళీ మొదలైన సంక్షోభం | : | 9 |
| ధర్మసందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీతెలకపల్లి | : | 10 |
| ప్రముఖుని పరిచయం -శ్రీకే.పి.ఈశ్వర్ | : | 11 |
| వార్తలు | : | 12,13 |
| **ధారావాహికం:** మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 14 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | : | 15,16 |
| రాహు కాలమంటే . . .. | : | 17,18 |
| గోత్రాలు | : | 19 |
| బ్రాహ్మణ ఆణిముత్యాలు | : | 20,21 |
| మీ పేరులోని రహస్యం తెలుసుకోండి | : | 22,23 |
| ప్రకటన | : | 24 |
| **ధారావాహికం:** జ్యోతిర్మార్గదర్శిని-శ్రీఅమరా సురేష్‌కుమార్ | : | 25 |
| అర్చకుల,దేవాలయాల వార్తలు | : | 26 |
| ప్రకటన | : | 27 |
| దేహమే దేవాలయం | : | 28 |
| వార్తలు | : | 29 |
| **ధారావాహికం:** పురాణ మీమాంస-బ్రహ్మశ్రీ కప్పగంతుల | : | 30 |
| ఆరోగ్య యజ్ఞం - స్త్రీల కోసం | : | 31 |
| **ధారావాహికం:** విద్యా,ఉద్యోగ సమాచారం | : | 32 |
| **ధారావాహికం:** చిన్నారుల పేజి-కాకభుశుండి పూర్వజన్మ వృత్తాంతం | : | 33 |
| నవంబరు నెల రాశిఫలాలు | : | 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 37,38 |



email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

## విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీగుడె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీఅయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.
శ్రీసోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.
శ్రీ కాకర.రామారావు,డొంకాడ అగ్రహారం,విజయనగరం,సెల్:7075487254.

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: **9966250595**ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవచ్చును.

**విజయవాడ,గుంటూరు,విశాఖపట్టణాలలో మా ప్రతినిధులుగా పనిచేసేవారు కావలెను. .సంప్రదించగలరు.**

## యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యా వందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండవని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు

## అక్టోబరు నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా విజయనగరం ప్రతినిధి శ్రీ కాకర.రామారావు,డొంకాడ అగ్రహారం -5మంది వార్షికచందాలు.
మా నెల్లూరు ప్రతినిధి శ్రీ వంకా శ్రీహరి ప్రసాదరావు-5 చందాలు
మా ఆత్మీయుల్లు శ్రీజె.కె.చిదంబరరావు,పత్తికొండ,కర్నూలుజల్లా - ఒక వార్షిక చందా
మా ఆత్మీయుల్లు డా॥ బి.సూర్యనారాయణరావు,వెంకటగిరి - ఒక వార్షిక చందా.
మాహైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు - ఒక వార్షిక చందా.
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు - రెండు వార్షిక చందా.

**వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!**

## పాక్‌లో హిందువులను బలవంతంగా ఇస్లాంలోకి మారుస్తున్నారు:అమెరికా చట్టసభ సభ్యులు .




వాషింగ్‌టన్: అక్టోబర్:4, పాకిస్థాన్‌లో మైనార్టీలుగా వున్న హిందువు పరిస్థితి దారుణంగా వుందంటూ అమెరికా చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులను,మానవ హక్కుల ఉల్లంఘనలను వారు తప్పుపట్టారు. సింత్ ప్రావిన్స్‌లో హిందువుల పరిస్థితి ఆందోళనకరంగా వున్నది. హిందువులను బలవంతంగా ఇస్లాంలోకి మారుస్తున్నారని, అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు లోరెట్టా శాంజన్ ఆరోపించారు. మత హింస విపరీతంగా పెరిగి పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.మదర్సల్లో కూడా మత విద్వేషం నూరి పోస్తున్నారని శాంజన్ వివరించారు.సింధీభాషను కూడా పాక్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని కాంగ్రెస్ సభ్యుడు బ్రాడ్‌షెర్మన్ ఆరోపించారు. హాఫిజ్ సయ్యీద్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చి పాక్ ప్రభుత్వం తప్పుపని చేస్తుందని కాంగ్రెస్ సభ్యుడు ఆడం చెప్పారు.విద్యా,ఉద్యోగాల్లో హిందువులకు అన్యాయం జరుగుతుందని వాషింగ్‌టన్ వేదికగా పనిచేస్తున్న సింధీపౌండేషన్ డైరెక్టర్ సుఫీ లెఘూరి ఆరోపించారు.


## నీరు

**నే**డు మనం నీరు తాగాలంటే ముందు స్వచ్ఛమైనవా కాదా అని చూస్తాం. అందుకే ఎక్కువగా మినరల్ వాటర్ కొని తాగుతుంటారు చాలామంది. కానీ భారతీయులు శతాబ్దాల కిందటే రాగి, ఇత్తడి పాత్రలను వాడి వీటిని శుభ్రపరిచి తాగడం ప్రజలకు అలవాటు చేశారు. రోబ్‌దీడ్ అనే మైక్రో బయాలజిస్ట్ ప్లాస్టిక్, మట్టి, ఇత్తడి రాగి పాత్రలలో విరేచనకారి అయిన బాక్టిరియా వేసి 24 గంటల తర్వాత పరిశీలించగా, రాగి, ఇత్తడి పాత్రలలోని బాక్టిరియా శాతం 80%తగ్గి ఉండగా, మిగిలిన పాత్రతలలో పెరుగుదల కనిపించింది. పురాణాలలో ఋషులు కూడా రాగి కమండలాలు వాడటం మనం చూసే ఉన్నాం. ఈ దేశంలో ఋషులు అంటే సైంటిస్టులు మరి. భారతీయులు మళ్ళీ రాగి, ఇత్తడి పాత్రలను వాడటం మొదలుపెట్టాలి.భారత్ దిగ్రేట్

**సేకరణ: వృఖానస రత్నాకంర**

జీవితంలో కోట్ల సంపాదించుకున్నప్పుడు కలగని ఆనందం ఒక మంచి మిత్రుడిని పొందగలిగినప్పుడు కలుగుతుంది.-సర్వేపల్లి

గాయత్రి యంత్రం







# సంపాదకీయం

## ఈర్ష్యాద్వేషాలతో భ్రష్టుపడుతున్న బ్రాహ్మణ సంఘాలు


బ్రాహ్మణత్వం అనేకత్వం.ఇది ఏ కాలంలోని పెద్దలు అన్నారో తెలియదు కానీ,ఇప్పటికీ బ్రాహ్మణులందరూ ఏకత్రాటిపై నడవలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణాలు- వారిలో వున్న ఈర్ష్యాద్వేషాలు,ఇగో ఇజమే.ఇటీవల ఒక పట్టణంలో బ్రాహ్మణ సదస్సు పేరుతో సభ జరిగింది.అక్కడనున్న బ్రాహ్మణసంఘానికి సమాచారం లేదు. తమను ఆశ్రయించుకున్న ఇద్దరు,ముగ్గురు వ్యక్తులు ఆసభను నిర్వహించారు. సభకు జాతీయ, రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘ నాయకులు వచ్చారు. వేదికపైకి సుమారు 20మందికి పైగాఆశీనులైనారు. ఇక వేదిక పడిపోతుందని జాతీయస్థాయి నాయకుడు ఆందోళన చెందాడు.అదే సమయంలో స్థానిక వ్యక్తి పేరును పిలుస్తున్నారు.జాతీయనాయకుడు తాను క్రిందికి దిగిపోతానని,ఒక్కొక్కరినీ పిలిస్తే మాట్లాడతామని చెప్పారు. తన పేరు పిలిచేటప్పుడు ఇలా ఆ నాయకుడు వెల్లడించడంతో స్థానిక నాయకుడు ఆవేశానికిగురై తనను అవమానపర్చారని గోలచేస్తూ,ఆ సభాస్థలి నుండి తనతో వచ్చినవారితో బయటికివెళ్తూ , సభాస్థలిలో వేసిన ప్లాస్టిక్ కుర్చీలను గాలిలోకి ఎగురవేశారు. ఆ కుర్చీలు సమావేశానికి వచ్చిన కొందరికి తగిలాయి.అందులో ఒంగోలునుండి ఈ సభకోసం వచ్చిన ఒక వృద్ధునికి కూడా తగిలింది.ఆ వృద్ధుడు బాధతో సభావేదిక పైకెక్కి ఇదేం సంస్కృతి అంటూ ఆవేదన చెందారు.సభా నిర్వాహకులైన ఇరువురూ ఆవేశంతో బయటికి వెళ్ళిన వారిని కళ్ళనీళ్ళపర్యంతో బ్రతిమిలాడి,బుజ్జగించుకుని తిరిగి సభాస్థలికి తీసుకు వచ్చారు. ఈ పరిణామాలను చూచిన జాతీయనాయకుడు,రాష్ట్రస్థాయి మరియు జిల్లా నాయకులు అవాక్కయ్యారు.అనర్గళంగా 45నిముషాలపాటు మాట్లాడగలిగే ఆ జాతీయనాయకుడు పట్టుమని పదినిముషాలు కూడా మాట్లాడలేదు. వేదికపై ప్రస్తుతం వున్న సంఘం తాలూకు అభియోగాలను చేసేవారు ఒక్కొక్కరూ మాట్లాడి వారి ఈర్ష్యాద్వేషాలను,తమ ఇగోను చాటుకున్నారు.సమావేశం ముగుస్తుండగా, వచ్చిన నాయకులకు వస్త్రాలతో సత్కారం, గలభ చేసి బయటికి వెళ్ళి తిరిగి వచ్చిన స్థానికులకు మెమోంటోలు ఇచ్చి వారిని కూడా అభినందించారు.ప్రస్తుతం నిద్రాణమైన సంఘంలో స్థానికులు హాజరైన వారందరూ పలు హోదాలు కలిగినవారే. వారే ఒకటికి రెండు,మూడు సంఘాల ఆవిర్భావానికి కారకులు.రెండు,మూడు సంఘాలతో స్థానికులైన బ్రాహ్మణులు తలపట్టుకుంటే ఇక ఆసంఘం నిద్రాణమై పోక ఏమౌతుంది..ప్రస్తుతం నిద్రాణమైన సంఘంలో ఐక్యతతో పనిచేయక,హోదాలకోసం పరితపిస్తే సంఘ నాయకులు మారచ్చుగాని వారివల్ల సంఘానికి ఒరిగేది ఏమీ ఉండదు. ఇది అక్షర సత్యం.

ఇలా ఉదాహరణకు ఇటీవల జరిగిన సంఘటన ఉటంకించాము. ఇలా చాలా చోట్ల ఈర్ష్యాద్వేషాలవల్ల బ్రాహ్మణ కులం కాదు బ్రాహ్మణ వ్యవస్థ భ్రష్టుపడుతున్నది.వీటిని సరిచేయగలిగేది ఎవరు? ఒక రాష్ట్రనాయకుడు సంఘంతో ప్రమేయం లేకుండా జిల్లా సంఘంలో ఒక హోదా కల్పించిన పదిరోజులకే రాష్ట్రస్థాయిలో మరో హోదా కల్పించడం జరిగింది. ఈ విషయం తమకు తెలియదంటే తమకు తెలియదని జిల్లా,రాష్ట్రనాయకులు పేర్కొంటున్నారు. తీరా విచారిస్తే ఆవ్యక్తి తన కారుసర్వీసింగ్ కోసం వెళ్ళిన సందర్భంలో రాష్ట్ర నాయయకుడు కలిసి ఆయన్ను బాగా చూసుకోవడంతో ఆయన సంతోషించి,ఆవ్యక్తికి సంభావనగా ఆ రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యుని పదవిని ఇచ్చారట. రాష్ట్ర సంఘానికి అవసరమైన నిధులు ఇస్తానని హామీ ఇచ్చినమేరకే ఆ సభ్యత్వం ఇచ్చినట్లు ఆ నాయకుడు వెల్లడించినట్లు మరికొందరు రాష్ట్ర బాధ్యులు వెల్లడించారు.గాయత్రీమాతే మనల్ని రక్షించాలి!






ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు



# నవంబరు,డిసెంబరు నెలల పండుగలు,సెలవులు మరియు శుభముహూర్తాలు



## నవంబరు శుభముహూర్తాలు

నవంబరు 1 ఆదివారం ఆశ్వియుజ బహుళ షష్ఠి, ఆరుద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.28 ని॥లకు ఉపనయనం, నూతన విద్యారంభం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు..

నవంబరు 2 సోమవారం ఆశ్వియుజ బహుళ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.58 ని॥లకు అన్నప్రాశనగృహప్రవేశం, క్రవిక్రయాదులకు.

నవంబరు 5 గురువారం ఆశ్వియుజ బహుళ దశమి, మఖనక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.15 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం నూతన వ్యాపారాదులకు

నవంబరు 6 శుక్రవారం ఆశ్వీయుజ బహుళ ఏకాదశి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.15ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయం, నూతన వ్యాపారాదులు

నవంబరు 16 సోమవారం కార్తీక బహుళ పంచమి, పూర్వాషాఢ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు

నవంబరు 18 బుధవారం కార్తీక బహుళ సప్తమి, శ్రవణ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 22 ఆదివారం కార్తీక బహుళ ఏకాదశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.9.45 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 27 శుక్రవారం కార్తీక బహుళ విదియ, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 30 సోమవారం కార్తీక బహుళ పంచమి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.05 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

## డిసెంబరు శుభముహూర్తాలు

డిసెంబరు 2 బుధవారం కార్తీక బహుళ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.55 ని॥లకు నూతన విద్యారంభం ఉపనయనం, నూతన వ్యాపారాదులకు

డిసెంబరు 16 బుధవారం మార్గశిర శుద్ధ పంచమి, ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి వ్యాపారాదులకు.

డిసెంబరు 17 గురువారం మార్గశిర శుద్ధ షష్ఠి, శతభిష నక్షత్రం, ధనురల్గం, ఉ.8.10ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం

డిసెంబరు 18 శుక్రవారం మార్గశిర శుద్ధ సప్తమి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లక విద్యారంభం, ఉపనయనం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు

డిసెంబరు 20 ఆదివారం మార్గశిర శుద్ధ దశమి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు విద్యారంభ, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు

డిసెంబరు 21 సోవవారం మార్గశిర శుద్ధ ఏకాదశి, అశ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

డిసెంబరు 24 గురువారం మార్గశిర శుద్ధ చతుర్దశి, రోహిని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం

డిసెంబరు 27 ఆదివారం మార్గశిర బహుళ విదియ, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.15ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు

డిసెంబరు 31 గురువారం మార్గశిర బహుళ షష్ఠి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.6.55ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు.

## పుష్యమాసము - శూన్యమాసము ముహూర్తాలులేవు.(డిసెంబరు'15,జనవరి'16)

2016 ఫిబ్రవరి 17 ఆదివారం మాఘ శుద్ధ దశమి, మృగశిర నక్షత్రం, మేషలగ్నం, ఉ.10.47 ని॥లకు అన్నప్రాశన, వివాహం, ఉపనయనం,

2016 ఫిబ్రవరి 18 గురువారం మాగశుద్ధ ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం, మేషలగ్నం, ఉ.11.08 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం వివాహం

2016 ఫిబ్రవరి 21 ఆదివారం మాఘశుద్ధ చతుర్దశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం రా.9.54 ని॥లకు ఉపనయనం, క్రయవిక్రయాదులకు

2016 ఫిబ్రవరి 24 బుధవారం మాఘబహుళ విదియ, పుబ్బ నక్షత్రం, మేషలగ్నం ఉ.9.28 ని॥లకు వివాహం, గృహప్రవేశము, ఉపనయనము.

2016 మార్చి 18 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు అక్షరాభ్యాసం

2016 మార్చి 20 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు.

2016 మార్చి 21 సోమవారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.

### నవంబరు 2015

7.విశాఖ కార్తె
9.మాస శివరాత్రి
10.నరకచతుర్థి
11.దీపావళి అమావాస్య
12.కేదార గౌరి వ్రతం, కార్తీక స్నానారంభం, ఆకాశదీపారంభము
13.భగినీహస్త భోజనము
14.త్రిలోచన గౌరీవ్రతం, నేహ్రూ జయంతి
15.నాగుల చవితి
21.యజ్ఞవల్క్య జయంతి, అనూరాధ కార్తె
23.చిల్కుద్వాదశి, శ్రీసత్యసాయి జయంతి
25.కార్తీక పూర్ణిమ, గురునానక్ జయంతి
29.సంకటహర చతుర్థి

### డిసెంబరు 2015

3.జ్యేష్ఠ కార్తె
6.అంబేద్కర్ వర్ధంతి
9.మాస శివరాత్రి
16.మూల కార్తె
17.సుబ్రహ్మణ్య షష్ఠి
19.కాలభైరవాష్టమి
21.గీతాజయంతి, ముక్కోటి, వైకుంఠ ఏకాదశి
22.మత్స్య ద్వాదశి
23.హనుమత్ వ్రతం
24.మిలాదున్‌నబీ
25.క్రిస్మస్, దతాత్రేయ జయంతి
26.శివ ముక్కోటి
29.సంకటహర చతుర్థి, పూర్వాషాఢ కార్తె

### జనవరి 2016

1.ఆంగ్ల సంవత్సరాది
6.సఫలైకాదశి
8.మాస శివరాత్రి
11.ఉత్తరాషాఢ కార్తె
12.శ్రీవివేకానంద జయంతి
14.భోగి, మకర సంక్రమణం
15.మకరసంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం
16.కనుమ
17.ముక్కనుమ, సావిత్రీ గౌరీవ్రతం
20.పుత్రైకాదశి
21.కూర్మద్వాదశి
24.శ్రవణ కార్తె
26.రిపబ్లిక్ డే
27.సంకటహర చతుర్థి
30.మహాత్మాగాంధీ వర్ధంతి

### ఫిబ్రవరి 2016

6.మాస శివరాత్రి, శని త్రయోదశి
7.ధనిష్ఠ కార్తె
8.చొల్లంగి అమావాస్య
12.మదనపంచమి
14.రథసప్తమి
15.భీష్మాష్టమి
18.భీష్మఏకాదశి, రామకృష్ణపరమహంస జయంతి
20.శతభిష కార్తె
22.వ్యాస పూర్ణిమ
22.వ్యాస పూర్ణిమ
26.సంకటహర చతుర్థి

**ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఆత్మ విశ్వాసమే ప్రధమ సోపానం.**



# అమరావతికి తలోమట్టి, తలో చెంబెడు నీరు–ఇదే రీతిలో ప్రధాని, ఇక ఆంధ్రప్రజల గతేంటి?



ఒక సెంటిమెంటు కోసం బాబుగారు ఆంధ్రప్రదేశ్‌లోని 13జిల్లాల్లోని అన్ని గ్రామాల్లోని మట్టిని,నీరును తెప్పిస్తే ప్రజలందరి ఆమోదం తెలిపినట్లుగా వారితో కమిట్‌మెంటు చేయించగా, ప్రధాని నరేంద్ర మోదీని చంద్రబాబు మట్టిని,నీరును కోరకపోయినా ఆయన ఆరెండూ ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

కొత్తరాజధాని అమరావతికి మోదీజీ కోట్లరూపాయల ప్యాకేజి ఇస్తారని ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం మరియు బి.జే.పి వారు బాహాటంగానే భావప్రకటన చేశారు.అయితే లౌకికంగా మోదీజీ మట్టి,నీరిచ్చి వెళ్ళిపోయారు.రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన పెద్ద ప్రచారం కారణంగా ప్రజలందరూ టి.వీలకు అతుక్కుపోయి,చెవులు నిక్కబోడు చుకుని ప్యాకేజి ప్రకటన కోసం ఎదురుచూసి తీవ్రస్థాయిలో నిరాశకు గురయ్యారు.

బాబుగారు మోదీజిని పొగిడే ధోరణిలో మోదీ ఇప్పటికే చాలా నిధులు ఇచ్చారు అని పదే పదే అనడం జరిగింది. దీంతో ఆయన (మోదీ) చంద్రబాబు ఇప్పటికి ఇచ్చిన దానితో తృప్తిపడు తున్నాడని మోదీజీ కూడా భావించినట్లున్నది అందుకే ఏప్రకటనా చేయకుండానే గాల్లోకి ఎగిరిపోయారు.ఇక బాబుగారు తన వ్యక్తిగత ఇబ్బందో ఏమిటో తెలియదు కానీ,ఆయన ఇంత మొత్తం కావాలని కానీ,ప్రత్యేక హోదా గురించి గానీ ఒక్కమాట అడగలేకపోయారు.ఇది రాష్ట్రప్రజలకు శాపమే మరి.**అడగందే అమ్మాయినా పెట్టదట**–ఈ సామెత నూటికి నూరుపాళ్ళు నిజమే అయ్యింది.

ఈ సభకు వి.ఐ.పి పాస్‌తో వెళ్ళిన మేధావుల సంఘం అధ్యక్షులు చలసాని ప్రసాద్,శివాజీ(సినిమా ఆర్టిస్ట్) సభనుండి బయటికి వచ్చిన తర్వాత ఒక్కమాట మాట్లాడలేదు.బాబుగారు, వారు ఒకే సామాజిక వర్గమే కారణం కావచ్చు.ప్రధాని ఈ సభలో హోదాను ప్రకటించకపోతే అది చేస్తాం,ఇది చేస్తాం అని ప్రకటించిన వారు పత్తాలేరు.ఇక ప్రతిపక్షనాయకుడు జగన్‌కూడా గమ్ముగానే వుండిపోయారు.ప్రతిపక్షం ఎక్కడ దృఢంగా వుండదో అక్కడ ప్రజలకు ఏమాత్రం న్యాయం జరుగదు. అలుపెరగని పోరాటమే ప్రతిపక్ష లక్షణం కావాలి. ఎందుకో వై.యస్.ఆర్.పి.స్తబ్ధతకు లోనైపోయింది.

# జాతీయస్థాయిలో భారతీయ జనతాపార్టీ బలహీన పడుతుందా?

భారతీయ జనతాపార్టీ అంటే యావత్ బ్రాహ్మణులకు ఎనలేని అభిమానం.హిందూత్వం,ఆస్తికత్వాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ఆపార్టీపట్ల ఆకర్షితులవుతారు.కేంద్రప్రభుత్వంను చేజిక్కించ్చుకున్న భారతీయజనతాపార్టీ తనదైన ముద్ర ఇంత వరకూ చూపలేకపో యిందనే చెప్పాలి.మంత్రి వర్గంలోనూ,తమ రాష్ట్రముఖ్యమంత్రులపై అవినీతి ఆరోపణలపైగాని,కేంద్రమంత్రి శృతి విద్యా సర్టిఫికెట్ల విష యంలోగానీ వివాదం చెలరేగినపుడు తగినట్లు వ్యవహరించలేదు. ఇవన్నీ ఒకటైతే ముఖ్యంగా గోవధ విషయంలో కేంద్ర స్థాయిలో నిషేధించాలన్న చట్టం చేయాలని రామ్‌దేవ్ లాంటివారు డిమాండ్ చేసినా ఫలితంలేదు. అయితే ఉత్తరప్రదేశ్‌లో అక్కడి రాష్ట్రప్రభుత్వం గోవధను నిషేధించింది. ఎవరైనా దానికి పాల్పడితే తగు కఠిన చర్యలు తీసుకునేలా చట్టం చేశారు. భారతీయజనతాపార్టీకి గోవుపట్లకోత కోస్తే ఎనలేని భక్తిని ప్రదర్శించేవారు ఇన్నాళ్ళయినా **"గోవధ నిషేధం"** చేయలేకపోయారు.ఇది భారతీయ జనతాపార్టీకే సిగ్గుచేటైన విషయం.

ఇక వీరి పరిపాలనా లోపాలు అనేకం.ధరల నియంత్రణ లేకపోయింది.ఆఖరుకు ఉల్లి ధర ఆకాశాన్ని అంటితే సామాన్యులు సైతం రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తేగానీ దానికి కళ్ళేం వేయలేక పోయారొక కందిపప్పు ధర సంగతి సరే సరి!

జాతీయ స్థాయి అవార్డులు పొందిన సాహిత్యపరులు వారిపై జరుగుతున్న దాడులకు నిరసనగా వారి అవార్డులను తిరిగి ఇచ్చేస్తున్నా ఇప్పటకీ చర్యలేదు. వారందరినీ కూర్చోబెట్టి సమస్య పరిష్కారానికి కృషిచేయలేకపోయారు. అయితే మన తెలుగు రాష్ట్రాల్లోని ఒక్క సాహితీ అవార్డు గ్రహీత స్పందించి తమ అవార్డులను తిరిగి ఇవ్వలేదు.ఇది మన దౌర్భాగ్యం.గోమాంస విక్రయాలను అరికట్టలేకపోయారు. ఇపుడు దీనిపై మరికొందరు రచయితలు,సామాజిక కార్యకర్తలు స్పందించి వారు ప్రభుత్వం ద్వారా అందుకున్న పురస్కారాలను తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేస్తు న్నట్లు ప్రకటించారు.అయితే ఈ విషయంపై ఆంధ్రభూమి సంపాదకులు శాస్త్రిగారు స్పందించి కాశ్మీర్‌లో పండితులను వూచ అపుడు స్పందించని వీరు ఇపుడు స్పందించడం విడ్డూరమని ఆయన అన్నారు.

బి.జే.పి.పరిపాలనలో రెండేళ్ళు గడిచినా ప్రజలకు ముఖ్యంగా హిందువులకు సైతం ఏమీ చేయలేకపోయింది. హిందు వులపై జరుగుతున్న దాడులకుగానీ,ఇతర దేశాలనుండి ముస్లీం, క్రిష్టియన్ వారికి వస్తున్న నిధులపై నిఘా గానీ చేయలేకపో యింది.

**ఆనందానికి మించిన ఆరోగ్యం లేదు. సంతోషానికి మించిన సంపద లేదు,సేవకు మించిన స్వర్గంలేదు.–కెల్ల త్రినాథ్.**

# విజయవాడలో ''ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణభవన్" ఏర్పాటుకు కృషిచేయాలి.



ఉమ్మడి తెలుగు రాష్ట్రంగా వున్నపుడు రాజధానిలో **"బ్రాహ్మణ భవన్"** ఏర్పాటు జరుగలేదని, తెలంగాణా విడిపోయిన తర్వాత సాక్షాత్ తెలంగాణా ముఖ్య మంత్రి కే.సి.ఆర్ **"తెలంగాణా బ్రాహ్మణ భవన్"** నిర్మాణానికి రూ. 10కోట్లరూపారలు నిధులిస్తానని హామీ ఇచ్చారని, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలోనైనా **"ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ భవన్"**ను ఏర్పాటు కు తగు కృషిచేయాలని **ఆల్ ఇండియా బ్రాహ్మిణ్‌ఫెడరేషన్ ముఖ్య సలహాదారు కోటశంకర శర్మకు మార్కాపురం తాలూకా బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు ఓరుగంటి మల్లిక్ ఒక వినతిపత్రంలో కోరారు.** "బ్రాహ్మణసదస్సు" పేరుతో మార్కాపురంలో అక్టోబరు24వతేదీన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా వచ్చిన కోటకు మల్లిక్ వినతి పత్రమిచ్చారు. రాష్ట్రస్ధాయిలో బ్రాహ్మణ జనాభా సర్వే చేయించాలని,బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పోరేషన్‌వారి ద్వారా నైనా ఈ సర్వే జరపాలని ఆయన కోరారు.డాక్టర్లు,లాయర్లు,వివిధ స్ధాయిలో మేధావులైన బ్రాహ్మణుల డేటాను సేకరించేలా చూడాలని కోరారు.కార్పోరేషన్ ద్వారానే ప్రతి మండల కేంద్రంలో బ్రాహ్మణులు అపరకర్మలు చేసుకునేందుకు భవనం నిర్మించేలా కృషిచేయాలని కోరారు.దేవాదాయశాఖ పరిధిలో వున్న చిన్న చిన్న దేవస్ధానాలలో పనిచేస్తున్న అర్చకులకు లేబరు చట్టం ప్రకారం కనీసవేతనాన్ని ప్రభుత్వమిచ్చేలా చూడాలని కోరారు.దేవాదాయ ధర్మాదాయ శాఖనుండి ధార్మిక పరిషత్‌ద్వారా పాలకవర్గాల నియామకం చేయాలని,అందులో తప్పనిసరిగా బ్రాహ్మణుడ్ని ధర్మకర్తల మండలిలో సభ్యునిగా నియమించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడితేవాలని ఆయన కోరారు.ప్రతి జిల్లాస్ధాయిలో **"బ్రాహ్మణ భవన్"**కు తగు స్ధలం,భవననిర్మాణం జరిగేలా చూడాలి.

జాతీయ స్ధాయిలో బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటుకు కృషిచేయాలని,ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వ పరంగా బ్రాహ్మణ భవన్‌లను నిర్మించేలా చూడాలని,జాతీయస్ధాయిలో బ్రాహ్మణ జనాభా సర్వే జరపాలని మల్లిక్ కోరారు. వినతి పత్రం అందుకున్న వారిలో కోటతో పాటు రాష్ట్ర సమాఖ్య ప్రధాన కార్యదర్శి కె.సతీష్‌శర్మ,ప్రకాశంజిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అన్నంరాజు సుబ్బారావు తదితరులు వున్నారు.

# శ్రీశైలంలో ఘనంగా జరిగిన రాష్ట్రసమాఖ్య తృతీయ సమావేశం

కర్నూలుజిల్లా శ్రీశైల మహాక్షేత్రంలోని శారదాపీఠం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవాసంఘ సమాఖ్య తృతీయ కార్యవర్గ సమావేశం అక్టోబరు 25వతేదీన సమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ శర్మ అధ్యక్షతన జరిగింది.గత ఎనిమిది నెలలగా రాష్ట్రసమాఖ్య చేసిన పనులును సమావేశంలో వెల్లడిస్తూ ఒంగోలులో కొత్తగా జిల్లాస్ధాయి యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు,ప్రధాన కార్యదర్శి కె.సతీష్‌శర్మ వెల్లడించారు. కోశాధికారి మల్లాది శ్రీనివాసరావు సమాఖ్య జమాఖర్చులు వివరిస్తూ,సమాఖ్య ఆర్ధికపుష్టికి తగు సహకారం అందించాలని కోరారు.ఆర్షధర్మం పున:ప్రారంభించాలని,ఏ.పి.ప్రత్యేక హెూదాపై విజయవాడలోఅనంతపురంలోను జరిగిన రౌండ్‌టేబుల్ విషయాలను ప్రస్తుత అమలులో వున్న రిజర్వేషన్ల గురించి సమావేశం చర్చించింది.జైపూర్‌లో జరిగిన ఆల్ ఇండియా బ్రాహ్మిణ్‌ఫెడరేషన్ ముఖ్యసలహాదారు శంకరశర్మ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని పలు విషయాలను వెల్లడించారు. కొత్తగా నామినేట్‌చేసిన మహిళా అధ్యక్షురాలును సమావేశంలో పరిచయం చేశారు.అలాగే రాష్ట్రసంఘ అనుబంధమైన యువజన సంఘ అధ్యక్షులు తమ శాఖలను త్వరలో విస్తరిస్తామని వెల్లడించారు.శ్రీశైలమహాక్షేత్రంలో జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులకే కాదు ఎవరైనా పాల్గొనేలా ఏర్పాటుచేశారు. వివిధ ప్రాంతాలను నుండి కార్యవర్గ సభ్యులు కానివారు కూడా హాజరై తమకు కూడా కార్యవర్గంలో చోటుఇవ్వాలని వారు కోరడం,వారి నుండి వారి బయోడేటాలు,క్రిందిస్ధాయి లేదా జిల్లాస్ధాయి శిఫారసులేకుండానే కొందరు వ్యక్తులను కార్యవర్గసభ్యులుగా తీసుకుంటున్నట్లు ప్రకటించడం జరిగింది. రాష్ట్రకార్యదర్శి ఫలానావ్యక్తిని మీ జిల్లాలో తీసుకోదలచాం మీరు లెటర్‌ప్యాడ్‌పై వ్రాసి యివ్వండి అని ఆదేశించడంతో ఆదే తీరిలో జిల్లా స్ధాయి కార్యవర్గ అనుమతి లేకుండానే వ్యక్తిగతంగా రాష్ట్రస్ధాయి కార్యవర్గంలో చోటుకల్పించడంతో కొంత విమర్శకు తెరలేపింది.

సమావేశానికి విచ్చేసిన వారికి ఏ.ఐ.బి.యఫ్.జాతీయ యువజన అధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్,శ్రీశైలదేవస్ధానంలో పాలకవర్గసభ్యులు చిట్టిబొట్ల భరద్వాజశర్మ ఉచిత దర్శనం చేయించారు. అలాగే ఉచిత వసతి,భోజన వసతి కల్పించారు. పలువురు కార్యవర్గ సభ్యులు కుటుంబ సమేతంగా హాజరుకావడంతో **"స్వామి కార్యం, స్వకార్యం"** నెరవేరినట్లయ్యింది. మొత్తంమీద సమావేశం ఎంతో ఆహ్లాద వాతావరణంలో,ధార్మిక క్షేత్రంలో జరగడం సభ్యులను ఉత్సాహపర్చింది. వచ్చే సమావేశం సింహాచలంలో జరపాలని సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌కోరగా అక్కడ జరిపేందుకు సమావేశం అంగీకరించింది.

# కరివెన సత్రంలో మళ్ళీ మొదలైన సంక్షోభం !

శ్రీశైల కరివెన సత్రం నిర్వహణలో మళ్ళీ సంక్షోభం మొదలైంది. గత నెలలో మహనందిలో జరిగిన కార్యవర్గ సమావేశం లో వృద్ధుడు, అనారోగ్యానికి గురైన ప్రధాన కార్యదర్శి స్థానే మార్కాపురంలో కొంతకాలం వైద్యునిగా ప్రాక్టీసు చేసిన డాక్టర్ వేణు గోపాల్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొని ఆయన పనిచేస్తున్న ట్రెజరర్ స్థానంలో కార్యవర్గసభ్యునిగా వున్న (గతంలో ఒక వర్గానికి ప్రాతినిధ్యం వహించి, మృతిచెందిన తొగర్చేటి రామమూర్తి సోదరుడైన ) టి.వి.రమణను ఎన్నికచేసుకున్నట్లు కర్నూలు జిల్లా దినపత్రిక ఎడిషన్లలో ప్రచురితమైంది.

నెలరోజుల్లోనే ఈ కార్యవర్గం సంక్షోభానికి గురైంది. మహనంది సమావేశంలో తాను ప్రధాన కార్యదర్శిగా ఎన్నికకాబడి నట్లు అన్ని శాఖలకు సమాచారం అందించగా, ఆమేరకు బోర్డులు సైతం సవరించబడ్డాయి. అయితే, తాను ఇప్పటికి, ఎప్పటికీ ప్రధాన కార్యదర్శినే అంటూ యం.డి.వై.రామమూర్తి అన్ని శాఖలవారికి ఫోన్ ద్వారా తెలియపర్చడం, దానికి సత్ర అధ్యక్షుడైన చిట్టిబొట్ల త్యాగరాజ శర్మ మద్దతు ఇచ్చినట్లు తెలుస్తుంది. కాగా, అక్టోబరు 31వతేదీన కర్నూలు జిల్లా యస్.పి.ప్రమేయంతో తాను కరివెన సత్ర ప్రధానకార్యాలయమైన శ్రీశైలంను తన ఆధీనంలోకి తెచ్చుకున్నట్లు **"యజ్ఞోపవీతం"** పత్రిక కార్యాలయానికి త్యాగరాజశర్మ స్వయంగా తెలియజేశారు. కాగా, నవంబరు 1వతేదీన కర్నూలు కార్యవర్గసభ్యుల సమావేశం జరిగినట్లు ప్రస్తుతం అధ్యక్షుడుగా వున్న చిట్టిబోట్ల త్యాగరాజశర్మను తొలగించినట్లు వారు కర్నూలు పత్రికల్లో ప్రకటించారు. త్యాగరాజశర్మ స్థానే కర్నూలుకు చెందిన డా॥బి.శంకరశర్మను అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు అందులో ప్రకటించారు. గతంలో తొగర్చేటి వర్గానికి చెందిన అప్పటి ఉపాధ్యక్షులుగా వున్న కల్కూరాకు, జగన్మోహనరాజుకు, అప్పటి కోశాధికారి అయిన ఓరుగంటి మల్లిక్‌కు, నంద్యాల కేశవశర్మను మద్దతును త్యాగరాజశర్మ కోరినట్లు తెలిసింది. అయితే ఎవరూ ఆయనకు మద్దతివ్వక పోవడంతో ఆయనే ఒంటరి పోరాటం సాగించినట్లు తెలిసింది.

తాను అధ్యక్షుడునని అని, తనను తొలగించే అధికారం లేదని పోలీసులను ఆశ్రయిస్తూ, కాశీ సత్రానికి చెందిన రూ.కోటీ 50లక్షల నిధులు ట్రెజరర్‌గా వున్న డా॥వేణుగోపాల్ డ్రా చేసారని. ఆయనపై తాను క్రిమినల్ కేసును పెట్టినట్లు త్యాగరాజశర్మ **"యజ్ఞోపవీతం"** కార్యాలయానికి ఫోన్‌లో వివరించారు. స్టేతస్కో వున్నందున ఎలాంటి కార్యకలాపాలు, సమావేశాలు, ఎన్నిక లు జరిపేందుకు అవకాశం లేదని ఆయన చెబుతున్నారు. మొత్తంమీద కార్యవర్గం సంక్షోభంలో వుంది. సత్రాల్లో పనిచేసే సిబ్బందికి తలనొప్పి అయ్యింది.

## పుష్పగిరి పీఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీ

పుష్పగిర పీఠం యొక్క 49వ పీఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీ స్వామి వార్లు బాధ్యతను స్వీకరించారు. 2007లోనే మఠం నిర్వహణ బాధ్యతలు శ్రీవిద్యాశంకరభారతీ స్వామివారు స్వీకరించి నెరవేరుస్తున్నారు. దేశంలోని వివిధ ప్రదేశాలలో వేదాధ్యయనం చేశారు. నృశింహ భారతీస్వామి వారి హఠాన్మరణం తర్వాత వీరు మఠం యొక్క బాధ్యతను పూర్తిగా తీసుకున్నారు. ప్రస్తుతం 35 సం॥ల వయసుగల శ్రీశ్రీశ్రీశంకరభారతీస్వామివారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని పెద్దశంకరపీఠమైన పుష్పగిరి పీఠం ప్రస్తుతం క్లిష్టపరిస్థితికి అవసరమైన మార్గదర్శనం చేయాలని స్వామివారికి విన్నవించుకుంటున్నాము.

## ఏ.పి.బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు

హైదరాబాద్: పేద బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదిగేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సహకార పరపతి సంఘాన్ని (ఏ.పి.బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటి, ఏ.బి.సి-సి.యస్ ) ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఇప్పటికే ఏర్పాటైన ఏ.పి. బ్రాహ్మణ సంక్షేమ సంస్థ (ఏ.బి.సి) తో ఏ.బి.సి-సి.యస్ కలిసి పని చేస్తుంది. సహకార చట్టాలకు లోబడి సంస్థను రిజిష్టర్ చేయాలని నిర్ణయించారు. ఏ.బి.సి.-సి.యస్‌కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమిస్తారు. సంస్థకు 20కోట్ల రూపాయలు, సీడ్ క్యాపిటల్‌గా సమకూర్చారు. ఈ మేరకు రెవిన్యూ(ఎండోమెంట్) శాఖ ముఖ్యకార్యదర్శి జె.యస్.వి.ప్రసాద్ పేరిట ఉత్తర్వులు జారీ చేశారు.

## డిసెంబరు 6వతేదీన సత్తెనపల్లిలో కార్తీక సమారాధన

సత్తెనపల్లె: కార్తీకమాస సందర్భంగా డిసెంబరు 6వతేదీన సత్తెనపల్లి లో **"కార్తీకసమారాధన"**జరుపనున్నట్లు బ్రాహ్మణసేవాసంఘ నాయకులు గణపవరపురంగారావు, మన్నవపూర్ణచంద్రప్రసాద్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అన్ని రంగాల్లోని నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి ఆయాదంపతులను సన్మానం చేయబడుతుందని చెప్పారు. బ్రాహ్మణులైన పేద వారికి ఆర్థికసహాయం, విద్యార్థులకు స్కాలర్ షిప్ వంటి కార్యాచరణను రూపొందించ బడతాయని వారన్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్రనాయకులు విచ్చేయనున్నారని వారు తెలిపారు.

## చంద్రబాబుకు గుడి కట్టిస్తాం !



ఆంధ్ర రాజధాని తుళ్లూరు ప్రాంతంలో ఏ.పి చంద్రబాబుకు గుడి కట్టేందుకు బుడ్డి సతీష్‌బాబు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వీరు మండల టి.డి.పి. ఉపాధ్యక్షులు.



## ధర్మసందేహాలకు సమాధానాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తలికపల్లి విశ్వనాధశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్: 040-24033326.సెల్: 9494872432.

**శ్రీమాన్ వేంకట నాగేంద్ర ప్రసాద్,హైదరాబాద్.**

ప్రశ్న: లక్ష్మీదేవికి,గణపతికి ఏ విధంగా సంబంధం వుంటుంది?దీనిలో అంతరార్ధం ఏమిటో తెలుపండి?

**జవాబు:** *ఓం శ్రీం గం సౌమ్యాయ గణపతయే వరవరద సర్వజనం మే వశమానయ స్వా:*
*సాధారణ గణేశ మంత్రం వక్రతుండాయ హుమ్*

పై రెండు మంత్రములు ప్రామాణికమైన మంత్రశాస్త్రము లోనివి.వీనిని 4,5 లక్షల సంఖ్యలో జపించినచో సిద్ధించునట.ఇట్లు ఈ రెండింటిలో మంత్ర భేదమే కానీ,గణపతి దేవుడు తత్వం ఒక్కటే.

ఇక్కడ లక్ష్మీ అనగా ప్రకృతి రూపమైన ధనము మాత్రమే.విష్ణుదేవుని భార్య అని అర్ధం కాదు. లక్ష్మీ అష్టోత్తరములో ప్రకృత్యై నమ:, వికృత్యై నమ: – అని మొట్టమొదటనే ప్రకృతి,వికృతి స్వరూపిణిగా వర్ణింపబడినవి.

**ప్రశ్న: త్రిమూర్తులలో బ్రహ్మకు దేవాలయం ఎందుకు లేదు? పూజలెందుకు చేయరు?శ్రీమహావిష్ణువు యొక్క నాభి నుండి ఉద్భవించినవాడు కదా! ఈ విషయంపై సందేహం నివృత్తి చేయండి-**

**జవాబు:** అయ్యా! ప్రసాద్‌గారు ఈ త్రిమూర్తుల వైభవాలు ఒక్కోక్క పురాణములలో ఒక్కోక్క విధానముగా వున్నవి. **ఏకైవ మూర్తి: బిభిదే త్రిధా సా** అని నిర్ణయించినారు. వారు ముగ్గురూ ఒక్కటే. ముగ్గురు కాదు. బ్రహ్మను అన్నీ హెూత్రాల అగ్నిముఖాలలో స్ధాపించు చుందురు. శివుని, విష్ణువును ఎందుకు స్ధాపించారు అని అడుగ కూడదు. ఒక్కోక్క కర్మకు ఒక్కొక్కరు ముఖ్యము. విగ్రహారాధనకు ఒకరు ముఖ్యమైతే, ఆ శరీర ఉపాసనకు మరొకరు ముఖ్యము.ఆ దేవతల విషయం చర్చించుటకు వీలగు విషయములు కావు.

**ప్రశ్న: అమావాస్య దినమున పితృతర్పణములైన తర్వాత నిత్యదీపారాధన,దేవతార్చన అభిషేకాదులు యధావిధిగా చేసుకోవచ్చునా?**

**జవాబు:** అమావాస్యనాటి కార్యక్రమములు అయిన తర్వాత దైవ కార్యక్రమములు చేయవచ్చు.



## సుఖ దు:ఖములకు మన పుణ్య,పాపములే కానీ మరొకరు కాదు.

బహ్మశ్రీ తలికపల్లి విశ్వనాధశర్మ,యం.ఏ.,హైదరాబాద్.

*శ్లో॥ సుఖస్య దు:ఖస్య న2కోపి దాతా పరోద దాతీతి కుబుద్ధిరేషా*
*అహం కరోమీతి వృధాభిమాన: స్వకర్మ సూత్ర గ్రధితో హి లోక:*

మనకు ఒకరివల్ల సుఖము కలుగుతుంటుంది. మరొకరి వలన దు:ఖము కలుగుతుంటుంది. ఆ సుఖము ఆ మనిషి వలన వచ్చినది కాదు.ఆ దు:ఖము ఆ మనిషి వలన వచ్చినది కాదు. ఇతరులు ఎవరో నాకు దు:ఖము కలుగచేసినారు. సుఖము కలుగ చేసినవారు అని అనుకోవటం మంచి జ్ఞానము కాదు.నేను చేసినాను అని అనుకోవడం వ్యర్ధమైన అభిమానమే.మన పుణ్యము వల్లనే ఒక వ్యక్తి వలన సుఖము వస్తుంది గానీ,ఆ సుఖానికి కారణం ఆ వ్యక్తి కాదు. మన పుణ్యమే. మనకు దు:ఖము వచ్చినది కూడా మన పాపము వల్లనే.ఒక వ్యక్తి వలన కాదు. ఇట్లు అనుకున్నచో ఎవరికినీ ఎవరి యందు కోపము రాదు. ప్రజలందరూ తోలు బొమ్మలాటవలె తమ తమ ఖర్మల పరంపర అనే దారంతో కట్టబడి ఆడుచున్నారు. అంతేకానీ మనుషులు కారణం కాదు.

ఇది మన ప్రాచీన విజ్ఞానం యొక్క మహా ఘనత వహించిన విశ్లేషణ. అప్పుడు లోకంలో విద్వేషాలు,ఈ పగలు, ఈ అభిమానాలు పరస్పరం వుండవు.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:......................................................................

ఊరు:......................................................................

మీప్రశ్న:..................................................................

..............................................................................

..............................................................................

పంపినవారి సంతకము.



**ఏ.ఐ.బి.యఫ్.చీఫ్ అడ్వయిజర్ కోటకు,రాష్ట్రసమాఖ్య ప్రధాన కార్యదర్శి సతీష్‌లు మార్కాపురం వచ్చిన సందర్భంలో సన్మానించిన ఓరుగంటి మల్లిక్ ,ప్రక్కన రాష్ట్ర సమాఖ్యకు నామినేట్ చేయబడిన శిరసనగండ్ల సుబ్రహ్మణ్యం,ఓ.సుబ్రహ్మణ్యం.**



# కీ॥శే॥జానమద్ది హనుమచ్ఛాస్త్రి పీఠం అవార్డు గ్రహీత కె.సి.కల్కూరా

కీ॥శే॥జానమద్ది హనుమచ్చాస్త్రి(బ్రౌన్ శాస్త్రి) 91వ జన్మదినోత్సవ సందర్భంగా కడపలోని జానమద్ది హనుమచ్ఛాస్త్రి పీఠం నాల్గవ సాహితీ పురస్కార ప్రధానోత్సవం అక్టోబరు 18వ తేదీన బ్రౌన్ గ్రంధాలయంలో జరిగింది.చంద్రశేఖరకల్కూరాకు ఈ ఏడాది తమ పీఠం నుండి పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ఆచార్య బేతంబొట్ల శ్యామసుందర్,ఉపకులపతి యోగివేమన విశ్వవిద్యాలయం, వారు సభాధ్యక్షత వహించగా,గౌరవ అతిధిగా జస్టీస్ సి.వి.నాగార్జునరెడ్డి,ఆత్మీయఅతిధిగా డా॥ మల్లెమాల వేణు గోపాల్ (కథ,నవలా రచయిత),హాజరు అయ్యారు.

శ్రీచంద్రశేఖర కల్కూరా26-6-1940లో కర్ణాటక రాష్ట్రంలో ఉడిపి జిల్లా కురాడి గ్రామంలో శ్రీమతి లక్ష్మీదేవమ్మ, శ్రీకల్కూరాలకు జన్మించారు. దిగువ తరగతి వ్యవసాయ కుటుంబా నికి చెందిన వీరు ప్రాథమిక విద్యాభ్యాసం ఉపిడిలో పూర్తిచేసి, కర్నూలులోని ఉస్మానియా కళాశాలలో పట్టభద్రులై,బెంగళూరులోని న్యాయశాస్త్ర కళాశాలలో పట్టభద్రులయ్యారు.కొంతకాలంపాటు కర్నూలులో న్యాయవాదిగా పనిచేశారు.

కుటుంబపరంగా వస్తున్న హెూటల్ పరిశ్రమలో అడుగు పెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూటల్ అసోసియేషన్ అధ్యక్షు లుగా,కర్నూలు జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండ్రస్టీస్ సంస్థ అధ్యక్షులుగా, లైన్స్‌క్లబ్ కార్యదర్శిగా,కర్నూలు జిల్లా గ్రంధాలయ ఛైర్మన్‌గా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ సభ్యులుగా, ఆంధ్రప్రదేశ్ లైబ్రరరీ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి స్వాతంత్ర్య సమరయోధులు, గ్రంధా లయోధ్యమ నిర్మాత స్వర్గీయ గాడిచర్ల హరిసర్వోత్తమరావు ప్రేరణతో **"గాడిచర్ల పౌండేషన్"** స్థాపించి గ్రంధాలయోధ్యమానికి విశేషకృషి చేస్తున్నారు.వివిధ స్వచ్ఛంధ సేవా సంస్థల, మఠాధిపతులచే పలు సత్కారాలు,అవార్డులు,రివార్డులు అందుకుని ఇప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు"**గ్రంధాలయ బంధు**"గా అందరికీ మార్గ దర్శకులయ్యారు.



**హైదరాబాద్‌లోని వపస్థలీపురంలో బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పోరేషన్ వారి ఆధ్వర్యంలో నవంబరు 1వతేదీన నిర్వహించిన వివాహ పరిచయ వేదిక. కార్పోరేషన్ యం.డి.చెంగవెల్లి వెంకట్ తదితరులు పాల్గొన్న దృశ్యం.**

## ప్రముఖుని పరిచయం



# కే.పి.ఈశ్వర్

విజయనగరం జిల్లా బ్రాహ్మణ ఆణిముత్యం కే.పి.ఈశ్వర్. కూరెళ్ళ వారి వంశములో కూరెళ్ళ పంచాయిత ఈశ్వర్ (కే.పి.ఈశ్వర్) విజయనగరంలో కూరెళ్ళవారి వీధిలో 12-10-1939వ తేదీన డాక్టర్ కూరెళ్ళ లక్ష్మీగణపతి శాస్త్రి,శ్రీమతి వెంకట లక్ష్మీ నరసమ్మ దంపతులకు జన్మించారు. దాదాపు 34సంవత్సరాలపాటు బహు ముఖ ప్రజ్ఞాశాలిగా నీతినిజాయితీలతో పోలీసు శాఖలో సేవలందించి మహెూన్నత సేవా పథకాన్ని 1996లో అప్పటి రాష్ట్రముఖ్య మంత్రి చే అందుకున్నారు.విజయనగరం రీజియన్‌లో ఏ.సి.బిలో సేవ లందించి **"శెబాష్"**అనిపించుకున్నారు. వీరి సేవలను గురించి శ్రీరావు మెమోరియల్ ఆర్గనైజేషన్ విశాఖపట్టణం ప్రెస్‌క్లబ్‌లో **"ఆణిముత్యం"** అవార్డును అందుకున్నారు.క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచారు. నిరాడంబరులు,సహృదయులు, నిగర్వి, సౌమ్యులు,ఒక్కమాటలో చెప్పాలంటే నిండుకుండలాంటి వ్యక్తిత్వం కలిగిన ఆదర్శమూర్తి. ఉన్నత వ్యకుల్త సాంగత్యం, మరి ఎందరికో ఆదర్శం. బ్రాహ్మణత్వానికి నిలువెత్తు నిదర్శనం.బ్రహ్మ జ్ఞానానికి ఆసేతు హిమాచలం ఉత్తరాంధ్రలో (విప్రభేరి) మ్రోగించిన విప్రవరేణ్య. **"భాగ్యనగరిలో బ్రహ్మగర్జన"**చేసిన బ్రాహ్మణ కేసరి.దేశ రాజధాని నడిబొడ్డులో **"బ్రహ్మాండ గర్జన"** చేసి బ్రాహ్మణత్వాన్ని ప్రతిజ్వలింపచేసిన వ్యక్తి. వీరికి ఇద్దరు కూతుళ్ళు,ఇద్దరు కుమారులు కలరు.బ్రాహ్మణ ఐక్యత కోసం అహర్నిశలు శ్రమించి, బ్రాహ్మణ చైతన్యాన్ని కలిగించి బ్రాహ్మణుల సమస్యలకోసం అలుపెరగని పోరాటం చేస్తూ బ్రాహ్మణ జాతి ఔన్యత్యాన్ని చాటుతూ నిత్యం కృషిచేస్తున్న కృషీవలుడు.కే.పి.ఈశ్వర్ పదవీ విరమణ అనంతరం కూడా ఆయన వివిధ రంగాల్లో చేసిన సేవలకు ఫలితంగా 2014 అక్టోబరు 1వతేదీన రాష్ట్ర ప్రభుత్వం చే లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు ÔAdÝØ+# sÆ

*సేకరణ: కే.రామారావు.విజయనగరం.*

# భగవద్గీత సాక్షిగా కెనడాలో ప్రమాణస్వీకారం

కెడనాలో ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన గుంటూరు జిల్లా సంగంజాగర్ల మూడికి చెందిన పండా శివలింగప్రసాద్ ఎడ్మన్‌టన్ లోని అసెంబ్లీ భవనంలో అక్టోబరు 20వతేదీన ప్రమాణ స్వీకారం చేశారు.ప్రసాద్ తన చేతిలో భగవద్గీతను పట్టుకుని ప్రమాణస్వీకారం చేయడం గమ నార్హం.ఆల్బర్టా లెప్టినెంట్ గవర్నర్ జనరల్ లోయిస్ మిచెల్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ప్రసాద్ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ యన్.ఆర్.ఐ.విభాగం నాయకులు కొడాలి నవీన్ చౌదరి తదిత రులు హాజరయ్యారు. కెనడాలోని ఆల్బర్టా రాష్ట్రం,కాల్గెరి నగరంలోని పుట్‌హిల్స్‌నియోజకవర్గం వి.ఆర్.సిద్ధార్ధ కళాశాలలో శివలింగ ప్రసాద్ ఇంజనీరింగ్ పూర్తిచేశారు. ఇంజనీరింగ్ తర్వాత రిలయన్స్ సంస్థలో 16ఏళ్ళు పనిచేశారు.2004లో కెనడా వెళ్ళి సన్‌కార్ ఆయిల్ కంపెనీ లో 11ఏళ్ళగా పనిచేస్తున్నారు. భారతీయులు తక్కువగా వుండే కెనడా లో అక్కడి వైల్డరోజ్‌పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు.

## పరబ్రహ్మశాస్త్రికి ఐ.సి.హెచ్.ఆర్.ఫెలోషిప్

హైదరాబాద్: తెలుగువారు గర్వించదగిన ప్రఖ్యాత చారిత్రక,పురావస్తు పరిశోధకుడు కాకతీయుల చరిత్రపై అధ్యాయనం చేసి అనేక గ్రంథాలు వ్రాసిన డాక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మశాస్త్రికి భారత చారిత్రక పరిశోధనా మండలి (ఐ.సి.హెచ్.ఆర్) జాతీయ ఫెలోషిప్‌ను ప్రకటించింది.డాక్టర్ పరబ్రహ్మశాస్త్రితోపాటు బెనారస్ హిందూ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ఠాకూర్‌ప్రసాద్ వర్మకు కూడా ఫెలోషిప్ దక్కింది. 1921లో గుంటూరు జిల్లా పెదకొండూరులో పరబ్రహ్మశాస్త్రి జన్మించారు. గురుకుల పద్ధతిలో సంస్కృతం చదువుకున్నారు. జాతీయ ఫెలోఫిప్‌క్రింద ఆయనకు నెలకు రూ.55వేల చొప్పున రెండేళ్లపాటు గ్రాంటును అందిస్తారు. దీనికి అదనంగా ఏటా మరో రూ.60వేలను ప్రస్తుత పరిశోధనలకు వెచ్చించేందుకు ఇస్తారు.యావజ్జీవితం శాసనం పరిశోధనలకు అంకితమైన వాసుదేవ పరబ్రహ్మ శాస్త్రి ఆంధ్రచరిత్రకు ఆకారాలు అందించారు. శాసనాధారాలతో కాకతీయ వంశానుక్రమణిక,శాతవాహనుల గురించి లోతైన నిఖార్సైయైన అధ్యాయనం చేసిన ఏకైక పరిశోధకుడు పరబ్రహ్మశాస్త్రి. నాణేల పరిశీలనతో శాతవాహన శకాల నిర్ణయం చేసి పరిశోధకుల మెప్పుపొందారు.కాకతీయ వైభవానికి సంబంధించి కొన్ని అంశాలను గుర్తించి అజ్ఞాతంగా వున్న శాసనాలను వెలికితీసి ప్రామణిక గ్రంధాలను రచించారు.తెలంగాణాకు గర్వకారణంగా ఉన్న చరిత్రను విశ్వవిఖ్యాతం చేసిన పండితుల్లో అగ్రగణ్యుడు.గ్రామాలకు వెళ్ళి అసలు చరిత్ర,ప్రజల జీవన విధానంలోనే వుందని గుర్తించి,అదే తపనతో ఆ సమాచారాన్ని ఒడిసి పట్టుకొని ఏ హంగులూ లేని కాలములో అద్భుతమైన యజ్ఞం చేశారు. సంస్కృతం మీద వున్న పట్టుతో ఎన్నో బ్రహ్మీలిపి శాసనాలను పరిష్కరించడమే గాక,లిపి పరిణామాన్ని కూడా వివరించి పండితులను మెప్పించారు.12గ్రంథాలు వ్రాసిన పరబ్రహ్మశాస్త్రి శాసనాల్లో వున్న అన్నమాచార్య కీర్తనల పుస్తకానికి సహ సంపాదకత్వం వహించారు.94ఏళ్ళ ప్రాయంలో సైతం పరిశోధనల్లోనే మునిగితేలే వారి జీవితం భావి పరిశోధకులకు ఆదర్శప్రాయం.1938లో పరబ్రహ్మశాస్త్రి మద్రాస్ రెసిడెన్సీ నుండి యస్.యస్.యల్.సి ఉత్తీర్ణులయ్యారు.కాశీలో సంస్కృతంలో ఉన్నత విద్యను అభ్యసించిన పరబ్రహ్మశాస్త్రి కర్ణాటక ధార్వాడ్ విశ్వవిద్యాలయం నుండి చరిత్రలో డాక్టరేట్‌పొందారు.1959నుండి పురావస్తు శాఖలో దీర్ఘకాలం పనిచేసి పదవీవిరమణ చేశారు.తెలుగు విశ్వవిద్యాలయం,ఉస్మానియా యూనివర్శిటీలోనూ కొంతకాలం పనిచేశారు. 500బి.సిలో ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక,ఆర్థిక పరిస్థితులపై పరిశోధనలు చేశారు. అనేక ప్రసిద్ధ జర్నల్స్‌లో పరబ్రహ్మశాస్త్రి వ్యాసాలు ప్రచురితమయ్యాయి.





**ప్రకాశంజిల్లా చీరాలలో అన్నంరాజు సుబ్బారావు ఆధ్వర్యంలో నవంబరు1న బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదికను నిర్వహించారు.**



## నేపాల్ ప్రధానిగా కే.పీ.శర్మ ఓలి

కాఠ్‌మాండూ: సీనియర్ కమ్యునిష్టునేత ఖడ్గప్రసాద్ శర్మ ఓలి నేపాల్ 38వ నూతన ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశాడు.నేపాల్ అధ్యక్షులు రామ్‌భరణ్ యాదవ్ అక్టోబరు 19వ తేదీన తన అధికార గృహంలో నూతన ప్రధాని చేత ప్రమాణస్వీకారం చేయించారు.ఇద్దరు ఉప ప్రధానులు,ఐదుగురు క్యాబినేట్ మంత్రులతో కూడిన చిన్న క్యాబినేట్‌ను ఓలి ఏర్పాటు చేశారు. 18వ తేదీన నేపాల్ పార్లమెంటులో జరిగిన ఓటింగ్‌లో నేపాల్ కాంగ్రెస్ ఛీఫ్, నేపాల్ మాజీ ప్రధాని సుశీల్ కోయిరాలాపై ఓలి విజయం సాధించారు.2006లో ప్రజా ఉద్యమం అనంతరం గిరిజా ప్రసాద్ కోయిరాలా నేతృత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో ఓలి ఉపప్రధానిగా పనిచేశారు. ఐతే కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చిననాటి నుంచి ఇక్కడ నెలకొన్న అశాంతిని రూపుమాపడం నూతన ప్రధాని ముందున్న తక్షణ కర్తవ్యం.**నేపాల్‌కు ఎన్నికైన ఎనిమిదవ బ్రాహ్మిణ్ ప్రధాని శర్మ.** 1952ఫిబ్రవరి 22న తూర్పు నేపాల్ కొండప్రాంతంలో జన్మించారు. 14సం॥లు కమ్యునిష్టు పోరాట ఫలితంగా 14సం॥లు జైలు జీవితం గడిపారు. 1991, 1999,2008,2004లలో శాసనసభ్యునిగా ఎన్నికకాగా,1994లో మొదటిసారి మంత్రి కాగలిగారు. అనంతరం 2007లో విదేశాంగ మంత్రిగా పనిచేశారు.2013లో పార్లమెంటుకు శర్మ ఎన్నికై ప్రధానిగా ఎన్నికయ్యారు.



## ఏ.పీ.సీ యస్.ఐ.వై.ఆర్‌కు ఐ.ఈ.బీ,యఫ్ పురస్కారం

హైదరాబాద్: భారత్,ఐరోపా వాణిజ్యవేదిక (ఇండో–యూరోపియన్ బిజినెస్ ఫోరం - ఐ.ఈ.బీ.యఫ్) లండన్‌లో నిర్వహించిన"**మేక్ ఇన్ ఇండియా**"సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐ.వై.ఆర్.కృష్ణారావుకు ఉద్యోగుల విభాగంలో పురస్కారం అందజేసింది.ఈ సదస్సులో విజయవంతమైన వ్యాపార నాయకుడు, వ్యాపారవేత్త,సామాజిక కార్యకర్త,ఉద్యోగుల (బ్యూరోక్రాట్) విభాగాల క్రింద అవార్డును ఇచ్చారు. అక్టోబరు 5న జరిగిన సదస్సులో "**హౌజ్ ఆఫ్ లార్డ్స్**" సమక్షంలో కృష్ణారావుకు ఈ అవార్డును అందజేశారు.కార్యక్రమంలో బ్రిటన్ యం.పి.నిపుల్ శర్మ,ఛార్టెడ్ అకౌంటెంట్ సునిల్ గుప్తా,క్రికెటర్ కపిల్‌దేవ్ తదితరులతో పాటు యన్.ఆర్.ఐలు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్యకు మార్కాపురం నుండి ముగ్గురు కార్యవర్గ సభ్యులుగా నియామకం

రాష్ట్రసమాఖ్యకు ప్రకాశంజిల్లా మార్కాపురం నుండి తంగిరాల నాగజగన్నాథ్,శిరసనగండ్ల సుబ్రహ్మ ణ్యం,ఓరుగంటి సుబ్రహ్మణ్యంను కార్యనిర్వాహక సభ్యులుగా నామినేట్ చేసినట్లు ఏ.ఐ.బి.యఫ్ ముఖ్యసలహాదారు కోట,సమాఖ్య కార్యదర్శి సతీష్‌లు తెలిపారు.

'విద్య వెలలేని దానంబు విశ్వమందు.

## హాస్య నటుడు కొల్లూరు(కళ్ళు) చిందబంరంశర్మ మృతి



విశాఖపట్టణం: ఉత్తరాంధ్ర మాండలికంలో **"ఓలమ్మో ఓ లమ్మో నేనేటి చేసేది"**లాంటి డైలాగులతో ప్రేక్షకులకు గిలిగింతలు పెట్టిన కళ్ళు చిదంబరం (70) ఇకలేరు. కొద్దికాలంగా ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఆయన విశాఖపట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ అక్టోబరు 19న తుదిశ్వాస విడిచారు.ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తైలు ఉన్నారు.విజయనగరంలో 1945 అక్టోబరు 10న జన్మించిన కొల్లూరు చిదంబరం విశాఖ పోర్టులో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేశారు.36వ ఏట ఒక కన్ను మెల్లకన్నుగా మారడంతో ఉద్యోగానికి స్వస్తిచెప్పి పూర్తికాలం నాటక, సినిమారంగాలకు అంకితమయ్యారు.1989లో యం.వి.రఘు దర్శక త్వంలో వచ్చిన **"కళ్ళు"** సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. అందులో అంధుని పాత్రలో మెప్పించారు.దీంతో ఆసినిమా పేరే ఆయన ఇంటిపేరుగా మారిపోయింది. చిదంబరం 300 చిత్రాల్లో నటించారు. అందులో ఎక్కువ హాస్యపాత్రలే.ఉత్తరాంధ్ర మాండలికంలో సుదీర్ఘకాలం వెండితెరపై నవ్వులు పండించారు.కళ్ళు,అమ్మోరు చిత్రాలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. జంబలకిడిపంబ, ఆ ఒక్కటీ అడక్కు, ఏప్రిల్ ఒకటి విడుదల, మనీ, గోవిందా గోవిందా, పెళ్ళిచేసు కుందాం, ఒట్టేసి చెబుతున్నా,సీతయ్య, మృగరాజు, శ్వేతనాగు,కొండవీటి దొంగ మొదలైన చిత్రాల్లో ఆయన నటించారు.చిదంబరం మృతితో చిత్రసీమ మరో మంచి హాస్యనటుడిని కోల్పోయిందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

విజయనగరం మున్సిపల్ హైస్కూలులో 6వ తరగతి చదువుతుండగానే **"కోయదొర"**విచిత్ర వేషధారణ చేశారు.ఆ తర్వాత 1962లో **"బ్రహ్మచారులు"** నాటిక ద్వారా రంగస్థల ప్రవేశం చేసి,36 నాటికలు,నాటకాల్లో నటించారు. నాటకరంగంపై మక్కువతో దాదాపు 14ఏళ్ళ పాటు సాంస్కృతిక కార్యకలాపాల్లో అవిశ్రాంతంగా పాల్గొన్నారు. దీనివల్ల ఒక కంటి నరం దెబ్బతినడంతో 36ఏళ్ళ వరకు సవ్యంగానే వున్న ఆ కన్ను పూర్తి మెల్లకన్నుగా మారిపోయింది. అలా ఆయన బాధపడకుండా యధాతథంగా నాటకాలు వేశారు.వాణి ఆర్ట్స్ అసోసియేషన్ పేరుతో వివిధ నాటికలు,నాటకాల పోటీల్లో పాల్గొని బహుమతులు పొందారు.

ఎటువైపు చూస్తున్నాడో తెలియని తన మెల్లకన్నుతోనే వెండితెరపై చిదంబరం హాస్యగుళికలు చల్లారు.గొల్లపూడి మారుతీరావు రచించిన **"కళ్ళు"**నాటకాన్ని తెరకెక్కించిన దర్శకుడు రఘు.చిదంబరానికి దానిలో పాత్ర ఇచ్చారు.కళ్ళు సినిమా జ్యూరీ నంది అవార్డు అందుకోవడంతోపాటు పలు అవార్డులను స్వంతం చేసుకుంది. చిందంబరానికి నంది పురస్కారం,కళాసాగర్ (మద్రాస్) పురస్కారం లభించాయి. అప్పటి నుంచి చిదంబరం జీవితం మలుపు తిరిగింది. చిన్న పాత్రలే అయినా తెరపై ఆ **"కళ్ళు"**కనిపించగానే హాస్య ప్రియుల మోములో దరహాసం వికసించేది.

**కళాకారులకు ఎనలేని సేవ:-** నాటక రంగ కళాకారుల కోసం 2009లో విశాఖలో 1180మంది కళాకారులతో**"సకల కళాకారుల సమాఖ్య"** అనే సంస్థలను స్థాపించి,చిదంబరం పలు సేవలు అందించారు.కళలు వేరైనా కళాకారులంతా ఒక్కటే అని భావించి,సాహిత్యం,సంగీతం, వాయిద్యం,నాట్యం, మ్యూజిక్, మిమిక్రీ,హరికథా,బుర్రకథ,చిత్రలేఖనం కళాకారు లను సభ్యులుగా చేర్చుకుని వారిలో ఐకమత్యం తీసుకుని రాగలిగారు. పేద కళాకారులకు ఫించన్,వారి పిల్లలకు ఉచితంగా స్టేషనరీ,పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి రూ. 10వేల చొప్పున ప్రోత్సాహకం,కళా కారుడు ఎవరైనా చనిపోతే గంటలోనే తక్షణ ఆర్థిక సహాయం క్రింద రూ.2వేలు వారి కుటుంబానికి అందజేయడం గుర్తింపు కార్డు చూపించిన కళాకారులకు మెడికల్ షాపులలో 15శాతం డిస్కోంటు.లాబరేటరీలో 20శాతం డిస్కోంటు, పబ్లిక్ స్కూళ్ళలో 20శాతం డిస్కోంటు కల్పించి పేద కళాకారుల హృదయాల్లో చిరస్మరణీయంగా చిదంబరం నిలిచిపోయారు.

## యస్.పి.సాంబమూర్తి విగ్రహావిష్కరణ



నెల్లూరు: దేశం గర్వించదగిన రీతిలో సంగీతాన్ని,సాహిత్యాన్ని అందించిన ఘనత శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి దని కేంద్రమంత్రి ముప్పవరపు వెంకయ్యానాయుడు కొనియాడారు. నెల్లూరు కస్తూర్బా కళాక్షేత్రంలో అక్టోబరు3 వతేదీన సాంబమూర్తి విగ్రహావిష్కరణ జరిగింది.సాంబమూర్తి విగ్రహావిష్కరణను ఆయన సతీమణి శకుంతలమ్మ చేతులమీదుగా ఆవిష్కరిపంచేశారు.ఆమెతోపాటు కుమారుడు ప్రఖ్యాతగాయకుడు యస్.పి.బాలసుబ్రహ్మణ్యం,తమ పండితారాధ్యుల కుటుంబంతో కలసి కేంద్రమంత్రి వెంకయ్యానాయుడు ,కళాతపస్వి కే.విశ్వనాథ్,కమల్‌హాసన్.యం.పి.మేకపాటి రాజమోహనరెడ్డి, యం.యల్.ఏ,యం.యల్.సి.లు తదితరులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.వెంకయ్యానాయుడు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు అందరిలో సాంబమూర్తి సంగీతం పూర్తిగా తెలియని రోజుల్లో తన హరికథల ద్వారా దక్షిణ భారత దేశాన్ని ఓలలాడించారని అన్నారు. ఇలాంటి అతిరథ మహారథులు సంగీత ప్రియులకు అభిరుచి,అనురక్తి కలిగించారని వారందరికీ వందనాలన్నారు.(వంకా)


## దేశవ్యాప్త గోవధను ప్రధాని మోడీ నిషేధించాలి.



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ గనుక దేశవ్యాప్తంగా గోహత్యలపై నిషేధం విధించినట్లయితే గోమాంస భక్షణపై రక్తపాతాన్ని ఆపుదల చేయవచ్చని యోగా గురువు రామ్‌ధేవ్ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ గోవధను నిషేధించినపుడు ప్రధాని నరేంద్ర మోడి దేశవ్యాప్తంగా ఇలాంటి ఆదేశాలు జారీచేయలేరా? అని బాబా ప్రశ్నించారు.**"ములాయాం సింగ్"**గా పిలవబడే ఒక వ్యక్తి నాయకత్వంలో ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్‌లో గోవధను సంపూర్ణంగా నిషేధించారు .ఇపుడు ఎవరూ కూడా యు.పిలో గోవులను,ఆవుదూడ లను వధించలేరు అని ఆయన అన్నారు.**"ముస్లీంలను బుజ్జగించే పార్టీగా"** ముద్రపడిన ఆ పార్టీ రాష్ట్రంలో గోవధను నిషేధించినపుడు గౌరవనీయ మోదీజీ కూడా దేశవ్యాప్తంగా గోవధను నిషేధించవచ్చు. అని అక్టోబరు 9వతేదీన ఆయన అన్నారు.గోవును జాతీయ పశువుగా ప్రకటించాలని వారు కోరారు.

**బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే**

**"యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!**



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

**గత సంచిక తరువాయి**

**753.** <u>పంచప్రాణాలు</u> :
1. ప్రాణవాయువు, 2. అపానవాయువు, 3. వ్యానవాయువు, 4. ఉదానవాయువు, 5. సమానవాయువు.
ప్రాణవాయువు – హృదయంలో వుంటుంది
అపానవాయువు – గుదస్థానంలో వుంటుంది
వ్యానవాయువు – శరీరమంతటా వ్యాపించి యుండును
ఉదానవాయువు – కంఠంలో వుంటుంది
సమాన వాయువు – నాభిస్థానంలో వుంటుంది.

**754.** **అన్నం** బ్రహ్మస్వరూపం, **రసం** విష్ణుస్వరూపం, **భోక్త** పరమేశ్వర రూపం. **ఫలమందు** ఆశ లేక మహాత్ములను ఆశ్రయించడం మహాభాగ్యం.

**755.** జటిల సమస్యలైన యీ క్రింది నామమును శక్తి వంచన లేకుండ నిత్యమూ భక్తిశ్రద్ధలతో జపించే యెడల ఫలితముం డునని పెద్దలు చెప్పారు –
**"ఓమ్ స్వర్ణగర్భాయనమః"** (శ్రీలలితా సహస్ర నామావళి)

**756.** <u>దేవీదశ నామస్తోత్రమ్</u> :
***శ్లో॥ గంగాభవానీ గాయత్రీ కాళీ లక్ష్మీ సరస్వతీ***
***రాజరాజేశ్వరీ బాలా శ్యామలా లలితా దశ ॥***

**757.** <u>హయగ్రీవస్తుతి</u> – సకల విద్యాప్రాప్తికి
***శ్లో॥ జ్ఞానా నందమయం దేవం నిర్మల స్ఫటికాకృతిం ।***
***ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవముపాస్మహే ॥***

**758.** **<u>వారములు-(ప్రతినామములు)</u>** :
ఆదివారం–భానువాసరము, సోమవారం–ఇందువాసరము, మంగళవారం–భౌమవాసరము, బుధవారం–సౌమ్యవారసము, గురువారం–బృహస్పతి వాసరము, శుక్రవారం–భృగు (భర్గవ) వాసరము, శనివారం–(మంద) స్థిరవాసరము.

**759.** **జపం** వలన శరీరం, **ఆలోచన** వల్ల మనస్సు, **దానం** వలన ధనం, **తపస్సు** వల్ల యింద్రియశుద్ధి కల్గి, **సత్యం** పలుకుటచే వాక్కు శుద్ధమౌతుందని పెద్దలు చెప్పితిరి.

**760.** శ్వేతార్క గణపతి నిత్యపూజ జరిగే యింట్లో ధనాధాన్య సమృద్ధితో ఎలాంటి ఆర్థిక లోటుండదు. మానసిక శాంతి కల్గును. గ్రహదోషాలు తొలగును.

**761.** రాధా కృష్ణులను పూజించువారికి సంసారసుఖం తప్పకుండా లభిస్తుంది. దంపతుల మధ్య అవగాహన పెరుగుతుంది.

**762.** భాద్రపద బహుళపాడ్యమి నుండి అమావాస్య వరకు పితృపక్షాలు. వాటినే మహాలయపక్షాలంటారు.

**763.** గ్రహ జాతకము కంటె గృహజాతకము వెయ్యి రెట్లు ఎక్కువ. గృహజాతకము యొక్క ఫలితములు యింట్లో వున్నవారంతా అనుభవింతురు.

**764.** ఇంటికి ఈశాన్య భాగమందు కూపము గాని, దిగుడు బావిగాని, బోరుపంపుగాని, తూముగాని, పల్లము గాని వున్న గృహములో నివసించు వారికి సకలైశ్వర్యములు కల్గి సుఖశాంతులతో వర్ధిల్లుతారు.

**765.** ఆగ్నేయము, దక్షిణము, నైఋతి యీ మూడును యమ స్థానములు. ఆయాస్థానములందు వండుకొనుటకు శ్రేయస్కరము.

**766.** తాటియాకు, గడ్డి మొదలగు వానిచే వేయబడు యిండ్లకు వాస్తుతో పనిలేదు. ముఖ్యమైనవాటికి మంచినే చూచుకొనేది. దిక్కు దిశలు, మిట్టపల్లములు విధిగా చూడవలెను.

**767.** వాకిలి తలుపులు వాటంతటవి తెరచుకొన్న యజమాని పిచ్చివాడగును. వాటంతటవే మూసుకున్న వంశహాని కల్గును.

**768.** తన యింటికి దక్షిణ స్థలము కలుపుకొన్న యజమాని వ్యాధి పీడితుడగును. పడమటి దిక్కు కలుపుకొన్న యజమానికి కీడు.

**769.** ఒక గోడకు రెండు ప్రక్కలను వాలు పెట్టె రెండు చూరులు అనగా వసారాలు దించిన యెడల మృత్యుభయము, యమతుల్యము.

**770.** డాబాలకు, మేడలకు దక్షిణ, పశ్చిమ దిశలందు మాత్రమే మెట్లు కట్టవలయును.

**771.** **<u>నవగ్రహ వేదమంత్రములు</u>** :
1. <u>రవి</u> : *ఓం ఆ కృష్ణే నరజసా వర్తమానో నివేశయన్నమృతం మర్త్యంచ ।హిరణ్యయేన సవితా రథేనా దేహో యాతి భువనాని పశ్యన్ ॥*
<u>బీజమంత్రము</u> ***:ఓం హ్రాం హ్రీం హ్రౌం సః*** సూర్యాయనమః40 రోజులు – 6000 జపం చేయాలి. ఆదివారం ప్రారంభించాలి.
2. **<u>చంద్రుడు</u>** :
ఓం ఆప్యాయస్య సమేతుతే విశ్వతస్సోమ వృష్ణియం భవా వాజస్య సంగధే ।
<u>బీజమంత్రము</u> : ***ఓం శ్రాం శ్రీం శ్రౌం సః చంద్రాయనమః*** 40రోజులు – 10000 జపం చేయాలి. సోమవారం ప్రారంభించాలి.
3. **<u>కుజుడు</u>** **:**ఓం అగ్నిర్మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా యం అపాగ్ం రేతాగ్ం సజన్వంతి ।<u>బీజమంత్రము</u> **:ఓం క్రాం క్రీం క్రౌం సః భౌమాయనమః।** 40రోజులు – 7000 జపం చేయాలి. మంగళవారం ప్రారంభించాలి.

**మిగతా వచ్చే సంచికలో . . .**






వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

## "అరణ్యకాండము"

**గత సంచిక తరువాయి**



అనంతరం శ్రీసీతారామలక్ష్మణులు శరభంగుని తపోవనమున కేగిరి. శరభంగుడు సీతాలక్ష్మణసమేతుడై రాముడు వచ్చుట గని,సంబరం నొంది, వారిని భక్తితో పూజించి,ఆసనములపై కూర్చుండబెట్టి కందమూల ఫలాదులతో అతిధి సత్కారము చేసిరి.

రామచంద్రా- ఎంతోకాలం నుండి నీ దర్శనానుగ్రహం కోసం తపస్సు చేయుచుంటిని. అటులనే ఇచట నిలిచివుంటిని. రామా-నీవు సాక్షాత్తు పరమేశ్వరుడవు,నా తపము వలన లభించిన పుణ్యమంతయూ మీకు సమర్పించి నేను మోక్షపదమున కేగెదను- అనుచు తన తప: ఫలమును రామునికి సమర్పించి,సీతా సమేతుడవై దర్శనమొసంగిన నీకు నమస్కారము అనుచు చితిని పేర్చుకొనెను.

ఆహా! ఈ లోకమున రాముడు గాక,తలచినంతనే కోరికలీడేర్చు దయామయుడెవ్వరు? అనన్య భావంతో నేను అనునిత్యమూ రాముడ్ని స్మరించువాడను. అతడు నా స్మరణ నెరింగి స్వయముగా ఇచటకు వచ్చినాడు. దేవేశుడగు శ్రీరామప్రభువు నన్ను చూచుచుండును గాక! ఇప్పుడే ఈ శరీరమును దహింపచేసుకుని నిష్పాపుడనై బ్రహ్మలోకమునకు ఏగెదను. ఎవని వామాంకమున మేఘము నందలి మెరుపు వలె సీతాదేవి భాసిల్లు చుండునో ఆ రాముడే అయోధ్యాపతి సర్వదా నాహృదయము నుండు గాక! ఇట్లు రాముడ్ని రాముడి సమక్షములో ధ్యానించుచూ,తన కట్టెదుట కల రామా స్వరూపమును గాంచుచూ,మునివర్యుండైన శరభంగుడు చితిపై అగ్నిని ప్రజ్వలింపచేసి,తన పాంచ భౌతిక శరీరమును దగ్ధము చేసుకొనెను. రాముడు చూచుచుండగనే దివ్యశరీరముతో విశ్వపతియగు విష్ణు పదమునకే అతడు వెడెలెను. అనంతరం ఆ వనములోని మునివరులందరూ రాముడ్ని దర్శింపగా శరభంగాశ్రమము చేరిరి.


వారందరినీ గాంచిన శ్రీరామచంద్రుడు వారందరికీ సాష్టాంగ దండప్రణామం చేయ్యంగ, ఆమునీశ్వరులందరూ శ్రీరాముడ్ని అభినందిస్తూ చేతులు జోడించి ప్రార్థిస్తూ,'రామా! బ్రహ్మ ప్రార్ధనముచే భూభారం హరింపనవతరించితివి. నీవు సాక్షాత్తు శ్రీహరివనియు,జానకీ లక్ష్మీయనియు, లక్ష్మణుడు శేషాంశుడనియూ,భరత శతృఘ్నులు శంఖుచక్రములని మేమెరుంగుదుము.తొలుదొల్తగా మీరు మా మునుల దు:ఖమును తొలగింపవలెను. రామా! సీతా లక్ష్మణ సమేతుడవై నీవు మా వెంట క్రమముగా సమస్త మునీశ్వరుల ఆశ్రమమూ చూచుటకు రావలెను. అటులైనచో మా పట్ల మీ దయాభావము ఇంకనూ ధృఢము కాగలదు అని వేడిరి.

వారికోరికపై రాముడు మునులవెంట తపోవన ఆశ్రమములు చూడవెడలెను. ఒక్కొక్క ఆశ్రమమున పరికించి చూడగా,పుర్రెలు,ఎముకలు పడియుండెను, రాముడు వాటిని జూచి ఈ పుర్రెలెవరివి, ఈ అస్థి పంజరము లెవరివి అంటూ ఆరా తీయగా "రామా! ఇవన్నీ ఋషుల శిరస్సులూ అస్థిపంజరములూ! శ్రీరామా! సమాధి స్థితిని పొంది, బాహ్యస్మృతి లేని మునులను రాక్షసులు తినగా మిగిలిన ఎముకలివి.ఋషుల అప్రమత్తతను గని, రాక్షసులు భక్షించిన అస్థికలివి అని మునులు విన్నవించగా- రాముడు రాక్షస నిశ్శేషముగా అందరినీ వధింతునని భయపడవలదని అభయమొసంగెను.ఆమునుల పూజా పునస్కారములందుకుంటూ కొన్ని సంవత్సరములు ఆమునుల ఆశ్రమముల వద్దనే నుండెను.

కొన్ని వత్సరాల అనంతరం విఖ్యాతుడైన సుతీక్ష్ణ ముని వర్యుని ఆశ్రమమునకేగెను. ఆ ఆశ్రమము అనేక ఋషులతో నిండియున్నది. అన్నివేళలా సమస్త ఋతువుల వాతారణం అక్కడనే సుఖాదాయకమై యుండెను.శ్రీరాముని ఆగమన వార్తను విని ఆముని ఆనందకందితుడయ్యెను, శ్రీరామ మంత్రోపాసకుడగు,అగస్త్యుని శిష్యుడగు సుతీక్ష్ణ మహాముని స్వయంగా వచ్చి రాముని విధి విధానముగా పూజించెను. రామదర్శనముతో సుతీక్ష్ణుని కనులు ఉత్కంఠ భరితములై నుండెను. అపుడాయన- రామచంద్రా,మహానుభావా, అప్రమేయా,సీతాపతీ! సదా మీ మంత్రమే జపించువాడను.శివబ్రహ్మాదులు పూజించే నీ పవిత్ర పాదములు సంసారసాగరము దాటించు ధృఢమగు నౌకలు, స్వామీ ప్రభూ! సర్వ దా నీ దాసుడను నీవు చర చరాత్మకమగు ఈ సకల విశ్వము నకు అందని వాడవు. నీ మాయచే మలపూరితమగు ఈ శరీరమునందలి మోహాపాశముతో బంధింపబడిన చిత్తము కలిగి దీనుడవై,పుత్ర,కళత్రాదుల మోహమునిండి, అంధకారమున పడియున్న మమ్ము జూచి- స్వయముగా నీవేనీ దివ్య దర్శనము ఇచ్చుటకు విచ్చేసితివి ప్రభూ! ఇది మీ దయార్థ్ర హృదయ కారణమే! రామా! నీవు సమస్త ప్రాణుల హృదయ ములందు నివసించువాడవు, నీమంత్ర జపమునకు విముఖ లైన వారిని నీ మాయతో మోహింపజేయుచున్నావు.నీ మంత్ర.జపము అనుష్ఠించు

మిగతా ప్రక్క పేజీలో . . .

15వ పేజీ తరువాయి . . .



వారినుండీ నీ మాయను దూరము చేతువు. మహారాజు వలె వారి వారి సేవలను అనుస రించి ఫలమిచ్చు చుందువు.నిజముగా నీఒక్కడి వే అయిననూ బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపము లలో జగత్తును సృష్టించుట, రక్షించుట, నశింపచేయుట చేయు చుందువు.

కానీ మాయా మోహ చిత్తులైన వారిని, ఒక్కడే అయిన సూర్యుడ్ని వేరు వేర్వేరు జలపాత్రల్లో వేర్వేరుగా చూచుచున్నట్లు నిన్ను పలు రూపంలుగా చూచెదము.రామా! తపస్సుకు కూడా అందని నీ చరణారవిందములను ఈనాడు ప్రత్యక్షముగా చూచు చున్నాను.మంత్ర జప హీనులగు సత్‌పురుషులకు గోచరము కాని నీవు మంత్రజపముతో పరిశుద్దిపొందిన చిత్తములు కలవారిని సర్వదా ప్రసన్నుడవగుదువు రామా! రఘురామా! నీవు రూపరహి తుడవు, అయిననూ నీ మాయా విలాసము దాల్చిన సుందరసుమ నోహర మానుష వేషమును చూచుచున్నాను. నీ ఈ రూపము కోట్లాది మన్మధుల సౌందర్యము కలది.నీవు దనుర్బాణములు ధరించి నావు,నీ హృదయము నవనీతము. దయాపూర్ణము.మోము మంద హాస భాసురము.

కృష్ణ జీనాంబర ధారిణి,జితేంద్రియుడ్ని,లక్షణ సేవిక పాద పంకజుని, అజేయుని,సీతాసమేతుడ్ని,శ్రీరాముడ్ని నిరంతరము సేవింతును.రామా,పరంధామా నీ రూపము దేశ కాలాదులు వంటి ఉపాదులు లేనిదిగా,చిద్ఘన ప్రకాశరూపముగ,గుర్తించువారిని అలాగే గుర్తించనిమ్ము. నేను మాత్రము నా హృదయమున ఈనాడు ప్రత్యక్ష ము గా కానవచ్చెడు నీ దివ్యస్వరూపము సదా సర్వదా భాసించును గాక. దీనికన్నా భిన్నమగు రూపమును దేనినీనే కోరను.చూడ గోరను.

సుతీక్ష్ముడిట్లు కీర్తింపగా రాముడు చిరునగవులు చిందు తూ'ఉపానముచే నీ చిత్తము నిర్మలమగునది యని నేనెరుంగు దును.నీకు నేను తక్క వేరుగా ఎట్టిదియా లేదు. కావుననే నిన్ను నేను చూడనే తెంచితిని. విశ్వమున నెవ్వరు నన్ను స్మరింతురో, ఎవరు నా మంత్రోపాసన చేయుదురో,ఎవరు నన్నే శరణు పొందు దురో ఆపేక్షా రహితులై వేరొక గతిని కోరుకుందురో వారికి నేను అను నిత్యం దర్శనమొసంగెదను. నీవు పలికిన ఈ స్తోత్రము నెవరు పఠింతురో వారికి నాదగు శుద్ధమగు భక్తి,నిర్మల మగు జ్ఞానము లభించును. నీవు కేవలము నా ఉపాసనచే ఈ జీవిత మందే సర్వ విధములా ముక్తుడవైతివి.శరీర త్యాగము చేసిన అనంతరం నా సాయిజ్యము పొందెదవు, ఇపుడు నేను నీ గురు శ్రేష్ఠుడగు అగస్త్యుని దర్శింప కోరుచున్నాను.ఆయన వద్ద కొంతకా లం గడుపవలెనని నామనసు కోరుచున్నది. అనగానే సుతీక్ష్ముడు “రామా అటులనే రేపు వెదుదురు గాక,నేను కూడా ఆ ముని వర్యుని దర్శించి చిరకాలమైనదని పలుకగా అట్లేయని సూర్యోద యం కాగానే సీతా లక్ష్మణసమేతుడైన రాముడు సుతీక్ష్ముతో మెల్లగా అగస్త్యుని భాతృడైన అగ్నిజిహ్వాముని ఆశ్రమము వంక ప్రయాణమిడెను.మధ్యాహ్నమగు సరికి వారందరూ,అగస్త్య భ్రాత అగ్ని జిహ్వాముని ఆశ్రమము చేరిరి. అమ్మహర్షివర్యునిచే గౌరవిం పబడి ఆతిథ్యములంది, ఆ రాత్రి అచటనే వుండి మరునాటి ఉదయమున అగస్త్యాశ్రమమునకు బయలు దేరిరి.

అగస్త్యాశ్రమము నందనవనమువోలె సౌందర్యమును సంతరించుకున్నది. పక్షుల కిలా కిలా రావములు,లేగల వలె జింకల గంతులు వివిధ పుష్పలతా శోభితమై వున్నది.చుట్టూ మునుల ఆశ్రమముల మధ్య చంద్రమండలం వలె శీతల వీచికలు వీయుచూ,వసంతకోకిలా గానముతో అగస్త్యాశ్రమము తేజోవ పుష్కలమైన నక్షత్ర మండలముల దీప్తి చెందుతూ బ్రహ్మలోక మనునట్లు నిలయం వున్నది. మిగతా వచ్చే సంచికలో . . .


శ్రీలక్ష్మీమదనందనంత్రిపసన్న:

**శ్రీ అనంతపద్మనాభ టూర్స్ & ట్రావెల్స్,**



**దక్షిణభారత (ఉడిపి పర్యాయ,రామేశ్వర) యాత్ర**



తేదీ 1-1-2016 నుండి 20-1-2016 వరకు

ప్రతినిత్యం దేవతార్చన, మడితో భోజనము, రాత్రి ఉపాహారము,2 టీ/కాఫీ, వసతి సౌకర్యము, బస్సు చార్జీ, లగేజి కూలి చార్జీలు కలిపి.

**యాత్రాస్థలములు:** శ్రీశైలం,అహోబిలం,మహానంది,తిరుపతి,గోవిందరాజపట్టణం,మంగాపురం,గోల్డెన్ టెంపుల్,(వెల్లూరు),కంచి,తిరుక్కోయిలూరు,శ్రీముష్ణం,కుంభకోణం,తంజావూరు, శ్రీరంగం, మధురై, రామేశ్వరం, కన్యాకుమారి, సుసీంద్రం, తిరువనంతపురం,గురువాయూరు,సుబ్రమణ్యం ధర్మస్థళ,ఉడిపి,దుర్గాబెట్ట,పాజకాక్షేత్రం,గోకర్ణ,స్వాతిసవణూరు,హైదరాబాద్.

సీటు ఒక్కింటికి చార్జీ రూ.14,800/-లు మాత్రమే,సీటు ఒక్కింటికి ముందుగా రూ.3000/- చెల్లించి మీ సీటు రిజర్వు చేయించు కోగలరు. వ్యవస్థాపకులు:- డి.విజయేంద్ర చార్య కోస్గి,12-1-321/ఏ,ప్లాట్‌నెం.12,ఆనంద్‌నగర్,రోడ్‌నెం.4, నాగోల్,బండ్లగూడ, హైదరాబాద్, సెల్: 9866305191,9440702447.

సూచన: 2015-నవంబరు,డిసెంబరులో 9రోజుల శ్రీలంక శాంకరీ దేవిశక్తి పీఠం యాత్ర కలదు.సీటు ఒక్కింటికి రూ.35,000/-

# రాహుకాలమంటే . . .

-శ్రీమునిగాటి చంద్రశేఖరశర్మ,బెంగళూరు.

*శ్లో॥ రవిచంద్ర కుజశ్చైన సౌమ్యజీవ భృగుస్తథా।*
*శని రాహు స్తథా కేతో ప్రణతోస్మి సదా మమ॥*

ఆదినారాది వారం రోజులలో ప్రతిరోజూ గౌరీ పంచాంగం హెూరా: దుర్ముహుర్త: రాహుకాల: గుళికాల: యమగండకాల: శుక్ర సిద్ధాంతాది సంజ్ఞలతో శుభాశుభకాలాలను మహర్షులు దర్శించి, ప్రజాహితం కోరి తెలియజేశారు.అట్టి కాల విశేషాలలో నొక్కటియైన" **రాహుకాలం" గురించి కాస్తంత తెలుసుకుందాం-**

రాహుకాలమంటే ఏమిటి? ఈ రాహుకాలములోని రాహు వునకు – నవగ్రహాలలో నున్న ఛాయాగ్రహాలైన రాహుకేతువులలోనున్న ఆ **"రాహువు"** నకు ఏమైనా సంబంధమున్నదా? అలావుంటే మరో ఛాయాగ్రహమైన కేతువునకు సంబంధించి**"కేతుకాలం"** కూడా వుండాలి కదా? వుంటే అది ఎక్కడ ఎప్పుడు పాటింపులో నున్నది? ...అని ప్రశ్నించుకొనే కొద్దీ అనేక సందేహాలు రాకమానవు.

**(అట్టి సందేహ నివృత్తిపై చేసిన చిన్నిప్రయత్నమే ఈ రచన)**

**"రాహువు"** అంటే **"నీడ"** అని నిఘంటువుల్లో అర్థం ఇవ్వబడింది. ఆ **"నీడ"** అనే అర్థములోనే – స్వయం ప్రతిపత్తి లేని రాహుకేతువులు – ఛాయాగ్రహాలైనట్లుగా బావించవచ్చును. కనుక అదే **"నీడ'**అనే అర్థం తోనే **"రాహు"** వదనము ఉపయోగించి "**రాహు** కాలమేరపడి వుండవచ్చును". కనుక **"రాహు"** కాలములోని **"రాహు"** నకు,ఛాయాగ్రహమైన **"రాహు"**నకు సంబంధం లేదని అనిపిస్తున్నది. అలాంటప్పుడు **"కేతు"** కాలం లేదు కదా?

అత్యంత తేజోపుంజమైన సూర్యకాంతి కారణంగా– సూర్య కుటుంబంలోని ప్రతి గ్రహము యొక్క నీడ భూమి మీద పడుతూనే వుంటుంది.అయితే భూభ్రమణ,పరిభ్రమణల అనుసరించి ఒక్కొక్కరోజు ఒక్కొక్క గ్రహం నీడ ఒక్కొక్క సమయంలో ఏర్పడుతూ వుంటుంది. సూర్యోదయ వేళ ఏ గ్రహమైతే ఆరోజుకు అధిపతిగా వుంటుందో, ఆరోజుకు ఆ గ్రహము పేరుతోనే **"వారము"** (సంస్కృత భాషలో వారం వారం అనగా మరలా మరలా వచ్చేది అని అర్థం) అని పేరు పెట్టబడింది. సూర్యోదయ వేళ చంద్రుడు అధిపతిగా వుండే ఆరోజు **"సోమవారం"** అవుతుంది. ఆరోజు అగ్రహము(చంద్రుడు) యొక్క నీడ భూమిమీద పడే సమయం ఆనాటి**"రాహుకాలం."** అలా ఏడు రోజులు ఏడు గ్రహాల నీడలు భూమిమీద పడుతూనే వుంటాయి.

అయితతే ఈ నీడలు గ్రహణ సందర్భాలలో మనం గుర్తించే స్థాయిలో నుండవు.ఎలాగంటే – దీపానికి ఎదురుగా మనం నిలుచున్న ప్పుడు మన నీడ మన వెనుక భాగంలో పడుతుంది.అదే మనం ట్యూబ్‌లైట్‌కు ఎదురుగా నిలుచున్నప్పుడు ఆ నీడంతా ప్రస్ఫుటంగా అగుపించదు. అలాగాక– అనేక ట్యూబ్‌లైట్లను చుట్టూ ఏర్పరుచుకుని వాటిమధ్య నిలబడితే అసలా నీడ కన్పించనే కన్పించదు. మరి నీడ ఏర్పడినదా?లేదా? – ఖచ్చితంగా ఏర్పడుతుంది,కానీ మన కంటికి కనిపించదు.

అలా అనుదినమూ భూమిమీద నీడ పడే సమ యాన్ని మన పూర్వులు గుర్తించి దానికి అనుగుణంగా పగటికాలాన్ని (12గంటల వ్యవధి) ఎనిమిది విభాగాలుగా విభజించారు.అందులో మొదటి గంటన్నరా సూర్యుని లేలేత కిరణాల కారణంగా నీడ ఏర్పడదు.ఈ విషయాన్ని ఈ క్రింది శ్లోకము వివరిస్తోంది.

*శ్లో॥ సోమో శనిర్భృగుశ్చైవ। సౌమ్యోజీవ: కుజో రవి:।*
*ఆది లోపశ్చతుర్నాద్య:।రాహుకాల ప్రకీర్తిత:॥*

నీడలో ఆది లోపముంటే। అది రాహుకాల మౌతుంది.(అలాకాక,అంత్యలోపముండే గుళిక కాలమగును, యమగండ కాలముగను వుంటుంది) అందుకే వారం లోని ఏరోజునసైనా,ఉదయం గం॥7.30లకు ముందు రాహుకాల ముండదు.

పై శ్లోకాన్ని బట్టి ఈ క్రింది పట్టికను చూస్తే ఏరోజున నెప్పుడు రాహుకాలముంటున్నదో తెలుస్తుంది.

**విభజించిన 8 విభాగాలు**

| నెం. నీడ పడే సమయం | భూమిమీద నీడ పడే గ్రహంపేరు | నీడపడ్డ సమయం, రాహుకాలంగా లెక్కింపబడే రోజు |
|---|---|---|
| 1. ఉద॥ 6గం॥ల నుండి గం॥7.30 వరకు (లేలేత కిరణాలు) | లేదు | లేదు |
| 2.ఉద॥7.30ల నుండి గం॥ 9ల వరకు | చంద్రుడు | సోమవారం |
| 3.ఉద॥9గం॥ల నుండి 10.30వరకు | శని | శనివారం |
| 4.ఉద॥10.30ల నుండి 12గం॥ ల వరకు | శుక్రుడు | శుక్రవారం |
| 5.మధ్యా॥12గం॥ల నుండి 1.30వరకు | బుధుడు | బుధవారం |
| 6.మధ్యా॥ 1.30గం॥ నుండి 3గం॥ల వరకు | గురుడు | గురువారం |
| 7.సాయంత్రం 3గం॥లనుండి 4.30ల వరకు | కుజుడు | మంగళవారం |
| 8.సాయం॥4.30గం॥ల నుండి 6గంటల వరకు | భానుడు | ఆదివారం |

మిగతా ప్రక్క పేజీలో . . .

17వ పేజీ తరువాయి . . .

ప్రక్కపేజలోని పట్టికలో సూర్యోదయం 6గంటలుగా తీసుకోబడింది. అయితే భూభ్రమణ,పరిభ్రమణ కారణంగా అన్ని రోజులూ ఒకే సమయానికి సూర్యోదయం కాబోదు. కనుక సూర్యోదయాన్ననుసరించి,ఆనాటి రాహుకాలాన్ని లెక్కించుకొనవలసి వస్తుంది.

గ్రహపు నీడలనుబట్టి రాహుకాలమేర్పడుతోందని, తెలుసుకున్నాం గాదా! అయితే ఇక్కడో చిన్న సందేహం! అన్నిగ్రహాలకు నీడ ఏర్పడేందుకు మూల కారణం సూర్యుడు, మరి ఆ సూర్యుడి నీడ ఏర్పడేందుకు కారణం? ఆలోచించాల్సిందే! చూద్దాం!

చిమ్మని చీకటిలో ఒక చిన్న ప్రమిదలో భక్తి దీపం వెలిగిస్తే, గాలికి ఎగురుతున్న వత్తిదీపపు వెలుగుతో బాటు –గోడమీద ఆ కాంతి వెలుగు నీడలు కదలాడుతూ వుండడం గమనించవచ్చును. ఆ కదలికయే ఆ దీపానికి నీడ,అలా ఏర్పడేదే సూర్యుని నీడ కూడా! ఈ విధంగా ఆదివారం కూడా రాహుకాలం ఏర్పడుతున్నది.

ఇక చివరి సందేహం!– రాహుకాలమెందుకు వర్జనీయమైనది?

ప్రతిరోజూ రాహుకాలమేర్పడే సమయంలో,ఆయా గ్రహాల నీడలు భూమిమీద పలుచగా,ఏర్పడడంతో జీవరాశులపై ఆ గ్రహబలం క్షీణించి వుంటుంది. గనుక రాహుకాలం ప్రయాణాది శుభకార్యాలకు వర్జనీయమై వుంటుందని అనిపిస్తుంది గురుబలం లాగా!

కానీ ఈ రాహుకాలం పట్టింపు, పాటింపు సౌరమానులైన తమిళుల్లాగా ఎక్కువగా వుంటుందన్న మాట వింటున్నదే!

## 2.గుళిక కాలము

కాల విశేషాలలో గుళిక కాలమొకటి. ఈ కాలానికి శని అధిపతి. ఆ శనికుమారుడే గుళికుడు. ఈతడు కాగల కార్యాలను చెడగొడతాడట! అందువలననే ఈ సమయంలో శుభకార్యాల నారంభించరు.

## 3.గడియారం

పూర్వపు రోజుల్లో కాలగణనకు ఘడియలు,విఘడియలు మున్నగు వానిని కాలమానముగాను ఉపయోగించేవారు. వీటిని ఉపయోగించి,సమయం తెలుసుకొనేందుకు ఘడియలను సూచించే అంకెలతో కూడిన యంత్రాలుండేవట! వాటిని **"గడియారవము"** అని పిలిచేవారట!

**"గడియారము"** అను పదము "గడియ+ఆరవము" అను రెండు పదాల కలయికతో నేర్పడినది. అనగా గడియా, గడియకు ఆరవము(ధ్వని)చేసేదని అర్ధం, కాలక్రమేగా **"గడియారవము"**లో **"వ"**కారలోపము వచ్చి**"గడియారము"**గా మిగిలింది. అంతేగాక,పాశ్చాత్యకాలమానము ప్రవేశించి గంటలు, నిమిషాలతో "గడియారము"మార్పు చెందినదే కాని పేరుమారలేదు.


60 విలిప్తలు = 1లిప్త(కనురెప్పపాటు కాలము) =0.4సెకండ్లు,
60 లిప్తలు = ఒక విఘడియ= 24 సెకండ్లు.
60 విఘడియలు= ఒక ఘడియ=24 నిముషములు.
60 ఘడియలు= ఒకరోజు=24గంటలు.
కాబట్టి, ఒకరోజు=60ఘడియలు=30 ముహూర్తములు= 8జాములు=24గంటలు=24హోరలు(హవర్స్)

**(ఆధారిత గ్రంథము–పంచాంగాన్ని నమ్మడం ఎలా? ఒక ఆలోచన). రచయిత – శ్రీవరిగొండ కాంతారావు–హనుమ కొండ (రచయితకు కృతజ్ఞాభి వందనములతో....యం. చంద్రశేఖరశర్మ, బెంగళూరు)**

## త్రిపురాంతక బ్రాహ్మణ సత్రంలో నూతనంగా నిర్మించిన 6రూములు ప్రారంభోత్సవం



**త్రిపురాంతకం బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రంలో మొదటి అంతస్తులో నూతనంగా నిర్మించిన 6రూములను అక్టోబర్ 14వతేదీన దాతలు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం.**




**చావులేని ఒకే ఒక వస్తువు పుస్తకం.**

| ఇంటిపేరు | -ఏవేదం- | ఋషి (గోత్రాలు) | - కులదైవం | - ఏప్రాంతం |
|---|---|---|---|---|
| తద్వల్‌కర్ | ఋగ్వేదం | భరద్వాజ | భవాని తులజాపూర్ | తెలియదు |
| తగట్ | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| తగరె | ఋగ్వేదం | వర్దష్వ | బానాశంకరిదేవి, బాదవి | తగర్ గ్రామం, ఒస్మానాబాద్ |
| తక్ | ఋగ్వేదం | కశ్యప | రేణుకమాతమహూర్, మహారాష్ట్ర | విధర్భ, నాగ్‌పూర్ |
| టంక్‌సాలె | ఋగ్వేదం | విశ్వామిత్ర | భవానిమాత, తులజాపూర్, మహారాష్ట్ర | బార్మతి, పూణా |
| తపశ్వి | ఋగ్వేదం | కశ్యప | శ్రీమోహినీరాజ్‌నివాస | గోదేగావ్ |
| తాయదే, తాయ్‌దె | యజుర్వేదం | కశ్యప | మహాలక్ష్మీ గుడి (అంబాబాయి), కొల్హాపూర్, అబాబాయి, గనోజ | నాగ్‌పూర్, యోట్‌మల్, ఖంగావ్, మీరజ్, ఘటంజి, ఉమరి (కపేశ్వర్) |
| టెకాలె | యజుర్వేదం | భార్గవ | రేఉమాత, మహూర్, మహారాష్ట్ర | తెలియదు |
| తుర్కి | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| యుడస్ | ఋగ్వేదం | శాండిల్య | మహాలక్ష్మీ, కొల్హాపూర్, బ్రాహ్మణవాద, అహ్మద్‌నగర్ జిల్లా | తెలియదు |
| యుద్గర్ | ఋగ్వేదం | గౌతమ మహర్షి | భవాని, తులజాపూర్, బాలాజీ తిరుపతి | తెలియదు |
| ఉమారాణి/ ఉమ్‌రాణి/ ఉమారాణికర్ | ఋగ్వేదం | వత్స | ఏకవీర, మహూర్‌ఘడ్, నరసింహ, సంగవాడె, సంగలి, | వాలవ, సంగలి |
| ఉపాధ్యాయ | ఋగ్వేదం | తెలియదు | యోగేశ్వరి, అంభిజోగాయ్ | మహారాష్ట్ర |
| ఉపాధ్యాయ్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | మహాలక్ష్మీ, కొల్హాపూర్, మహారాష్ట్ర | తెలియదు |
| ఉపాధ్యాయ్ | ఋగ్వేదం | భరద్వాజ | మహాలక్ష్మీ, కొల్హాపూర్, ఖండోబా, జజూరి, మహారాష్ట్ర | తెలియదు |
| విద్యాసాగర్ | ఋగ్వేదం | గౌతమ | రేణుకదేవి, మహూర్, మహారాష్ట్ర, రషిన్‌దేవి, భవాని ఆయి, తులజాపూర్, చిరకాదేవి, బీడ్‌సవంగి గ్రామం, బీడ్‌సవంగి జిల్లా, అహ్మద్‌నగర్ | తెలియదు |
| విలాడ్‌కర్ | ఋగ్వేదం | భార్గవ | ఖండోబా విలద్, అహ్మద్‌నగర్, నాశిక్ నగర్ రోడ్, మహారాష్ట్ర | తెలియదు |
| విశాల్ | యజుర్వేదం | కత్యాయన | ఖండోబా, జెజూరీ, శ్రీసప్తశృంగి నివాసిని, నాశిక్ (మహారాష్ట్ర) | తెలియదు |
| వ్యాస్ | ఋగ్వేదం | వశిష్టస | లక్ష్మీనరసింహాభ, రేణుకమాత, మహూర్, మహారాష్ట్ర | తెలియదు |
| వ్యవహారే/వెవహారె | ఋగ్వేదం | కౌశిక | శ్రీసప్తశృంగినివాసిని, వాణి(నాశిక్), మహారాష్ట్ర | తెలియదు |
| వ్యవహారే/వెవహారె | ఋగ్వేదం | భరద్వాజ | శ్రీసప్తశంగినవాసి, వాణి (నాశిక్), మహారాష్ట్ర, రేణుక, మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| వ్యవహారే | ఋగ్వేదం | శాండిల్య | శ్రీసప్తశృంగి నివాసిని, వాణి(నాశిక్), మహారాష్ట్ర | నాశిక్ |
| వ్యవహారే | ఋగ్వేదం | కుత్స | శ్రీసప్తశృంగినివాసి వాణి (నాశిక్), మహారాష్ట్ర, రేణుకమహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| వదేగావ్‌కర్ | ఋగ్వేదం | ముద్గల్ | రేణుకదేవి, మహూర్ | నాగ్‌పూర్ |
| వఖారె | ఋగ్వేదం | శాండిల్య | రేణుక మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| వంజపే | ఋగ్వేదం | భరద్వాజ | భవాని తులజాపూర్ | ఉద్దత్, పల్తాన్ |
| యడ్కికర్ | ఋగ్వేదం | భార్గవ | తిరుపతి బాలాజీ, అంబాబాయి, కొల్హాపూర్ | తెలియదు |
| యాడ్నిక్ | యజుర్వేదం | భార్గవ | అడగావ్ రామ గుడి, అంబాబాయి, కొల్హాపూర్ | జల్‌గావ్ |
| యటగిరి | ఋగ్వేదం | గౌతమ | చంద్రలపరమేశ్వరి, శ్రీక్షేత్ర సన్నిధి, | దార్వాడ్, దార్వాడ్ |

సమాప్తం

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

"మా తెలుగుతల్లికి మల్లెపూదండ"
రచయిత: **శంకరం బాడి సుందరాచారికి**



**తె**లుగు రచయితలలో శంకరం బాడి సుందరాచారికి ఒక ప్రత్యేక స్థానం వుంది. తెలుగు ప్రజలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్రగీత మైన **"మా తెలుగు తల్లికి మల్లెపూ దండ"**అందించిన రచయితగానే కాకుండా, వ్యక్తిగతంగా కూడా శంకరం బాడికి అభిమానులు వుండడం విశేషం. 1914 ఆగష్టు 10న తిరుపతిలో జన్మించాడు. అతని మాతృభాష తమిళం. చిత్తూరుజిల్లా మదనపల్లిలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర్యభావాలు కలిగి వుండేవాడు. తండ్రి మందలింపునకు కోపగించి,పంతానికి పోయి,ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయాడు. భుక్తి కొరకు ఎన్నో పనులు చేశారు.తిరుపతిలో హెూటల్ సర్వరుగా కూడా పనిచేశారు. రైల్వేస్టేషన్లలో కూలీగా కూడా పనిచేశారు. ఆంధ్రపత్రికలో అచ్చు దోషాలు దిద్దేవాడిగా,ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్యభరితమైన పనులు చేశాడాయన. అమితమైనా ఆత్మవిశ్వాసం ఆయనకు. ఒకసారి ఏదైనా పని వెతుక్కుందామని మద్రాసు వెళ్ళాడు. ఆంధ్రపత్రిక ఆఫీసుకు వెళ్ళి పని కావాలని అడిగాడు. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు **"నీకు తెలుగు వచ్చా"** అని అడిగారట. దానికి సమాధానంగా **"మీకు తెలుగు రాదా!"** అని అడిగాడు. నివ్వెరపోయిన పంతులుతో**"నేనిప్పటివరకు తెలుగులోనే కదా మాట్లాడాను,అందుకే మీ ప్రశ్నకు సమాధానం ఎలా ఇవ్వాలో తెలియలేదు"**అని అన్నారట.ఆంధ్రపత్రికలో ఉద్యోగం చేస్తుండగా ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది. **"నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను"**అని భీష్మించుకుని,దానికోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు సుందరాచారి.

తర్వాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేశారు. నందనూరులో వుండగా ఒకసారి పాఠశాల సంచాలకులు వచ్చారు.ఆ సంచాలకుడు సుందరాచారిని బంట్రోతుగాను, బంట్రోతును సుందరాచారిగాను పొరబడ్డారు.దానికి కోపంవచ్చి, సుందరాచారి ఆ ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేశారు. ప్రేమించి పెళ్ళిచేసుకున్న భార్య వేదమ్మాళ్ మనోవ్యాధిగ్రస్తు రాలైన కారణంగా ఆయన వేదన చెంది,జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపాడు.త్రాగుడుకు అలవాటు పడ్డాడు. సుందరాచారి 1977 ఏప్రెల్8న తిరుపతి,గంగుంద్ర మండపం వీధిలో నివాసం వుంటున్న ఇంటిలో మరణించారు.

2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్‌లో సుందరాచారి జ్ఞాపకార్థం ఆయన కాంశ్యవిగ్రహాన్ని నెలకొల్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆ మహనీయునికి కృతజ్ఞతాసుచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధక ద్వారా నిరంతరం మా తల్లికి పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసింది. శంకరంబాడి సుందరాచారి గొప్పకవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ. పద్యాలలోను తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడిన చందస్సు. తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాశాడు. సుందరాచారినా పేరు కూడా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడింది , అందుకనే నాకది బాగా ఇష్టమనేవాడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన **"మా తెలుగు తల్లికి కూడా తేటగీతిలో వ్రాసిందే"**ఈ పద్యం ఆయన రచనలలో మణిపూస వంటిది. రాష్ట్రచారిత్రక సాంస్కృతిక వార సత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలివి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ గీతాన్ని రాష్ట్రగీతంగా గుర్తించి,గౌర వించింది.మహాత్మా గాంధి హత్య జరిగినపుడు ఆవేదన చెంది,బలిదానం అనే కావ్యం వ్రాశాడు ఆపద్యా లను పాఠశాలలో ఆయనే చదివి వినిపించాడట. ఆ పద్యాలలోని కరుణ రసానికి పిల్లలు రోధించారని ప్రముఖ రచయిత పులికంటి కృష్ణారెడ్డి చెప్పారు. **"సుందర రామాయణం"** అనే పేరుతో రామాయణం రచించాడు. అలాగే "సుందరభారతం" కూడా వ్రాశాడు.తిరుపతి వెంకటేశ్వర స్వామి పేరు మకుటంగా శ్రీనివాస శతకం రచించాడు. ఇవేగాక "జపమాల",బుద్ధగీతి అనే పేరుతో బుద్ధచరిత్ర కూడా వ్రాశాడు.రవీంద్రుని గీతాంజలిని అనువదించాడు.మూలంలోని భావాన్నిమాత్రమే తీసుకుని,భావం చెడకుండా,తెలుగు నుడికారం పోకుండా చేసిన ఆ స్వతంత్ర్య అనువాదం బహు ప్రశంసలు పొందింది.ఏకలవ్యుడు అను ఖండకావ్యం,కెరటాలు అనే గ్రంథం కూడా రచించాడు.సుందరసుధా బింధువులు అనే పేరుతో భావగీతాలు వ్రాశాడు.జానపద గీతాలూ వ్రాశాడు.స్థల పురాణ రచనలు చేశాడు.సినిమాలకు కూడా పాటలు వ్రాశాడు.మహాత్మాగాంధీ,బిల్హణీయం,దీనబంధు అనే సినిమాలకు పాటలు వ్రాశాడు. దీనబంధు సినిమాలో నటించాడు కూడా.సుందరా చారి మా తెలుగు తల్లి గీతాన్ని 1942లో దీనబంధు సినిమకోసం రచించాడు. కానీ చిత్ర నిర్మాతకు యుగళగీతంగా వాడడానికి నచ్చక పోవడం వల్ల ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి గ్రామఫోను రికార్డుకోసం ఆ పాటను మధురంగా పాడిన తర్వాతనే ఆగీతానికి గుర్తింపు లభించింది. ఒకసారి ఢిల్లీకి వెళ్ళి అక్కడ నెహ్రూను కలిశాడు. తాను రచించిన బుద్ధచరిత్రలోని ఒక పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించి ఆయనకు వినిపించాడు. నెహ్రూ ముగ్ధుడై ఆయన్ను మెచ్చుకుని రూ.500లు బహుకరించాడు. సుందరరామా యణం వ్రాస్తున్న ప్పుడు రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మకు ఒక సందేహం కలిగి ఇతడిని అయ్యా! సుందరాచారి! తాటకి భయంకర స్వరూపిణి.నీ తేటగీతిలలో

**మిగతా ప్రక్కపేజీలో . . .**

20వ పేజీ తరువాయి . . . . .

ఇముడుతుందా? అని ప్రశ్నించాడు. తేటతెనుగు తనం పుణికిపుచ్చుకుని ఎదుటపడిన సుందరాచారి తాటకిని చూచి రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ ముక్కున వేలు వేసుకున్నాడు. శంకరంబాడి సుందరాచారిని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం **"ప్రసన్న కవి"**అని గౌరవించింది.ఆయనకు భావకవి యని,అహంభావ కవి అని కూడా అనేవారు. సుందరకవి అన్నది ఆయన మరోపేరు. మాతల్లికి మల్లెపూదండ అనేది తెలుగులో ప్రాచుర్యకలిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే రాష్ట్రగీతంగా అధికారికంగా స్వీకరించబడిన ఒక గేయం. ఈ గీత రచయిత శంకరంబాడి సుందరాచారి. ఈ గేయంలో తెలుగు నాట ప్రముఖులైన నదులను, సంస్కృతి,సాహిత్యాలను చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులను రచయిత సంస్మరించాడు. సుందరాచారి మా తెలుగుతల్లి గీతాన్ని 1942లో దీనబంధు సినిమా కోసం రచించాడు. కానీ ఆ చిత్ర నిర్మాతగా యుగళగీతంగా వాడాలన్న కోరికకు ఈ పట సరిపోలేదు కాబట్టి ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి మధురంగా పాడిన ఈ పాటను తను ప్రైవేటుగా గ్రామ్‌ఫోన్ రికార్డులో హె.యం.వి. సంస్థ ద్వారా విడుదల చేసిన తర్వాతనే ఆ గీతానికి గుర్తింపు లభించింది.ఈ పాటపై హక్కులను సూర్యకుమారి సుందరా చారికి రూ.116/- ఇచ్చి కొనుక్కున్నది. ఆ తర్వాతి కాలంలో సుప్రసిద్ద దర్శకుడు బాపు **"బుల్లెట్"** చిత్రం కోసం ఈ పాటను బాల సుబ్రహ్మణ్యంతో పాడించాడు. లీడర్ సినిమాలో టంగుటూరి సూర్యకుమారి పాటను కొత్తపాటతో కలిపి కథానాయకుడిపై చిత్రీకరణ చేశారు.







## మన సాంప్రదాయంలో అత్యున్నత స్థానం అమ్మదే!

హైదరాబాద్: మన సాంప్రదాయ నృత్యాలు భారతీయ సంస్కృతికి ప్రతీకలని, ప్రాశ్చాత్య సంస్కృతి వల్ల మన సంప్రదాయాలను సంస్కృతిని మన మూలాలను కోల్పోతున్నామని కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు.సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో అక్టోబరు 31వతేదీన శ్రీత్యాగరాయ గానసభలో జరిగిన **"మాతృదేవోభవ"** అను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మన సాంప్రదాయాన్ని కాపాడటంలో మాతృమూర్తిదే ప్రధాన పాత్ర యని వారన్నారు.తల్లి లేనిదే ప్రపంచంలేదని అంటూ సాంప్రదాయ మూలాలను మర్చిపోతే ఆస్తికత్వం కోల్పోతామన్నారు.మన దేశంలో పాశ్చాత్య సంస్కృతి పురిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రముఖ నాట్య కళాకారులు సరితా దిలీప్‌ను ఘనంగా సత్కరించారు.సభలో డా॥ దేవసేన, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురపు శ్రీకాంత్, డా॥కె.యస్.రత్నాకర్,డా॥రవికిరణ్,పాలెం మోహనశర్మ,పురస్కార గ్రహీతలు సదితీ దిలిప్ తలితరులు పాల్గొన్నారు.సమావేశమునకు ముందు సరిత శిష్యులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది.

**సాయిసన్నిధి**
బాబా ఆత్మీయుల మాసపత్రిక
విడిప్రతి రు.15/- వార్షికచందా రు.200/-

## ఈ పుస్తకాలు మీకు అవసరమైతే సంప్రదించండి!

**శ్రీ ఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-**

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ.25/-

**పాణిగ్రహణం లేక దాంపత్యం**
అన్నిమతాల వివాహ సాంప్రదాయాలు,
హిందూ వివాహమంత్రాలు-వాటి వివరాలురూ.25/

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**
ఓంకారశక్తి వివరము రూ.50/-

**పరకాయప్రవేశ విద్య**
మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ.25/

**గీతా ప్రెస్‌వారి**
**సంధ్యోపాసవిధి** రూ.25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**
డా॥పరకాల రమణారావు రూ.30/

**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ.25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ.130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

**యజ్ఞోపవీతం**
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966

## ఏలూరులో సౌరయాగం



ఏలూరు మార్గంలోని శంకరమఠంలో ఐదు రోజులపాటు నిర్వహించిన **"సౌర యాగం"** నవంబరు 1న ముగిసింది. మఠం నిర్వాహకులు వేమూరి రామశర్మ, ఆధ్వర్యంలో శంకరాచార్యులు,స్ఫటిక లింగేశ్వరస్వామి,అమర లింగేశ్వర స్వామిలకు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా గరుడపూజలు నిర్వహించారు.

# మీ పేరులోని రహస్యం తెలుసుకోండి!

**మీ** పేరు యొక్క ప్రకంపనల సంతకం మీ గతం, ప్రస్తుతం మరియు భవిష్యత్తు గురించి చెప్పుతుంది. మీ పేరు శక్తివంతమైన మీ వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేస్తుంది. మీ పేరులోని మొదటి అక్షరం మీ వ్యక్తిత్వం యొక్క రకాన్ని నిర్వచిస్తుంది. మీ జీవితంలో చేసే సామర్థ్యం గురించి తెలియచేస్తుంది. మీ జీవితంలో మీ పేరు ఎంపిక వలన నిర్ణయించే అధికారాన్ని మరియు నిర్ణయా లను తీసుకోగలుగుతారు. కాబట్టి మీ పేరు వెనుక రహస్యం ఏమిటో? మీరు కనుగొనాలి అనుకుంటే దీనిని చదవండి. ఇది చాలా ముఖ్యమైన అక్షరంగా ఉంటుంది.

**1.** మీ పేరు **ఏ** అనే అక్షరంతో ప్రారంభమయ్యి ఉంటే కనుక మీరు ఒక నమ్మకమైన వ్యక్తి అని చెప్పవచ్చు, మీరు ప్రజల మీద అధికారం మరియు అడ్వెంచర్ యొక్క శోధనను తరచుగా చేస్తూ ఉంటారు. మీరు జీవితంలో బలమైన ఆసక్తి కలిగి ఉండటం మరి యు ఒక స్వతంత్ర స్వభావాన్ని కలిగి ఉంటారు. మీరు ముందు శారీరక ఆకర్షణతో ఉండటం ముఖ్యం.

**2.** మీ పేరు అక్షరం **బి** తో ప్రారంభమయితే, మీరు ఒక భావోద్వేగ వ్యక్తి అని చెప్పవచ్చు మీరు చాలా ధైర్యంగా ఉంటారు. మీరు వారి ప్రేమికుడు యొక్క ప్రేమ వ్యక్తపరిచే విధంగా బహుమతులు అందుకుంటే చాలా సంతోషంగా ఉంటారు. మీరు విలాసంగాఉండా లనుకుంటే మీ భాగస్వామి కూడా విలాసవంతంగా ఉంటాని అను కుంటారు.

**3.** అక్షరం **సి**తో మీ పేరు ప్రారంభమయితే, మీలో నైపుణ్యం, వైవి ధ్యం మరియు పోటీతత్వం, ఇండివిజువల్ నుసూచిస్తుంది. మీరు చురుకైన మరియు మీ డబ్బుతో విలాసంగా ఉంటారు. మీరు ఒక సహజమైన మాటకారితనం,పుట్టుకతోనే వక్త,ఒక స్పష్టమైన ప్రతిభ తో వాగ్ధాటి కలిగి ఉంటారు.

**4.** మీ పేరు **డి** తో ప్రారంభమయితే,మీకు ఎక్కువ విల్ పవర్ ఉంటుంది. మీరు వ్యాపారం చేయటానికే పుట్టినట్టు వ్యాపార ప్రతిభ మరియు అధికారం ఉంటాయి. మీరు శుభ్రత విషయంలో చాదస్తం గా ఉంటారు. మీరు నమ్మదగిన మరియు సహాయం చేసే స్వభా వాన్ని కలిగి ఉంటారు.

**5.** మీ పేరు **ఇ** అక్షరంతో ప్రారంభమయ్యి ఉంటే కనుక మీరు వ్యక్తులతో కమ్యూనికేట్ విషయంలో బలంగా ఉంటారు. మీరు సున్నితమైన మరియు మీ ప్రేమకు స్వాతంత్ర్యం ఉంటుంది. మీరు ఒక మాగ్నెటిక్ వ్యక్తిత్వం మరియు మంచి స్నేహితులను తయారు చేసుకుంటారు. అది ప్రేమగా మారితే కనుక మీకు అది నమ్మకం కాదు.

**6.** మీ పేరు అక్షరం **ఎఫ్** తో ప్రనారంభమయితే, మీరు ఒక మంచి ప్లానర్ మరియు ఒక నమ్మకమైన వ్యక్తిగా ఉంటారు. మీరు సంరక్షణ మరియు మీ చుట్టూ ఉన్న ప్రజలు సుఖంగా ఉంచే సామర్థ్యం కలిగి ఉంటారు. మీ హాస్యం గొప్ప చైతన్యాన్ని కలిగిస్తుంది. అలాగే ఒక ఆశావాదిగా ఉంటారు.

**7.** మీపేరు **జి** అక్షరంతో ప్రారంభమయ్యి ఉంటే కనుక మీరు ఒక ఉద్దేశ్యం కలిగిన వ్యక్తి. మీరు సృజనాత్మక సవ్భఆవము కలిగిన ఒక తాత్విక వ్యక్తి. మీరు ప్రేమను ఇష్టమపడతారు. అలాగే చరిత్ర మరియు ప్రయాణాలను అధ్యయనం చేస్తారు. మీరు కూడా మతం పట్ల గొప్పగా ఆకర్షింపబడతారు. ఇతరులు సలహా లేదా మీ విషయాల్లో ఎవరి జోక్యం ఉండకూడదు.

**8.** మీ పేరు అక్షరం **హెచ్**తో ప్రారంభమయితే, ఒక సహజమైన డబ్బు మేకర్‌గా ఉంటారు. అక్షరం హెచ్ సృజనాత్మక శక్తికి ప్రతీక. మీరు స్వీయ ప్రేరణ మరియు నియంత్రణ వ్యక్తులుగా ఉంటారు.

**9.** మీ పేరు అక్షరం **ఐ** తో ప్రారంభమయితే, సరైన దాని కోసం నిలబడటం మరియు నిజంగా సాహసోపేతంగా ఉంటారు. మీరు అందమైన మరియు స్టైల్‌గడా ఉంటారు. మీరు జీవితంలో ఫ్యాషన్ మరియు ఇతర సృజనాత్మక రంగాలలో గొప్పగా రాణిస్తారు.

**10.** మీ పేరు అక్షరం **జె** తో ప్రారంభమయితే, మీరు క్రూరమైన ఆశయంతో ఉంటారు. మీరు జీవితంలో ఏదైనా పొందాలంటే ఏమి చేయటానికైనా రెడిగా ఉంటారు. మీకు మేధోపరంగా అనుకూలంగా లేదా ఉత్తమైన భాగస్వామిని ఉంటారు.

**11.** మీ పేరు అక్షరం **కె** తో ప్రారంభమయితే, రహస్యమైన మరియు సిగ్గుపడే రకంగా ఉంటారు. మీరు ఒక బలమైన మరియు భావోద్వేగ వ్యక్తిగా ఉంటారు. మీరు స్వీయ హామీ మరియు పరిస్థితి బాధ్యతలు ఉంటాయి. మీరు జీవితంలో అర్థవంతమైన ఏదో ఒకటి చేయటానికి తీవ్రమైన మరియు మీ ప్రియమైన వారితో చాలా అభిమానంతో ఉంటారు.

**12.** మీ పేరు అక్షరం **ఎల్**తో ప్రారంభమయితే, మీరు స్థిరపడేందుకు చాలా విరామం తీసుకున్నా ఒక శక్తివంతమైన మరియు ఆకర్షణీయమైన వ్యక్తిగా ఉంటారు. మీరు తరచూ సంబంధాలను మార్చటం మరియు ఎవరితోనైనా ప్రేమలో బలంగా ఉండరు. కెరీర్ పరంగా, మీరు డబ్బు సంపాదించటానికి ఒక అద్భుతమైన కెరీర్ ఉంటుంది.

**13.** మీ పేరు అక్షరం **ఎం** తో ప్రారంభమయితే, మీరు ధైర్యం, తెలివి మరియు హార్డ్ వర్క్ చేసేవారిగా ఉంటారు. మీరు మరింత నమ్మకమైన స్నేహితుడను కనుగొనలేరు. ప్రజలలో ఎవరి పేరు **ఎం** తో ప్రారంభమవుతుందో వారితో నమ్మకమైన స్నేహితులుగా ఉంటారు అత్యంత నమ్మకమైన భాగస్వాములు వారికీ సలహా ఇవ్వడం మంచిగా ఉంటుంది. ఒక సంబంధంలో ఇరుక్కున్నప్పుడు వారు మొత్తం జీవితాన్ని విసిరి వేస్తారు.

**14.** మీ పేరు అక్షరం **ఎన్**తో ప్రారంభమయితే, మీరు కళాత్మక ప్రతిభను కలిగి ఉంటారు. మీరు విరామం లేకుండా ఆసక్తి గల స్వభావం కలిగి ఉంటారు. మీరు ప్రతి పనిలోనూ పరిపూర్ణత కోరుకుంటారు. మీ సహచరునికి అత్యంత కీలకంగా ఉంటుంది.

**15.** మీ పేరు అక్షరం **ఒ** తో ప్రారంభమయితే, మీరు ప్రతి దాన ఇమీ జ్ఞానం మరియు విద్య విలువ కలిగి ఉంటారు. సాదారణంగా అక్షరంతో పేరు ప్రారంభమైన వారి గమ్యస్థానం ఉపాధ్యాయులు మరియు రచయితలుగా ఉంటుంది. మీరు ఏదైనా విషయంలో నీతిగా ఉంటారు. మీరు కూడా మీ సహచరుడు నుండి అదే లక్షణాలను ఆశిస్తారు.

**16.** మీ పేరు అక్షరం **పి**తో ప్రారంభమయితే, మీ నూపుఎణ్యం ప్రకాశవంతముగా మరియు చాలా సృజనాత్మకతగా ఉంటుంది. మీరు తరచుగా చాలా చురుకైన మరియు ఆనందముగా ఉంటారు. మీరు ప్రదర్శనల తరువాత అమలు మరియు మీకు ఒక మంచి లుకింగ్ సహచరుడు కావాలని అనుకుంటారు.

**మిగతా ప్రక్కపేజీలో . . .**

22వ పేజీ తరువాయి . ..

**17.** మీ పేరు అక్షరం **క్యూ** తో ప్రారంభమయితే, మీరు మంచి రచయితలు మరియు వక్తలు అవుతారు. మీలో చాలా మంది నాటక రచయితలు, సంగీత విద్వాంసులు మరియు నటీనటులు అవుతారు. వారికీ బలమైన అభిప్రాయాలు ఉంటాయి. దానికి బదులుగా మీరు ఏకైక వ్యక్తిత్వం కలిగి ట్రెండ్స్ అనుసరించరు.

**18.** మీ పేరు అక్షరం **ఆర్‌తో** ప్రారంభమయితే, మీరు నమ్మకం, జాలి, అభిమానం, కలిగి ఉంటారు. మీది సవాళ్ల మీద ప్రేమ మరియు ఉత్సాహంగా ఉండే వ్యక్తిత్వం. మీరు శాంతితో నివసించడానికి మరియు మీరు మీ భాగస్వామిలో మేధో అనుకూలత కోసం చూస్తారు.

**19.** మీ పేరు అక్షరం **ఎస్‌తో** ప్రారంభమయితే, ఎస్ అనేది సెక్స్, ఆకర్షణ మరియు తేజస్సును సూచిస్తుంది. మీరు గ్లామర్, ప్రేమ మరియు ఆకర్షణకు కేంద్రగా ఉంటారు. మీరు ఏదైనా పని ప్రారంభించి విజయవంతం చేయటానికి ఆలోచనలు మరియు సంఘటనలు కష్టంగా ఉంటాయి. మీరు చక్కటి ఇంద్రియాలు కలిగి ఉంటారు, అస్పష్టత, నిజాయితీ. ఆగ్రహం కూడా ఎక్కువే మరియు ప్రేమలో పడటానికి సహాయం చేయలేరు. మీరు ఒక గొప్ప రాజకీయవేత్త, నటుడు లేదా వృత్తిపరమైన మోడల్‌గా ఉంటారు.

**20.** మీ పేరు అక్షరం **టి** తో ప్రారంబమయితే, మీరు బిజీగా ఉండటానికి ఇష్టపడతారు. కొన్నిసార్లు మీరు సంబంధాలను నిర్వహించడానికి కూడా బిజీగా ఉంటారు. మీరు మీ వృత్తిపై దృష్టి మరియు విషయాలు ఒక సక్రమమైన పద్ధతిలో జరుగకపోతే చింతిస్తారు. మీరు మానసకంగా బలంగా ఉంటారు. అలాగే జీవితంలో పురోగతి కోరుకుంటారు.

**21.** మీ పేరు అక్షరం **యు** తో ప్రారంభమయితే, మీరు ప్రతిభావంతులైన మరియు ప్రత్యేకమైన వ్యక్తులుగా గొప్ప కళాకారులు మరియు రచయితలుగా ఉంటారు. వారు కూడా చాలా అపసవ్యంగా మరియు అయోమయంగా ఉండటానికి ప్రసిద్ధులు. మీరు జీవించడానికి చాలా హార్డ్ వర్క్ చేయాలి. మీరు కేవలం ఒక వ్యక్తిని వివాహం చేసుకోవటం కంటే, వారి జీవితంలో అనేక సంబంధాలను ఎదుర్కొంటారు.


**22.** మీ పేరు అక్షరం **వి** తో ప్రారంభమయితే, మీరు సులభ మరియు ఆచరనాత్మకంగా ఉంటారు. మీరు విశ్వాసపాత్రులుగా మరియు చాలా మంచి హృదయము కలిగి ఉంటారు. మీరు ఒక డైనమిక్ స్వభావం కలిగి ఉంటారు. ఎందుకంటే మీరు జీవితంలో చాలా విషయాలను సాధిస్తారు. అయితే మీ దగ్గరకు ప్రేమగా వస్తే చాలా స్వాధీనతా ఉంటుంది.

**23.** మీ పేరు అక్షరం **డబ్ల్యూ** తో ప్రారంభమయితే, మీరు చాలా ఆకర్షణీయమైన ఉంటారు. అలాగే ఫ్యాషనబుల్, ఆపాయత మరియు గ్రేట్ లవర్స్‌గా ఉంటారు. వారు తెలుసుకోవటం కష్టం. కానీ తెలుసుకొంటే బాగా విలుబ ఉంటుంద.ఇ వారు కూడా జీవితంలో ఏ రహస్యంలో విశ్వనీయత ఉండవచ్చు వారు వారి మనసుతో మాట్లాడటం మరియు ఉద్దేశపూర్వకంగా విషయాలను దాచరు.

**24.** మీ పేరుఅక్షరం **ఎక్స్** తో ప్రారంభమయితే, మీరు సౌకర్యంగా మరియు సులభంగా ప్రేమ నడపబడుంది. నిబద్ధత క్రిందికి ముడిపడటం ఇష్ట ఉండదు. మీరు మీ జీవితంలో విలాసవంతమైన మరియు ఆనందంను కోరుకుంటారు. సహజంగా మీరు చాలా శాంతముగా ఉంటారు. మీరు వ్యతిరేక సెక్స్‌ను బాగా పరిహాసము చేస్తారు.

**25.** మీ పేరు అక్షరం **వై** తో ప్రారంభమయితే, అక్షరం వై స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛకు చిహ్నంగా ఉంటుంది. వ్యాపారస్తులు, సాహసాలు చేయటానికి బయపడకుండా ధైర్యంటా ఉంటారు. వారు స్ఫూర్తిగా ఎక్సెల్ పురోగమన ఆలోచనలు ఉంటారు. వారు జీవితంలో మంచి కోరుకునే నిర్మలమైన వ్యక్తులు.

**26.** మీ పేరు అక్షరం **జడ్** తో అరుదుగా ప్రారంభమవుతుంది. వారి చుట్టూ గుంపు ఉండుట వలన భద్రతా అవసరం. వారు గొప్ప సలహాదారులుగా ఉంటారు. ఎందుకంటే వారు ఇతరుల కంటే గొప్ప అవగాహన కలిగి ఉంటారు.




## హిందూ సాంప్రదాయ ప్రకారం మన పుట్టిన రోజు ఏమి చేయాలి?

**తె**లవారక మునుపే నిద్రలేచి,నువ్వుల నూనెతో తలంటుకొని, నలుగుతో అభ్యంగన స్నానం ఆచరించాలి.ఆతర్వాత ఇష్టదైవంని పూజించి,ఆవును పూజించి, ఒక గడ్డి మోపునుపెట్టి,ఆవుచుట్టూ ప్రదక్షిణములు చేయాలి.ఆతర్వాత పెద్దలకు నమస్క రించి, ఆశీర్వాదాలు అందుకోవాలి.ఆవుపాలు,బెల్లం,నల్లనువ్వులు కలిపిన మిశ్రమాన్ని నివేదన చేసిన తర్వాత **అశ్వర్ధామ,బలిర్వ్యాసో,హనుమాంశ్చ విభీషణ, కృపహ: పరుశురామశ్చ సప్తేతే చిరంజీవ:!!** ఈ శ్లోకాన్ని మూడు సార్లు స్మరించి,ఆవుపాలు,నల్లనువ్వులు,బెల్లం కలిపిన తీర్థం తీసుకో వాలి.అలా చేసిన ఏదైనా గండకాలం ఉన్న యెడల అది తొలగిపోయి చిరంజీవత్వం లభిస్తుంది.

పదతి యేద్చు యిల్లు వల్లకాదు.







# శ్రీవ్యాసభగవాన్ బ్రాహ్మణ సేవా నిత్యాన్నదాన సత్రం

(రిజిష్టర్‌నెం.97/34/08) శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి వారి పుణ్యక్షేత్రం

**కసాపురం-515800,గుంతకల్లు మండలం,అనంతపురం జిల్లా.**

**కసాపురం ఆంజనేయస్వామి గురించి తెలియనివారు లేరంటే అతిశయోక్తి కాదు. ఇంతటి మహిమాన్వితమైన ఈ పుణ్యక్షేత్రంలో బ్రాహ్మణ యాత్రికులకోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.సహృదులైన దాతలు ముందుకు వచ్చి ఈ మహత్‌కార్యక్రమాల్లో భాగస్వామం కావలసిందిగా బ్రాహ్మణీకం అందరినీ విజ్ఞప్తి చేయుచున్నాము.**

11-02-2006లో శ్రీవ్యాసభగవాన్ బ్రాహ్మణ సేవా నిత్యాన్నదాన సత్రం పేరుతో రిజిష్టర్ చేయబడింది.కసాపురం వి.ఆర్.వో సత్యనారాయణ,రఘునాథ్(సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హైదరాబాద్) గుత్తి పట్టణ పురోహితులు సతీష్‌శర్మ,కే.వి.యన్.పుల్లయ్య(ఏ.ఇ.ఆర్ అండ్‌బి), సామాజిక కార్యకర్త గుత్తి వాస్తవ్యులు భాస్కరరావులు దేవస్థానానికి అతి సమీపంలో 10సెంట్ల సెంట్ల స్థలంను ప్రభుత్వం కేటాయించేలా కృషిచేశారు. వారికి ధన్యవాదాలు.

*<u>ఈ స్థలంలో ఈ క్రింది విధంగా యాత్రికుల సౌకర్యార్థం అభివృద్ధి చేయాలని కమిటీవారు నిర్ణయించారు.</u>*

**1.**శుభకార్యక్రమములు జరుపుకొనుటకు **మినీ కళ్యాణమండపం,**

**2.**స్వామి వారి సేవచేయు భక్తుల సౌకర్యార్థం **10వసతి గదులను** నిర్మించదలచాము.

**3.**వేద సంస్కృతిని కాపాడుటకు **వేదపాఠశాలను** మరియు లోక కళ్యాణార్థం యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించుకొనుటకు **యాగశాల** నిర్మించవలసివుంది.

**4.**పవిత్ర పుణ్యక్షేత్రంలో అన్నదానం చేసినవారికి అన్నయజ్ఞఫలం లభించుననుటలో యెటువంటి సందేహంలేదు. ఉదార స్వభావులైన వదాన్యులైన దాతలు నూతన భవన నిర్మాణమునకు తమకు తోచిన విరాళములు ఇచ్చి,ఇప్పించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

**భవన నిర్మాణముల అంచనా విలువ:-** భవన నిర్మాణమునకు -రూ.50లక్షలు, గ్రౌండ్‌ఫ్లోర్ నిర్మాణమునకు-రూ.24లక్షలు,వంటగదికి-రూ.4 లక్షలు, వసతి గదికి -రూ.2లక్షలు

**గది నిర్మాణమునకు విరాళము ఇచ్చినవారి ఫోటో మరియు శిలాఫలకముపై వారిపేరు లిఖింపబడును. దాతలు 10రోజులు ముందు తెలుపవలెను.ప్రతి సంవత్సరం వారు కోరిన నాలుగు రోజులు ఉచిత వసతి కల్పించబడును.రూ.25వేలు,అంతకు మించి విరాళం అందించిన దాతల పేర్లు శిలాఫలకంపై లిఖింపబడును.భవన నిర్మాణం జి.కె.విజయానంద్ (ఇంజనీర్) పర్యవేక్షణలో జరుగును.**

<u>విరాళాలు పంపవలసిన చిరునామా:</u>- **శ్రీవ్యాసభగవాన్ ఛారిటబుల్ ట్రస్టు,ఆంధ్రాబ్యాంకు, గుంతకల్లు, అకౌంట్‌నెం.01491110000131,ఐ.యఫ్.యస్.కోడ్.ఏ.యన్.డి.బి.0000149, శ్రీవ్యాసభగవాన్ బ్రాహ్మణసేవా చారిటబుల్ ట్రస్టు,కెనరాబ్యాంకు,గుంతకల్లు,అకౌంట్ నెం.21476.**

**కోడూరు ప్రభాకర్‌శర్మ,ఆర్గనైజర్,శ్రీవ్యాసభగవాన్ బ్రాహ్మణ సేవా నిత్యాన్నదాన సత్రం,కసాపురం,**
**సెల్:9397977681,**



# జ్యోతిర్మార్గదర్శిని

-జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో), హైదరాబాద్.

**శ్రీఇంగువ వెంకటేశ్వరశర్మ,హైదరాబాద్**

**ప్రశ్న:నాకు జీవితంలో ఎప్పుడు ఆర్థికంగా స్థిరత్వం లభిస్తుంది?**

జవాబు:మీరు విశాఖ నక్షత్రం 1వ పాదం,తులారాశి, కుంభ లగ్నం లో జన్మించారు.మీకు శని మహాదశలో గురు అంతర్దశ 3-1-2016 వరకు జరుగును.తదుపరి బుధ మహాదశ ప్రారంభం.ప్రస్తుతం ఏలినాటి శని చివర దశలో ఉన్నది.2016 సెప్టెంబరు నెల నుండి మీ జీవితంలో శుభఅవకాశాలు వచ్చును.ఆర్థికపరంగా పురోగతి సాధిస్తారు.మీరు శ్రీఉగ్రశరభేశ్వర హోమం 5 పౌర్ణమి తిథులందు జరిపించిన మీకు సమస్త గ్రహదోషములు తొలగి శుభం కలుగును. తొండవాడ గ్రామం,చంద్రగిరి మండలం,చాత్తూరు జిల్లాలో కాళీపీఠంలో ఈ హోమం జరిపించవలెను.పూజారి సూరిస్వామి సెల్: 9440096549,9989759014.ఈ క్రింది శ్లోకం పారాయణ చేసిన శీఘ్ర ధనప్రాప్తి కలుగును.

*శ్లో॥ మణిపాదుక యోగ్యగం మురారే*
*మమనిత్యం విదధాతు మంగళాని*
*అధికృత్య చరాచరస్థ రక్షాం*
*అను కంపాక్షమ యోరివావతార: ॥*

**శ్రీఅన్నలూరు వెదోట నాగ ప్రవీణ్ చంద్రకుమార్,కావలి.**

**ప్రశ్న:నాకు వివాహం ఎపుడు అవుతుంది?**

జవాబు: మూల నక్షత్రం-2వ పాదం,ధనుస్సు రాశి,మేష లగ్నం లో జన్మించారు.ప్రస్తుతం ఏలినాటి శని ప్రారంభమైంది.కుజ మహాదశలో రవి అంతర్దశ 7-7-2015 నుండి 13-11-2015 వరకు జరుగును.శీఘ్ర వివాహం కొరకు ఈ క్రింది శ్లోకమును ప్రతి మంగళ,గురు,శని వారములు 108సార్లు జపం చేసిన యెడల ప్రాప్తమగును.వివాహమునకు శుభ సమయం 2017 మే.

*శ్లో॥శుభ ప్రణదా భవతీ శ్రుతీనాం*
*కంఠేషు పూకుంఠ పతం మాణాం ।*
*బధ్నాసి నూనం మణి పాదరక్షే*
*మంగళ్య సూత్రం మణిరశ్మి జాలై:॥*

సర్పసూక్త పారాయణం మరియే భగళాముఖీ హోమం చేయవలెను.దీనివలన వివాహం ఆటంకములు తొలగి మంచి జీతితం ప్రాప్తించును.

**శ్రీభమిడిపాటి ఉమామహేశ్వరావు,రేపల్లె**

**ప్రశ్న: బతికి ఉన్నంతకాలం బాగుగా గడచునా?**

జవాబు: మీరు మూల నక్షత్రం 1వ పాదం,ధనుస్సు రాశి,సింహ లగ్నంలో జన్మించారు.గోచార రీత్యా ఏలినాటి శని జరుగుచున్నది. ప్రస్తుతం రాహు గ్రహ మహాదశలో శుక్ర అంతర్దశ 26-10-2015 వరకు తదుపరి సూర్య అంతర్దశ 19-9-2016 వరకు జరుగును. మానసిక ఆందోళనలు,పిల్లల చేత మాటలు పడుట,ఆర్థిక లావాదేవీలలో ఇబ్బందులు ఎదురగుట సంభవించును. కాన మీరు రుద్రాధ్యాయం ప్రతిరోజూ పారాయణం చేసిన మీకు సత్వర బాధా నివృత్తి కలదు.ఆరోగ్య విషయాలపట్ల శ్రద్ధ వహించవలెను.ఈ క్రింది శ్లోకమును రోజుకు 41మార్లు పఠించిన యెడల కాలం మీకు అనుకూలత కలుగును.


*శ్లో॥ అనన్య శరణ: సీదన్ననంత ఖ్లేశ సాగరే*
*శరణం యరణత్రాణం రంగనాథస్య సంశ్రయే॥*

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.........................................................................
పుట్టిన తేది....................................
పుట్టిన సమయం...............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి...............................
ఫోన్/సెల్ నెం.................................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటిమ్రాయాలి)..........................
.............................................................................
.............................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

## సౌధి అరేబియాలో అతిపెద్ద గోశాల



ప్రపంచంలోని అతిపెద్ద గోశాల సౌదీ అరేబియా రాజధాని **"రియాద్"**కు 100కిలో మీటర్ల దూరములోని **"అల్ ఖిరాజ్"**అనే పట్టణంలో వున్నది.ఇది అత్యంత ఆధునిక గోశాల.సుమారుగా 25 సంవత్సరాల క్రితం ప్రారంభించబడినది. ఈ గోశాలలో 36 వేలకు పైగా గోవులు వున్నాయి. ఇందులో 5000 ఆవులు భారతీయ సంతతికి చెందినవి. వీటి పాలనే సౌదీ రాజవంశీయులు నిత్యం సేవిస్తారు. ఈ గోశాలలో సంవత్సరానికి 16 కోట్ల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఒక్క ఆవును కూడా ఇక్కడ చంపరు.గోమయం,గోమూత్రాలను భూమి శుద్ధి కొరకు ఉపయోగిస్తారు.ఈ గోశాల పేరు **" అల్ సఫియాదయాళు"**వే కదా!

## పంచమాంగల్యాలు:-

**నుదుట పాపిడి కుంకుమ,**
**మెడలో మాంగల్యము.**
**తలలో పూలు,**
**చేతులకు గాజులు,**
**కాలికి మట్టెలు** - ఇవే పంచమాంగల్యాలు.
**ఈ అయిదు వివాహమైన స్త్రీ అన్నివేళలా ధరించాలి.**
**భర్తకి ఇవన్నీ ధరించి కనిపించాలి.**

## ఇక దేవాదాయ శాఖలో వేదం నేర్చుకుంటేనే కొలువు

దేవాదాయశాఖలో ఉద్యోగం పొందాలంటే ఇక నుండి వేదం నేర్చుకోవాల్సిందే.అర్చకులతోపాటు సాదారణ ఉద్యోగులు సైతం వేదంపై పట్టు సాధిస్తేనే దేవాలయాల్లో ఎద్యోగం వస్తుంది.ఆ మేరకు ప్రభుత్వం 337వ జి.ఓను విడుదల చేసింది.ఈ జీ.ఓ.పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే అక్టోబరు 15వ తేదీలోగా వ్రాతపూర్వకంగా తెలియజేయాలని పేర్కొంది.జి.వో విడుదల కావడంతో దేవాదాయ శాఖ ఉద్యోగులు ఆందోళనకకు గురిఅయ్యారు.రాజమండ్రిలో శ్రీవెంకటేశ్వర ఆనంకళాకేంద్రంలో అక్టోబరు 18వతేదీన సమావేశం లో దేవాదాయశాఖ చేస్తున్న ప్రతిపాదనలపై రాష్టంలోని అన్ని జిలాలల్లోని దేవాదాయశాఖలో పనిచేస్తున్న క్రింది ఉద్యోగులు నుండి పైస్ధాయి అధికారులు హాజరై ఈ జి.ఓను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఒక కమిటీ కూడా ఈ సమావేంలో ఏర్పాటు చేశారు.ఇప్పటికే జ.ఓను రద్దుచేయాలని ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారుజిల్లాల్లోని 46మండ లాలపరిధిలో 557 దేవాలయాలు దేవాదాయశాఖ పరిధిలో వున్నాయి. వాటిలో ప్రాముఖ్యత కలిగిన దేవాలయాలు 85 వున్నాయి.వీటిలో రెగ్యులర్ ఉద్యోగులతోపాటు, కాంటాక్ట్ ఉద్యోగులు సుమారు 500మందికి పైగా వున్నారు.అర్చకుల్లో 40శాతంమంది మాత్రమే అన్నిరకాల వేదాల్లో పట్టువుంది. మిగిలినవారు గోత్రనా మాలు,సాధారణ పూజలకే పరిమితమయ్యారు. ఈపరిస్థితుల్లో వేదం తప్పని సరిగా నేర్చుకోవాలనే నిబంధనలతో ఉద్యోగులంతా ఇబ్బంది పడాల్సివుంది.అందుకే ఈజీ.ఓను రద్దుచేయాలని ఉద్యో గులు డిమాండ్ చేస్తున్నారు.

**ఉద్యోగవిరమణ వయస్సు 60ఏళ్ళకు పెంచాలి.**:- దేవాదాయశాఖ ఉద్యోగులు,అర్చకుల రాష్ట్ర సదస్సులో దేవాదాయ శాఖ అర్చకులకు మరియు ఉద్యోగస్తులకు ఉద్యోగ విరమణ వయసు 60ఏళ్ళకు పెంచాలని డిమాండ్ చేశారు.

## దేవాదాయ శాఖ నేతృత్వంలో 300పడకల వైద్యశాల

హైదరాబాద్: దేవాదాయశాఖలో రిజిష్టర్ అయిన "మన్సాస్" విద్యాట్రస్టు ఆధ్వర్యమున విజయనగరంలో 300పడకల వైద్యశాల నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ మన్సాస్ ట్రస్టు ఛైర్మన్ 2015 జులై 20వ తేదీన ప్రభుత్వానికి లేఖ వ్రాశారు.యుద్ధప్రాతిపదికన వైద్యశాలను నిర్మించేందుకు సిద్ధంగా వున్నామని మన్సాస్ ఛైర్మన్ సిద్ధంగా వున్నామని తెలపడంతో ప్రభుతంవం వేగంగా స్పధించింది నామినేషన్ ప్రాతిపదికన వైద్యశాల భవనం నిర్మిం చాలని నిర్ణియించారు. దీనికోసం అన్నికోణాల్లో పరిశీలన చేసి ఒక సంస్థను ఏర్పాటుచేసి, ఎంపిక చేసేందుకు వీలుగా ఉన్నతస్ధాయి కమిటీని ఏర్పాటు చేశారు.15నెలల్లో ఈ వైద్యశాల నిర్మాణం పూర్తిచేయాలని భావిస్తున్నారు.

## ఆలయాల్లో ఇ- ప్రగతి

దేవాలయాల వార్తలు

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో దేవాలయాల పాలనను "ఇ-ప్రగతి" పేరుతో ఆన్‌లైన్‌లోకి తీసుకు వస్తున్నామని దేవాదాయ,ధర్మాదాయ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో అక్టోబరు 21వ తేదీన ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో తెలిపారు. ఎలక్ట్రానిక్ పాలనలు ప్రవేశ పెట్టేందుకు 20వతేదీ ఉన్నతస్ధాయి సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించానని తెలిపారు. ప్రధానమైన అన్ని దేవాలయాలకు సంబంధించిన సేవలు, టిక్కెట్ల వివరాలు, ఆర్ధిక లావాదేవీలు తదితర అంశాలన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు.ప్రధానమైన దేవాలయాల్లో ఏ ఏ సమయంలో దర్శనం వుంటుంది,అక్కడ సేవల వివరాలు,భక్తుల రద్దీ,ఆదాయం,ఆలయాల భూముల వివరాలు తదితరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో వుంచుతామన్నారు.రాష్ట్ర ధార్మిక పరిషత్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. నవంబరు నుండి తన కార్యాలయంతో సహా దేవాదాయ,ధర్మాదాయశాఖ మొత్తాన్ని విజయవాడకు తరలిస్తామన్నారు.ఆలయ భూములు ఆక్రమించుకున్న వారి ఫోటోలను సంబంధిత దేవాలయాల్లో ప్రదర్శించాలని నిర్ణయిచామన్నారు.

ఆలయాల్లో పెట్టే నైవేద్యం పళ్ళు తదితరాలను సేంద్రియ విధానంలో పండించినవి మాత్రమే ఉపయోగించాలని నిర్ణయించామని మంత్రి తెలపారు. దేవాదాయశాఖ స్వయంగా సేంద్రీయ వ్యవసాయ విధానాలను అమలు చేస్తుందని,అలాగే మార్కెట్ నుండి కొనుగోలు చేసే ఆహార పదార్ధాలను కూడా సేంద్రియ విధానంలో ఉత్పత్తి చేసినవి మాత్రమే కొనుగోలు చేస్తామన్నారు.దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని విద్యాసంస్ధలపై అధ్యయనం చేసేందుకు రిటైర్డ్ ఐ.ఏ.యస్.అధికారి ఉమామహేశ్వరరావు,రిటైర్డ్ డి.ఇ.వో.దశపతి రావు, సామాజిక సేవకుడు హేమానాయుడులతో కూడిన త్రిసభ్య కమిటీని నియమించామని మంత్రి తెలిపారు.

## హిందూ ఆయలయాలకేనా దేవాదాయ చట్టం..?

ఇతరమత సంస్థలకు ఎందుకు వర్తించదు? పుణ్యక్షేత్రాలంటే పర్యాటక ప్రాంతాలు కాదు. భారత దేశంలో దేవాదాయచట్టాన్ని హిందూదేవా లయాలకే వర్తింపచేస్తున్నారని,ఇతర మత సంస్థలకు ఎందుకు వర్తింపచేయడం లేదని విరాట్ హిందుస్థాన్ సంఘ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్య స్వామి ధ్వజ మెత్తారు.విశాఖ నగరంలో" సేవ్ టెంపుల్" పేరిట గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబరు 10వతేదీన నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. హిందూ దేవాలయాలను దేవాదాయ చట్టం పరిధిలో బంధించి, వాటి ఆస్తులు, సంప్రదాయాలపై పెత్తనం చలాయిస్తున్నారని,ఇదేతీరు మైనార్టీ మతాల పట్ల ఎందుకు చూపట్లేదని ప్రశ్నించారు. దేవాదాయ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేయాలని,లేని పక్షంలో హిందూ దేవాలయాలతోపాటు ముస్లీం, క్రిష్టియన్ సంస్థలకు సైతం వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ సాంప్రదాయం భారతీయ సంస్కృతిని ప్రాశ్యాత్య సంస్కృతి మింగేస్తుందని, తక్షణమే మేలుకొని ఈవిష సంస్కృతిని నిలువరించకపోతే హిందుత్వం భవిష్యత్తు ప్రశ్నార్ధకమవుతుందని ఆందోళన వ్యక్త చేశారు.చరిత్రలో దాడులు చేసి ఆక్రమించుకున్న దేవాలయాలను తిరిగి హిందూ సంస్థలకు అప్పగిం చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీశారదాపీఠాధిపతి స్వరూపా నందేంద్ర సరస్వతి మాట్లాడుతూ రాజకీయ నిరుద్యోగులకు పునరా వాస కేంద్రాలుగా దేవస్థానాలను మార్చేస్తున్నారని విమర్శించారు. దేవస్థానా బలను, దేవాలయ నిర్వహణ బాధ్యతలను ప్రజలు లేదా ట్రస్టులకు అప్పగిం చాలని డిమాండ్‌చేశారు.గోవధను నిషేధించాలని, గో పరిరక్షణ బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలని సూచించారు. సుభీష్‌రాం భట్ల మాట్లాడుతూ అన్యమత సంస్థల పట్ల రాజకీయపార్టీలు ఎనలేని ప్రేమను చూపుతూ హిందూ ధార్మిక సంస్థలు,హిందూమత ప్రచారకు లను చులకనగా చూస్తున్నాయని ఆరోపించారు.

# శ్రద్ధాంజలి



శ్రీమతి తంగిరాల సుబ్బ లలితమ్మ
మరణం: 12-10-2015

మా మాతృమూర్తి,మార్గదర్శకురాలు,మమ్ములను ఉన్న[redacted]
ఎదుగేందుకు అహర్నిశలు తపించిన మా జన[redacted]
మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మానవతామూర్తి,
గంగా భగీరధ సమానురాలు

**శ్రీమతి తంగిరాల సుబ్బలలితమ్మ**
**B.A.,M.S.,(Homieo)**
**W/O కీ॥శే॥ తంగిరాల లలితానంద స్వరూప్**
**M.A.,M,Ed., Retd. Principal,**

అక్టోబరు 12వతేది రాత్రి 12.45ని॥లకు
స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
మా తల్లిగారి పవిత్ర ఆత్మకు
శాంతిచేకూరాలని, వారికి
ఉత్తమగతులు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ . . .

**శోకతప్త హృదయాలతో . . .**

**కుమారులు :**

తంగిరాల నాగ జగన్నాథ్,**M.Sc.,Med.,**
జాతీయ అవార్డు గ్రహీత
స్కూల్ అసిస్టెంట్,జడ్.పి.బాయిస్,మార్కాపురం

తంగిరాల శేషశైన ఆనందకిషోర్,**M.Sc.,Med.,**
లెక్చరర్,ప్రభుత్వ కళాశాల,దగదర్తి,నెల్లూరుజిల్లా

**కోడళ్ళు :**

శ్రీమతి కె.శర్వాణి,**M.A.,Med.,**
ప్రధానోపాధ్యాయిని: జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల
మార్కాపురం

శ్రీమతి టి.వసంతలక్ష్మి

**కుమార్తెలు :**

శ్రీమతి ఈమని హిమబాల,
పి.జి.టి.జవహర్ నవోదయ విద్యాలయం,కడప.

**అల్లుళ్ళు :**

శ్రీ ఈమని శ్రీనివాస్
పి.జి.టి.జవహర్ నవోదయ విద్యాలయం,కడప.

**మనుమలు :**

డా॥తంగిరాల యశ్వంత్,**M.B.B.S.,**
ఆల్ ఇండియా మెడికల్ సైన్స్స్,న్యూఢిల్లీ.
తంగిరాల ఇంద్రనీల్,ఫార్మా-డి,


**మనుమరాళ్ళు : భర్త :**

డా॥యం.వైష్ణవి, B.D.S.,డా॥యం.చైతన్య M.B.B.S.,M.D.,
స్మయిల్ హాస్పటల్స్,. మణిపాల్ హాస్పటల్,బెంగళూరు
బి.బ్రహ్మణి,యం.టెక్ బి.అశోక్,యం.టెక్,లండన్.
కుందుర్తి మృదుల,యం.ఫార్మశి,
డా॥శ్రీధాత్రి,B.D.S.,,బెంగళూరు.

# దేహమే దేవాలయం ఎలా?

| మట్టితో కట్టిన దేవాలయం | ఆత్మతో కూడిన శరీరమనే దేవాలయం |
|---|---|
| -గుడిగోపురం ఎత్తుగా కనిపిస్తుంది. | మానవుని తల ఉన్నతంగా ఎత్తుగా పైన ఉంటుంది. |
| -గుడిపైన బొమ్మలు చెక్కి ఉంటారు. | లోపల మానసికంగా భద్రపరిచిన చిత్రాలుంటాయని తెలియజేస్తుంది. |
| -బూతు బొమ్మలు చెక్కి ఉంటాయి. | మనస్సులో కదిలే దుష్ట సంకల్పాలను విడిచి ముందుకు వెళ్ళాలని సూచించటం జరుగుతుంది. |
| -బొమ్మల్ని విస్మరించి లోనికి వెళ్ళాలి. | మానసిక సంకల్పాలను అధిగమించి కామాంధులే ప్రధానం కాదని, వాటిని విడిచి అంతర్ముఖం కావాలని గ్రహించటం జరుగుతుంది. |
| -బలిపలీఠం వద్ద సాష్టాంగ నమస్కారం చేయాలి. | అంతర్ముఖులైన ఆత్మజ్ఞాని అహంకారాన్ని బలి ఇచ్చి ఆత్మకు సంపూర్ణ శరణాగతుడు అవటం జరుగుతుంది. |
| -ధ్వజస్తంభాన్ని, దాని మీద ఉన్న పతాకాన్ని పెడ్తారు. | ఆత్మ అనే హృదయ మందిరంలో ప్రవేసించే హక్కును గ్రహిస్తాడు. ఆ ద్వారం ఒక్కరికి ప్రవేశాన్ని ఇస్తుంది. అది శరీరానికి ప్రవేశాన్ని ఇవ్వదు. అంత:కరణ చతుష్టయం లయించినవాడు ఆత్మకు భగవన్మందిరంలో ప్రవేశం లభిస్తుంది. |
| -వాహనమూర్తిని దర్శించడం. | సాధకుడు ప్రాపంచిక విషయాలను విడిచిపెట్టి వాహనమూర్తి వలె ఆత్మ అనే భగవంతుని మోయాలని తెలుసుకుంటాడు. |
| -గర్భాలయంలో ప్రవేశం అంతా చీకటి మయంగా ఉంటుంది. | హృదయ గుహ చెంత అవిద్య ఆవరించి అంతా చీకటిమయంగా ఉంటుంది. |
| -కొంతసేపు నిలబడితే ప్రతిమ బాగా కనిపిస్తుంది. | కొంతకాలం అక్కడే వేచి ఉండగా సాధన కొనసాగుతుంది. అజ్ఞానపు తెర తొలగుతుంది. |
| -గంటలు మ్రోగుతాయి. | అనహద (అనాహత ఓం) శబ్దమనే గంటానాదం వినబడుతుంది. |
| -నీరాజనం ఇవ్వబడుతుంది. | జ్ఞానప్రకాశమనే నీరాజనం ప్రకాశిస్తుంది. |
| -సాకారమైన దైవ దర్శనం జరుగుతుంది. | ప్రకాశవంతమైన వెలుగులో ఆత్మదర్శనం జరగుతుంది. |
| -చేతులు జోడించి హృదయ స్థానం చెంత. | జీవుడు బ్రహ్మ ఐక్యమై జీవాత్మగా అనగా ఆత్మ బ్రహ్మగా నిలుస్తాడు. |
| -కన్నులకు భగవంతుని దర్శనం తప్ప మరొక దృశ్యం కనిపించదు. | ఆత్మ అనే భగవంతునిని తప్ప అన్యవస్తు దర్శనం అవాంచనీయమని తెలుస్తుంది. ద్రుగీంద్రియ (కళ్ళు) నిగ్రహం జరుగుతుంది. |
| -మంత్రాలు ఘంటానాదాలు వినిపిస్తాయి. | భగవత్సంబంధమైన విషయాన్నే ఆలకించాలి అనే భావన స్ఫురిస్తుంది. శ్రోతేంద్రియ (చెవులు) విగ్రహం జరుగుతుంది. |
| -పువ్వులు సుగంధాలు విరజిమ్మే వాసనలు ఆవరిస్తాయి. | లోపల చోటుచేసుకున్న సమస్తమైన పూర్వవాసనలను భగవంతుని పాదాల చెంత సమర్పించాలని అంతరార్థం స్పురిస్తుంది. జ్ఞానేంద్రియ (ముక్కు) నిగ్రహం జరుగుంది. |
| -తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తాడు. | ఆత్మ ప్రసాదాన్ని స్వీకరించడం ద్వారా ప్రసాద బుద్ధిని ఏర్పరచుకుంటాడు. రసనేంద్రియ (నాలుక) నిగ్రహం జరుగుతుంది. |
| -చందన భస్మాదులు పూసుకోవటం చెవిలో పూలు పెట్టుకోవటం జరుగుతుంది. | ఆత్మ స్పర్శ ద్వారా భగవద్భక్తిని హృదయంలో నింపుకోవటం జరుగుతుంది.త్వగింద్రియ చర్మం నిగ్రహం జరుగుతుంది. |
| -బయటకు వచ్చిన తర్వాత ఒకచోట కూర్చొని, కళ్ళు మూసుకొని ధ్యాన నిమగ్నుడై ప్రశాంత చిత్తంతో లేచి వస్తాడు. | ఆత్మ దర్శనం తర్వాత ఆత్మ స్థితుడై ఆత్మానందం అనుభవిస్తూ అంతర్ముఖుడై ఉండాలనే అంతరర్థాన్ని గ్రహిస్తాడు. ఏ కార్యాలు ఆచరిస్తున్నా బ్రహ్మ భావంతో సాక్షిమాత్రంగా జీవించటం అలవరచుకుంటాడు. |

# శబరి మల సన్నిధికి 10 మార్గములు



**1. కొట్టయం నుండి పంబకు - 122 కి.మీ. (బస్సురూటు). మార్గము** :- పుదువళ్ళి - కరుక్క చ్చాల్ - మణీమాల - రాన్ని - వడశేరిక్కర - చాలక్కాయం - పంబ.

**2.కొట్టయం నుండి ఎరిమేలికి - 52 కి.మీ (బస్సురూటు) మార్గము:-** పుదువళ్ళి - కరుక్క చ్చాల్ - మణిమాల - ఎరిమేలి

**3.ఎరిమేలి నుండి పంబకు - 86 కి.మీ (బస్సురూటు) మార్గము:** రాన్ని - నడశేలక్కర్ - చలక్కాయ - పంబ.

**4.ఎరిమేలి నుండి పంబకు - 68 కి.మీ (కాలినడక), మార్గము:-** కాళైకట్టి అళుదా - ఇంజిప్పారకోట - పుదుశ్శేరిమల - ముక్కులి - కరివలాంతోడు - కరిమల ఏట్రం - ఇరక్కం - పెరియానవట్టం - పంబ (వనమార్గం).

**5.పునలూరు నుండి పంబకు - 102 కి.మీ (బస్సురూటు) మార్గము** :- కోన్ని - కుంబుళ - వడశేరిక్కర - చాలక్కాయం - పంబ.

**6.**వండిపెరియార్ నుండి శబరిమలకు - 8+9వ 17 కి.మీ వండి పెరియారు నుండి మౌంటు ఎస్టేటు వరకు - 8 కి.మీ కారు లేక జీపు మార్గము. మౌంటు ఎస్టేటు నుండి శబరిమలకి - 9 కి.మీ కాలి నడక మిక్కిలి నిటారైన కొండ ఎక్కే మార్గము.

**7.**వండిపెరియార్ నుండి శబరిమలకు - 15+10+4వ 29 కి.మీ., వండిపెరియార్ నుండి కోయిక్కాణమునకు - 15 కి.మీ బస్సు రూటు. కోయిక్కాణము నుండి ఉప్పుపార వరకు - 10 కి.మీ జీపు రోడ్డు, ఉప్పుపార నుండి శబరిమలకు 4 కి.మీ దట్టమైన నిలువెత్తు గడ్డి పెరిగియున్న పుల్‌మేడు అనబడు గుట్ట ఎక్కి పాండితావళం దారిన కాలినడకగా శబరిమల.

**8.చెంగన్నూరు నుండి పంబకు - 96 కి.మీ (బస్సురూటు) మార్గము** :- ఆరన్ముళ - పతనం తిట్ట - వడశేరిక్కర - లాహరబ్బర్ ఎస్టేట్ - ప్లాపళ్లి - నిలక్కల్ - చాలక్కాయం - పంబ.

**9.మధుర నుండి పంబకు - 130 కి.మీ (బస్సురూటు), మార్గము:** - పునలూర్ - కొడుమన్ - కోని - రాన్ని - మైయిలప్పార - వడశేరిక్కర్ - లాహ - ప్లాపళ్లి - నిలక్కల్ - చాలక్కాయం - పంబ.

**10.పంబ నుండి శబరిమలకు - 6 కి.మీ (కాలినడక) మార్గము:-** నీలిమల - అప్పాచిమేడు - శబరి పీఠము - శరంగుత్తి - సన్నిధానం.

ఆలయము తెరచి యుందు మండల, మకర, విషు దినము లలో తిరువనంతపురం, చంగన్నూరు, పతనంతిట్ట, కొట్టయం, యర్నా కుళం మున్నగు స్థలముల నుండి పంబకు తరచు కెఎస్ ఆర్‌టిసి బస్సులు గలవు. ఈ ప్రదేశములలో యాత్రిక సౌకర్యార్థం కార్లు, జీపులు, వ్యాన్‌లు, మినిబస్సులు కిరాయికి లభించును.

**-దోర్భాల కాశీనాథ్‌శర్మ, హైదరాబాద్.**



## వార్తలు

అనంతపురంజిల్లా యస్.పి. రాజశేఖరబాబు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## భైరవకోన బ్రాహ్మణ అన్న సత్ర నూతన భవనానికి శంకుస్థాపన

ప్రకాశంజిల్లా సి.యస్.పురం మండలంలోని కొత్తపల్లి గ్రామం, అంబవరంలోగల శ్రీదుర్గాభైరవ సత్రం నూతన భవన శంకు స్థాపన కార్యక్రమం అక్టోబరు 26వతేదీన జరిగింది. అనంత పురంజిల్లా పోలీసు సూపరిండెంటు యస్.వి.రాజశేఖర బాబు, ఐ.పి.యస్.ఈ శంకుస్థాపన గావించారు.వాస్తవంగా ఈ కార్యక్రమమునకు తెలుగురాష్ట్రాల ఎన్నికల కమీషనర్ భన్‌వర్ లాల్ హాజరుకావలసి వుంది. అనివార్యకారణాల వల్ల ఆయన హాజరుకాలేదు. కనిగిరి శాసన సభ్యులు కదిరి బాబురావు,మాజీ సర్పంచ్ మరియు మాజీ దేవస్థాన మాజీ ఛైర్మన్ యం.వి. నరసరాజు హాజరుకాగా, ఈ కార్యక్రమాలను సత్ర అధ్యక్షులు వి.యస్.వి.సుబ్బారావు,కార్యదర్శి యస్.వి.యస్.ప్రసాద్, కోశాధికారి వి.వేణుగోపాలరావులు అతిధులను సత్కరించారు. అ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణసంఘ నాయకులు బొల్లాపల్లి వెంకటసుబ్బారావు,చీమలమర్రి వెంకటసుబ్బారావు హాజర య్యారు.

**రామతీర్థంఅన్నదానసత్ర అదనపు గదులనిర్మాణానికి శంకుస్థాపన**

ప్రకాశంజిల్లా చీమకుర్తి మండలం రామతీర్థంలోని శ్రీమోక్షరామ లింగేశ్వరబ్రాహ్మణ అన్నదాన సత్ర సమాజం ఆధ్వర్యంలో అక్టోబరు 25వతేదీన స్వర్గీయ గూడా వెంకటేశ్వర్లుగారి కుమా రులు గూడా రామ్మోహన్,విజయలక్ష్మి దంపతులచే సత్ర అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ భవన సముదాయానికి రూ.12లక్షలు కాగలదని అంచనా.ఈ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణసంఘ నాయకులు బొల్లాపల్లి వెంకటసుబ్బారావు,చీమలమర్రి వెంకటసుబ్బారావు హాజర య్యారు.

## ఒంగోలులో బ్రాహ్మణ సమితి ఆధ్వర్యంలో కార్తీకమాస కార్యక్రమాలు

ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి కార్తీకమాస సందర్భంగా మాసం మొత్తం శ్రీభవానీ సమేత పశుపతీశ్వరస్వామి ఆలయంలో 12-11-2015 నుండి 11-12- 2045 ,వరకు **అభిషేకాలు** నిత్యం జరుగునని,29-11-2015వతేదీన ఫ్యాన్సీమర్చట్స్ అసోసియేషన్ హాలులో **"బ్రాహ్మణ సంతర్పణ"**జరుగునని నిర్వా హకులు బొల్లాపల్లి వెంకటసుబ్బారావు,పరమాత్ముని రామచంద్ర మూర్తి,కస్తూరి రామకృష్ణమూర్తి ప్రకటనలో తెలిపారు. (చీమల మర్రి)



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

**ప్రశ్న: రాత్రిభోజనం చేయు విషయములో అనేక రకాలైన సిద్ధాంతాలు వున్నాయి.ఇంతకీ రాత్రి భోజనం నిషేధమా? గ్రాహ్యమా?**

**జవాబు:** వేదవిహితమైన కర్మలను పూర్తిగా నమ్మాలి.భోజనం చేయునపుడు పరిషేచన చేయు విషయములో పగలు **"సత్యం త్వర్తేన పరిషించామి"** అని, రాత్రి **"ఋతంత్వా సత్యేన పరిషించామి"**అని తెలియజేశారు.కావున రాత్రి భోజనం నిషేధం కాదు.అయితే ఆహారం ఎటువంటిది తీసుకోవాలంటే వైద్యసలహాల ప్రకారంగానూ మరియు యోగాభ్యాస విధానాల ద్వారా మనం శరీరస్థితిని గమనించి తీసుకోవాలి. ఈ విషయంలో యోగ భాస్యమునకు ఆయుర్వేదమునకు విభేదములు లేవు.ఎటొచ్చీ మన శరీరం దాని ప్రవృత్తీ ఆధారంగానే పొందే సలహాలలో మార్పులున్నవి.

**ప్రశ్న : తండ్రీ కొడుకులు ఏ ఏ అంతస్తులో వుండాలి?**

**జవాబు:** గ్రౌండ్‌ఫ్లోర్‌కు **"ప్రధాన గృహము"** అని పేరు. పై అంతస్తులకు ఉపగృహము అని పేరు. ప్రధాన గృహం అయిన గ్రౌండ్‌ఫ్లోర్ లేనిదే అంతస్తులు రావుగదా! అలాగే కుటుంబంలో తండ్రి లేనిదే పిల్లలు రారుకదా? అందుచేత కుటుంబమునకు ప్రధానమైన తండ్రి-ప్రధాన గృహమును (గ్రౌండ్‌ఫ్లోర్) అనుభవించాలి.పిల్లలు ఉపగృహములైన పై అంతస్థులను అనుభవించాలి.

**ప్రశ్న: బ్రాహ్మణులందరూ వేదం చదవలేరు కదా? వారికి అదేమైనా దోషమా?**

**జవాబు:** పురాణాలలో వేదము చదవకుండా శాస్త్రం చదవవలదు అని ధర్మం నిర్ణయించి చెప్పబడి యున్నది.అయితే అందరికీ వేదం చదివే అవకాశం రాకపోవచ్చు. వేదం చదువకుండా ఇతర విద్యలకు ఆకర్షితులైన **బ్రాహ్మణులకు అందరికీ ఆదోషం పోవడానికై నిత్యం సహస్ర గాయత్రీ జపం చేయమని పురాణాలలో చెప్పబడినది.** వేద మాత గాయత్రీఅనుగ్రహం లభిస్తే,వేదం నేర్చుకోని దోషం పోతుంది.

**ప్రశ్న: బ్రహ్మకపాలంలో పిండం వేస్తే ఆతర్వాత ఆబ్దీకములు పెట్టనవసరం లేదా?**

**జవాబు:** బ్రహ్మ కపాలంలో పిండం వేయడం ద్వారా మనకు తెలియకుండా ఎగవేసిన పితృకర్మల దోషం పోతుంది. ప్రతి మానవుడు స్పృహలో వుండగా పితృకర్మలను వదల కూడదు. బ్రహ్మకపాలంలో పిండం వేసిననూ,వేయకున్ననూ చివరి శ్వాస వున్నంత వరకూ ప్రతి మనిషీ పితృదేవతలకు ఆబ్దీకము పెట్టవలసినదే.

**ప్రశ్న: ఉపనయనమునకు 2016లో మంచి ముహూర్తములు లేవట నిజమేనా?**

**జవాబు:** **"గర్భాష్టమేషు బ్రాహ్మణమునయీత"** అనగా గర్భములో వున్న 9నెలలతో కూడి 8వ సంవత్సరం ఉపనయన కాలం విధింపబడినది. అయితే అనివార్యకారణాలవలన 8వ సంవత్సరంలో చేయలేకపోతే **"ఆషోడశాత్ బ్రాహ్మణస్య సావిత్రీ నాతివర్తతే"**అని 16వ సంవత్సరం దాటితే **అకాలం** ప్రారంభమవుతుందని చెప్పబడినది. అందువలన అకాలం వస్తుంది అనుకుంటే 2016లో గ్రహబలం లేని ముహూర్తమయినా వాడుకుని ఉపనయనం చేయడం ముఖ్యలక్షణం. అలాకాని యెడల 16వ సంవత్సరం రావడానికి బాగా వ్యవధి వుంటే పై సంవత్సరం ముహూర్తాలు సరిగా లేవు కాబట్టి ఆగుదామనుకుంటే ఆగవచ్చు. గ్రహబలం కంటే కాలం ప్రాధాన్యం.అందువలన గర్భాష్టమం నడిచేవారి విషయంలో కూడా గ్రహబలం సంబంధం లేదు. భారతీయ సంస్కృతి సంప్రదాయం అంతా కాలమునకు ప్రాముఖ్యము ఇచ్చి నిర్మించబడినవి.

**ప్రశ్న: రింగ్‌టోన్స్‌గా మంత్రాలు,శ్లోకాలు వుండవచ్చా?**

**జవాబు:** ఏదేని శ్లోకం లేదా మంత్రం పూర్తిగా వుంటే దానియొక్క అర్థం విలువ వుంటాయి. మనం సెల్ ఫోన్‌లో మంత్రం లేదా శ్లోకం పూర్తిగా రికార్డు చేసినా కానీ,మనకు ఫోన్ వచ్చినపుడు మొత్తం శ్లోకం పూర్తిఅయ్యేదాకా వుండక మధ్యలోనే ఫోన్ తీస్తాం. అలాంటప్పుడు అసంపూర్తి మంత్రానికో,శ్లోకానికో అర్థం వుండదు. పైగా ఆ శ్లోకాలు పూర్తి కాకుండా అడ్డుపడిన దోషం కూడా వుంటుంది. కాలర్ ట్యూన్స్ స్థితి కూడా ఇంతే.

**ప్రశ్న: ఆదిత్యహృదయాన్ని సాయంకాలం కూడా చదవవచ్చునా?**

**జవాబు:** చదవడం వలన పారాయణ ఫలితం లభించదు.ఆదిత్య హృదయం,సూర్యాష్టకం,ఆదిత్య కవచం వంటి సూర్యప్రార్థనలను ఉదయం పూటనే చదవాలి. పారాయణం అపరాహ్ణానికి ముందుగానే ముగించాలి.సూర్యోదయం వేళలలో పారాయణం చేయడం మరీ శ్రేష్ఠం. సాయం కాలం వేళ సూర్యాస్తమయ వేళలలో సూర్య ప్రార్థనలు చేయరాదు.

**ప్రశ్న: ఒకే ఇంటిలో ముగ్గురు బ్రహ్మచారులు వుండవచ్చా?కేవలం ఉపనయనం చేసి,వివాహం చేయకుండా వుండవచ్చా?**

**జవాబు:** ఒక తండ్రికి చెందిన సంతతి ముగ్గురికీ కేవలం ఉపనయనం చేసి,వివాహం చేయకుండా బ్రహ్మచారులుగా వుండవచ్చు. ఉపనయనం అనేది సంస్కారం.ఈ సంస్కారమునకు కాలమే ప్రధానము.కాలతిక్రమముతో కూడిన సంస్కార దోషమే. ఉపనయన కాలము రాగానే,ముగ్గురికీ కూడా ఉపనయనం చేయడమే శాస్త్రం. ముగ్గురు బ్రహ్మచారులనే నియమం వేరే వేరే ఇంటికి సంబంధించిన వారు కలిసి ఒకచోట ఇంట ముగ్గురుగా వుండకూడదు. భారతీయ సంస్కృతికి కాలమే ప్రధానం.

*మిగతా వచ్చే సంచికలో . . .*

**మంచి మాట,ప్రశాంత చిత్తం,మంచి చేతలకు మించిన ఆభరణం లేదు.**

## ఆరోగ్య యజ్ఞం

## మీ బ్లడ్‌గ్రూప్ తెలుసుకోండి – మీ ప్రవర్తన చూసుకోండి!

**ఏ.పాజిటివ్:–** మీలో ప్రవహించేది ఈ గ్రూపు రక్తమా! అయితే మీరు మంచి లీడర్‌షిప్ క్వాలిటీ కలవారు.అందరినీ ఇట్టే తమవైపు త్రిప్పుకో గలరు. అలాగని వచ్చే ఎన్నికల్లో ఏదో నియోజకవర్గం నుండి యం. యల్.ఏ.గా పోటీ చేయడానికి ప్లాన్ వేసుకోవాలా? అని మమ్మల్ని అడక్కండి.

**ఏ.నెగటివ్:–**మీది ఈబ్లడ్‌గ్రూప్ అయితే కొండల్ని పిండిచేసేంత కష్టపడే తత్వం కలవారు మీరు. కష్టాన్నే నమ్ముకునే నేచర్ మీ సొంతం.

**బి.పాజిటివ్:–** ఈ వర్గంవాళ్ళయితే త్యాగం చేయడంలో ముందుం టారు. త్యాగానికి బ్రాండ్ అంబాసిడర్‌లా,శిబి చక్రవర్తికి జిరాక్స్ కాఫీలా వుంటుంది వీరి స్వభావం.

**బి.నెగటివ్:–** మీ బ్లడ్ గ్రూప్ ఇది యైతే మీలో నెగటివివ్ ఆలోచనలు ఎక్కువ.స్వార్థం వుంటుంది.కోపం కాస్త ఎక్కువగా వుంటుంది.వాటిని నివారించడం ఎంతైనా అవసరం.

**ఓ.పాజిటివ్:–** వీరు ఐన్‌స్టీన్‌కు వారసులవంటివారు.వీరి మెదడు శంకర్ రోబోకంటే యమ ఫాస్ట్.వీరిని అర్థం చేసుకోవడం ఆషామాషి కాదు.

**ఓ.నెగటివ్:–** ఉలకరు,పలకరు అంటారే ఆటైపు రక్తవర్గం వారు. రిజర్వుడ్‌గా ఉంటారు.కవిత్వాలు వ్రాసుకుంటూ, బాత్‌రూంలో పాటలు పాడుకుంటూ, తమలో తాము గొణుక్కునే రకం వీరు.

**ఏబి. పాజిటివ్:–** ఇతరులకు సహాయం చేయబడును అనే బోర్డు మెడలో వుండదు కానీ, అంతకంటే ఎక్కువగానే సహాయం చేస్తారు ప్రక్కవాళ్ళకు.సహాయం చేయడం కోసం పోటీపడే తత్వం వీరిది.

**ఏబి.నెగటివ్:–** మూడు చేపల కథలో ప్రాప్తకాలజ్ఞుడి టైపు.సందర్భా నికి తగినట్లు వ్యవహరిస్తారు.లాభంలేనిది గడ్డిపోచను కూడా ప్రక్కన పెట్టరు. ఈటైపు బ్లడ్ గ్రూపు వారు.

***గమనిక:***- కేవలం ఇది కొంతమందిని పరిగణతీసుకుని చేసిన రీసెర్చి మాత్రమే.గమనించగలరు.అందరిస్వభావాలు అచ్చు గుద్దినట్లు ఇలాగే ఉండాలనే రూలు ఏమీ లేదు.కానీ మెజార్టీ ప్రజలు ఇలా వుండవచ్చు. మీ రక్తం గ్రూపు గురించి తెలుసా? అయితే జాగ్రత్త::నీది **ఏబి.బ్లడ్ గ్రూప్ అయితే డిమోన్షియాతో జాగ్రత్తపడాలని పరిశోధకులు హెచ్చరి స్తున్నారు.** డిమోన్షియా వార్థక్యంలో వచ్చే జబ్బుల్లో ఒకటి.దీన్ని చిత్తచా పల్యంగాను పరిగణిస్తారు.కానీ వెర్మోంట్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు డిమోన్షియాకు వ్యక్తుల బ్లడ్ గ్రూపుకు సంబంధం ఉం టుందని చెబుతున్నారు. దీనిపై నిర్వహించిన అధ్యయనంలో మిగిలిన బ్లడ్ గ్రూపుల కంటే ఏబి.గ్రూప్ వ్యక్తుల్లో వయసు పైబడే కొద్దీ ఈ వ్యాధి లక్షణాలు తలెత్తడానికి ఎక్కువ అవకాశాలు వున్నాయని తేలింది. **ప్రపంచ జనాభాలో 4శాతం,ఏ.బి.గ్రూప్ వ్యక్తులేకాగా,వారిలో 82 శాతం వృద్ధ్యాప్యంలో డిమోన్షియాకు గురి అయ్యే అవకాశాలు వున్నా యని అధ్యయన కర్త మేరికుష్మన్ తెలిపారు. ఈ అధ్యయనంలో భాగంగా 587 మందిని పరిశీలించగా 495మందిలో ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి.దీనితో బ్లడ్ గ్రూపుకు ఈ యెదడు సంబంధ వ్యాధికి సంబంధం వుంటుందని విషయం వెల్లడైందని కుష్మన్ పేర్కొ న్నారు. కాగా,పరిశోధకులు మరో విషయం కూడా గుర్తించారు.రక్తం గడ్డకట్టేందుకు తోడ్పడే VIII ప్రొటీన్ స్థాయిలో ఎక్కువైనా గానీ డిమోన్షి యా ముప్పు వుంటుందని తెలిపారు.**

## మహిళల కోసం

**స్త్రీలు వేదములు,మంత్రాలు,పురాణాలు నేర్చుకోవచ్చా?**

**పురుషులకు మాత్రమే అర్హత మాత్రమే ఉన్నదా?**



శ్రీశ్రీశ్రీ శంకర భగవత్పాదులవారు మండల మిశ్రుడు అనే గొప్ప భాగవతునితో వేద విజ్ఞాన పోటీ చర్చ జరిపినపుడు,వారిరువురికి మధ్య న్యాయ నిర్ణేతగా(రిఫరీ) వున్నది స్త్రీ మూర్తి–మండలమిశ్రుని భార్య.ఇద్దరు పండి తుల మధ్య పోటీ వాదన జరిపినపుడు వారి మధ్య న్యాయనిర్ణేతగా వుండేవారు ఏ స్థాయి వారు వుంటారు.

బృహదారుణ్య ఉపనిషత్తులోనే – జనక మహారాజుగారి విద్వత్ సభలలోని చర్చలలో **"గర్గి"** వంటి స్త్రీలు పాల్గొన్నారని స్త్రీలు కూడా బ్రహ్మవాదులై బ్రహ్మతత్వం గురించి చర్చించ గలిగేవారని తెలుస్తుంది.

ఈ ఉపనిషత్‌లోనే యాజ్ఞవల్క్యునికి ఇద్దరు భార్యలు వున్నట్లు,అందులో ఒక ఆమె కాత్యాయిని అని ఆమె సాధారణ స్త్రీకాగా,రెండవ భార్య మైత్రేయి అని ఆమె తత్వజ్ఞురాలని బ్రహ్మ వాదిలో వున్నది. యాజ్ఞవల్క్యునికి ద్వారా మైత్రేయికి చేసిన ఉప దేశ ముల గురించి **"మధుకాండలోను","మునికాండలోను"** రెండు చోట్ల వున్నది. కనుక ఉపనిషత్తులలో స్త్రీలను ఏవిధము గాను తక్కువ చూడలేదు. వారిపై ఎటువంటి నిషేధములు లేవు. వారు కూడా వేద విజ్ఞాన సంపన్నులు అగుటకు అర్హులే.

## ధుని ప్రదక్షిణంఎలా చేయాలి?

పీచు తియ్యని కొబ్బరికాయ (ఎండుది)పైన చారెడంత ఆవునెయ్యి రాచి, గుప్పెడు నవధాన్యాలు ఆనెయ్యిపైన అద్ది, అయిదు మంచి అగరువత్తులు,ముద్దకర్పూరం, పిడికెడు సాంబ్రాణిని కూడా చేర్చి దోసిలి(పళ్ళెము)లో పట్టుకుని, ధుని చూట్టూ **"ఓం కర్మధ్వంసినే నమ:"**అని చదువుకుంటూ 11ప్రదక్షిణలు చేసి, ధుని ముందు మోకాళ్ళపై కూర్చుని,తలవంచి **"ఓం అకర్మానేక కర్మ సుకర్మిణే నమ:"** అని చెప్పి వెళ్ళి ధునిలో వేయవలెను.

(ఎలాంటి దోషము లైనా తొలగి అంతా శుభమగును)

## ఏవయసుకు ఎంత నిద్ర అవసరం

| | | |
|---|---|---|
| 0-3నెలలు | - | 14-17 గంటలు. |
| 4-11నెలలు | - | 12-15 గంటలు. |
| 1-2 సంIIలు | - | 11-14 గంటలు. |
| 3-5 సంIIలు | - | 10-13 గంటలు. |
| 6-13 సంIIలు | - | 9-11 గంటలు. |
| 14-17 సంIIలు | - | 8-10 గంటలు. |
| 18-25 సంIIలు | - | 7-9 గంటలు. |
| 26-64 సంIIలు | - | 7-9 గంటలు. |
| 65సంIIలపైన | - | 7-8 గంటలు. |

మాటకు మాట ప్రతీకారం కాదు,మౌనమే దానికి సమాధానం.

ఆంధ్రప్రదేశ్

# 33వేల 738 ఉద్యోగాలు:

**భర్తీకి రాష్ట్రప్రభుత్వం ఒకేసారి అనుమతి - ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్: రాష్ట్రంలో ఖాళీగావున్న 33,738 పోస్టుల భర్తీకి ఒకేసారి అనుమతి నిచ్చింది ఆంధ్రప్రదేశ్ సర్కారు.రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్,రాష్ట్రస్థాయి పోలీస్ నియామకాల మండలి,జిల్లాస్థాయి ఎంపిక కమిటీలు (డి.యస్.సి) వీటిని చేపడతాయి.అనుమతించిన వాటిలో 34శాఖల్లోని గ్రూప్-1,గ్రూప్-2,గ్రూప్-4పోస్టులతో పాటు ఇతర గెజిటెడ్,నాన్ గెజిటెడ్ సాంకేతిక వర్గీకరణలోని ఉద్యోగాలు వున్నాయి. నియామక సంస్థలు ఆయా శాఖల నుంచి అవసరమైన సమాచారం తెప్పించుకుని వాటికి అణుగుణంగా చర్యలు చేపడతాయి. రాష్ట్రంలోని 120లక్షల ఉద్యోగాలను భర్తీచేయాలని నిర్ణయించిన సర్కారు ఇప్పటికి 52వేల ఉద్యోగాలకు మాత్రం అర్హులను ఎంపిక చేయగలదు. భర్తీకి శాఖల వారీగా ఉత్తర్వుల ఇచ్చే విధానాన్ని ఇప్పటి వరకు అనుసరిస్తూ వచ్చింది. ఈ విధానంలో నియామకాల ప్రక్రియ నత్తనడకల్లో వున్నందు వల్ల ఇప్పుడు వివిధ శాఖలకు చెందిన 33,738 ఖాళీలను పొందు పరుస్తూ ఒకే సారి ఉత్తర్వులు ఇచ్చింది.

నియామక సంస్థల వారీగా భర్తీచేసే ఉద్యోగాలు:-

| | |
|---|---|
| ఏ.పి.పి.యస్.కమీషన్ | 11,250. |
| పోలీస్ నియామకాల మండలి | 11,623. |
| జిల్లా ఎంపికల సంఘాలు(డి.యస్.సి) | 10,865. |
| **మొత్తం** | **33,738.** |

**భర్తీకాగల ఉద్యోగాల సంఖ్య వివరాలు:-**

| | |
|---|---|
| ఆర్థిక శాఖలో సీనియర్ అకౌంటెంట్లు | 273. |
| లెక్చరర్లు | 617. |
| జూ॥లెక్చరర్లు | 4,523. |
| ఫిజికల్ డైరెక్టర్లు | 325. |
| సివిల్ అసిస్టెంట్ సర్జెన్‌లు | 575. |
| త్రాగునీటి శాఖలో జూ॥అసిస్టెంట్లు | 256. |
| ఎక్సైజ్ యస్.ఐలు | 314. |
| సాంఘీక సంక్షేమశాఖలో వార్డన్లు | 250. |
| ఏ.పి.యస్.సి. కానిస్టేబుల్స్ | 3,848. |
| ఏ.ఆర్.కానిస్టేబుల్స్ | 1,254. |
| సివిల్ కానిస్టేబుల్స్ | 4,661. |
| కమ్యునికేషన్ల కానిస్టేబుల్స్ | 748. |
| వ్యవసాయ విస్తరణ అధికారులు | 393. |
| యం.పి.హెచ్.ఏ,ఏ.యన్.యం. | 2,234. |
| సివిల్ అసిస్టెంట్ సర్జన్లు(డి.యస్.సి) | 1,140. |
| లాబ్‌టెక్నీషియన్లు గ్రేడ్-2 | 935. |
| ఫార్మాసిస్టులుగ్రేడ్-2 | 894. |
| స్టాఫ్ నర్స్ | 580. |

## విద్యా,ఉద్యోగ సమాచారం

**ALL JOB SITES**

**WWW.**
**careerbuilder.co.in**
**WWW.clickjobs.com**
**WWW.placementpoint.com**
WWW.careerpointplacement.com
WWW.glassdoor.co.in
WWW.indtherightjob.com
WWW.employmentguide.com
WWW.jobstreet.com
WWW.jobsdb.com
WWW.ae.timesjobs.com
WWW.naukrigulf.com
WWW.naukri.com
WWW.gulftalent.com
WWW.bayat.com
WWW.monster.com
WWW.velat.net
WWW.careesma.com
WWW.shine.com
WWW.fresherslive.com
WWW.jobsahead.com
WWW.babajobs.com
WWW.wisdom.com
WWW.inded.co.in
WWW.jobsindubai.com
WWW.jobswitch.in
WWW.jobs.oneindia.com
WWW.freshersworld.com
WWW.freejobalert.com
WWW.recruitmentnews.in
WWW.flrstnaukri.com
WWW.freshnaukri.com
WWW.mysarkarinaukri.com
WWW.freshindiajobs.com
WWW.freshersopenings.in
WWW.freshersrecruitment.in
WWW.chennaifresherjobs.com
WWW.govtjobs.alliniajobs.in
WWW.timesjobs.com
WWW.naukri.com
WWW.tngovernmentjobs.in
WWW.sarkariexam.co.in
WWW.govtjobs.net.in
WWW.indgovtjobs.in

# కాకభుశుండి పూర్వజన్మ వృత్తాంతము

శ్రీతులసీదాసకృత రామచరిత మానసంలోని కథ.

**చిన్నారుల పేజి**



నారద మహర్షి పంపగా గరుడ భగవానుడు మేఘనాధుని చేతిలో తనుకుతానే బంధింప బడిన శ్రీరాముడి బధములను తొలగించెను. శ్రీరాముని మాయావసుడైన గురుడుడు ఇలా ఆలోచించ సాగెను."**సర్వవ్యాపకుడు,నిర్వకారుడు,వాగాధిపతి,మాయాతీతుడు అయిన పరమేశ్వరుడు ఈ భూమిపై శ్రీరామునిగా అవతరించెనని విన్నాను.శ్రీరామ నామమును జపించినంత మాత్రముననే మానవులు భవబంధ విముక్తులు అగుదురని విన్నాను. కానీ,అట్టి మహిమాన్వితుడైన శ్రీరాముడు ఒక రాక్షసాధముని నాగపాశముచే బంధింపబడుటఏమి?**" ఇలా మాయా మొహితుడై వ్యాకుల చిత్తుడైన గరుడుడు బ్రహ్మర్షి అగు నారదుని కడకేగి,తన సందేహమును వ్యక్తపరిచి కాపాడమనిప్రార్ధించెను.నారదుడు గరుడుని సందేహ నివారణార్ధం సృష్టికర్త అయిన బ్రహ్మదేవుని కడకు పంపెను. తన వద్దకు గరుడినితో బ్రహ్మదేవుడు ఇలా అన్నాడు"**ఓ విహగేశ్వరా! పరమశివుడు శ్రీరాముని మహిమను బాగా ఎరగును. కావున నీవు ఆ శంకరునే శరణు వేడుము**".కుబేరుని కడకు వెళుతున్న మహదేవుని కలిసి గరుడుడు తన సందేహమును చెప్పెను."**ఓ పక్షీంద్రా! ఎంతోకాలం సజ్జనుల సేవను చేసిగాని,జ్ఞానమును పొందలేము. నిన్ను నిరంతర రామకథా ప్రసంగములు జరిగే దివ్యమైన నీలగిరిలోని పరమ భాగవతోత్తముడైన కాకభుశుండి ఆశ్రమమునకు పంపెదను**"అని పార్వతీనాథుడు ఆనతిచ్చెను.

వేయిమందిలో ఒక్కడే ధర్మపథమును సర్వకాల సర్వావస్థలయందు అనుసరించును.అట్టికోటి ధర్మాత్ములోక్కడు పేరాశకు లోనుగాక విరాగివలె వుండును. అట్టి కోటి విరాగులలో ఒక్కడు జ్ఞాని అగును. అలాంటి జ్ఞానులలో కోటికోక్కడే జీవన్ముక్తుడును.అట్టి వేయిమంది జీవన్ముక్తులలో అరుదుగా ఒక్కడు బ్రహ్మైక్యమును పొందును. అలా బ్రహ్మైక్యము పొందినవారిలో మిక్కిలి అరుదుగా సంపూర్ణముగా మాయా విముక్తుడై శ్రీరాముని భక్తితో లీనమైన ప్రాణివుండును.అట్టి దుర్లభమైన నిష్కల్మష రామభక్తి వున్న కాకభుశుండి కడకు గరుడుడు వచ్చెను. వచ్చిన గరుడుని తగినరీతిలో గౌరవించి కుశలమడిగి,సముచిత ఆసముపై కూర్చుండబెట్టి గరుడునికి సంక్షిప్త రామాయణం మొదలగు ఎన్నెన్నో అతి రహస్యములైన తత్త్వములను వివరించి,గరుడిని కోరికపై తన పూర్వజన్మ కథను ఇలా చెప్పాడు రామభక్తుడైన కాకభుశుండి–

"పూర్వము ఒకానొక కల్పములో కలియుగము ఆరంభమైనది. కలికాలము మిక్కిలి కలుషితమైనది.స్త్రీ,పురుషులందరు పాపకర్మ నిరతులై వేదవిరుద్ధముగా,మోహాధీనులై క్షణికమైన జీవితకాలం కలిగియు,కల్పాంతములు దాటే గర్వయు,డంభము,అహం కారములు కలిగియుండుపాషండులు తమ విపరీత బుద్ధులతో క్రొత్త కొత్త ఆచారాలను,సాంప్రదాయాలను కల్పించి,ప్రచారము చేయుదురు. ఎవరికి ఏది ఇష్టమో అది ధర్మమని అందురు. ఒకవైపు బ్రహ్మజ్ఞానము గూర్చిమరొకవైపు లోభముచే యెంత మహాపాపకార్యమైన చేయుటకు వెనుకాడరు.తాను స్వయముగా భ్రష్టమగుటే కాక,సన్మార్గమున నడచువారిని కూడా బ్రష్టుపరిచెదరు. వర్ణాశ్రమధర్మాలుగతిస్తాయి. ప్రజలలో సామరస్యం,సమైక్యభావం నశిస్తుంది. నిష్కారణ వైరములతో,కక్షలతో నుండెదరు. వేదశాస్త్ర పురాణములను గౌరవించరు. కుతర్కములతో వేదశాస్త్ర పురాణ నింద చేసి అనంత పాపరాశిని స్వంతం చేసుకుంటారు.పూజలు దానధర్మాలు స్వార్ధబుద్ధితో తామసముతో చేసెదరు. విద్యను అన్నమును అమ్ముకునెదరు. ధనవంతులకు గౌరవనివ్వబడును. గురుశిష్య,భార్యాభర్త,మాతాపితభ్రాత అను సంబంధములను విలువ లేకుండును. ఆడంబరముగా జీవించుచూ వేద మార్గమును త్యజించి దిగంబరత్వం సమర్ధించి ఆపాదమస్తకము కపటత్వముతో నిండియున్నవారు గురువులై ఆధర్మబోధలు చేసెదరు.అమంగళ కరమైన వేషభూషణాధులను ధరించి శిరోజములను విరియబోసుకొనెదరు.తినదగినది,తినగూడనిది అను విచక్షణ తినుటకు సమయం అసమయం అను విచక్షణ చేయ అన్నింటినీ అన్నివేళలా తినెదరు. అలా పాపకూపములో పడి ఇహములో పరములో బహు క్లేశాలను అనుభవించెదరు.

కానీ ఈ కలియుగమున ఒక గొప్ప గుణము కలదు"**కలౌ సంకీర్తనాన్ముక్తి:**"యోగ యజ్ఞ పూజాదులకు ఆస్కారములేని ఈ యుగములో భగవన్నామస్మరణ చేసి జనులు ముక్తిని పొందెదరు. ఓ పన్నగాసనా! ఇంద్రజాలికుడు ప్రదర్శించు మాయ చూచువారిపైనే ప్రభావమును చూపును. కానీ అతని సేవకులను అది ఏమీ చేయదు. అట్లే మాయకు మూలమైన భగవంతుని శరణుజొచ్చిన వానికి ఆ అనూహ్యమైన మాయ అంటదు.

అట్టి కలియుగములో నేను భూ వైకుంఠమైన అయోధ్యానగరములో ఒక శూద్రునిగా జన్మించినాను. మనోవాక్కులుచే నేను అఖండ శివభక్తుడను. కానీ నా బుద్ధిమాన్యముచే ఇతర దేవతలను ధూషించు చుండెడి వాడను. అతి గర్వముతో,ధన గర్వముతో నేనుండగా ఒకసారి అయోధ్యలోకరువు వచ్చింది. దరిద్రుడనై,దు:ఖితుడనై ఉజ్జయిని నగరముచేరి అక్కడ కొంత ధనము సంపాదించి,పరమశివుని ఆరాధన కొనసాగించితిని.ఒక్కడు అతి దయాళువు,నీతి మంతుడు పరమసాధువైన ఒక విప్రోత్తముడు వైదిక పద్ధతిలో అహర్నిశలు శివుని ఏకాగ్రచిత్తముతో నిష్కల్మషంగా పూజించు చుండెను. అతడు ఎన్నడునూ.విష్ణు నింద చేయలేదు. కపట బుద్ధితోనేను సేవ చేయు చుండెడివాడను. ఆ భూసురుడు నన్ను పుత్రవాస్త్యల్యముతో చూచుచూ,బోధించుచుండెను.శివభక్తినే గాక,ఇతరములైన నీతులను నాకతడు బోధించెను. నేను ప్రతి దినము దేవాలయమునకు పోయి శివనామస్మరణము చేసెడివాడను కాని,నా అహంకారమును నేను విడువలేదు. హరిభక్తులను,పండిత సజ్జనులను ద్వేషించెడివాడను.

నా గురువు నాప్రవర్తన చూచి చాలా బాధపడి నిత్యము ఎన్నో సదుపదేశములిచ్చెడివాడు. ఆ ఉపదేశములను వెడచెవిన పెట్టి గరుద్రోహము చేయుచు నాలోని కోపాగ్నిని ప్రజ్వలింపచేయుచు జీవించుచుంటిని. ఇలావుండగా ఒకరోజు నా గురువు నన్ను పిలిచి శివకేశవుల అభేదత్వము బోధించి"**పరమాత్మ అయిన శ్రీరామునికి సర్వదేవతలు బ్రహ్మ,శివుడు నమస్కరించెదరు.అట్టిది నీవు ద్వేషించుట తగదు**" అని అనెను. అది వినడంతో నా కోపాగ్ని మింటికెగసెను. అనర్హుడైన విద్యనొసగిన నా గురువునకే ద్రోహము తలపెట్టాను. అయినా క్రోధాదులను జయించిన అతడు నాపై ఏమాత్రం కోడపడలేదు.

ఒకరోజు నేను శివాలయంలో శివనామము జపించు చుండగా నా గరుత్తముడు అచటికి వచ్చెను. నా గర్వము వలననేను లేచి నమస్కరించలేదు. దయానిధి నా గురువునకు నా ధౌష్ట్యముచూచియు కొంచెము కూడా కోపం రాలేదు! కానీ గురువును నిరాదరించుట మహాపాపం. పరమశివుడు ఇదిచూచి సహింపలేక"**ఓరీ మూర్ఖుడా! పూర్వజ్ఞాని అయిన నీగురువుని అవమానించినావు. నీవు క్షమార్హుడవు కావు.సద్గురువుపై ఈర్ష్యగొన్నవాడు కోట్లాది యుగములు రౌరవాది నరకములలో పడి తర్వాత పశుపక్ష్యాధి జన్మలు పొంది అటుపై వేలకొలది జన్మలు క్లేశములభవించును.నీవిప్పడే అజగరముపై ఒక చెట్టుతొర్రలో పడివుండుము**అని నన్ను శపించెను. భయకంపితుడనైన నన్ను చూసి నా గురువర్యుడు రుద్రాష్టకముతో శివుని ప్రసన్నుని చేసుకుని పశ్చాత్తాపముతో దు:ఖిస్తున్న నాకు శాపావశానము ప్రసాదించమని వేడుకొనెను.

అంతట పరమేశ్వరుడు **"ఓ కృపానిధీ! మహాపకారికైన మహోపకారము చేయు నిన్ను మెచ్చితిని. నీ శిష్యునికి శాపావశానమిచ్చెద" అని నన్ను చూసి "చేసిన తప్పుకు శిక్ష అనుభవించక తప్పదు. నీవు దుర్భరమైన వేయి జన్మలెత్తుతావు.కానీ,నీ గురువు మహిమవల్ల దివ్యమైన అయోధ్యానగరమున పుట్టినందువల్ల నీ మనసును నాయందు పెట్టి నన్ను పూజించి నందువల్ల నీలో అచంచలమైన రామ భక్తి ఉదయిస్తుంది. ప్రతి జన్మలో నీకు పూర్వజన్మ స్మృతి వుంటుంది. వత్సా! ఇంకెప్పుడు సాధు సజ్జన విప్రులను నిరాదరింపవద్దు.ఇంద్రుని వజ్రాయుధంతో నా త్రిశూలముతో యముని దండముతో శ్రీహరి చక్రముతో చంపబడినవాడు సజ్జన ద్రోహమనెడి అగ్నిలో పడి మాడిపోతాడు" అని చెప్పి నా పై కృపావర్షము కురిపించినాడు ఉమానాధుడు. అప్పటి నుంచి ప్రతి జన్మలోనూ, నేను చేసిన తప్పులకు ఎంతో పశ్చాత్తాపముతో దు:ఖిస్తూ రామునిపై భక్తిని మరువక, చివరికి కాకి జన్మనెత్తి మహనీయుడైన లోమశ మహర్షి వద్ద శ్రీరామచరిత మానసం విని కాకభుశుండినై శ్రీరామునికి ప్రియుడనైనాను".**

***పిల్లలూ ఈ కథలోని నీతిని మరొక్కమారు చూద్దాం!***

గురుద్రోహం శివకేశవులను బేధబుద్ధితో చూడడం సాధుసజ్జనులను అవమానించడం ఘోర పాపములని మహాశివుడు కాకభుశుండితో చెప్పాడు. కావున మనము గర్వముతో నిట్టి తప్పులెన్నడునూ చెయ్యరాదు.కాకభుశుండి గురువు యొక్క దయా గుణం మనకు ఆదర్శం కావాలి.శిష్యుడెన్ని అవమానాలు చేసినా,తను చెప్పిన హిత వాక్యాలను పెడచెవిన పెట్టినా,ఏమాత్రం కోపగించుకోలేదు.రామభక్తుడైన కాకభుశుండి కలియుగ వర్ణణము వలన మనకు చేయకూడినవి ఎన్నో తెలిసినాయి.ఇట్టి దుష్కృతాలకు దూరముగా వుండి ధర్మమార్గములో నడచుచూ,నిత్యం భగవన్నామ స్మరణ చేయడమే మన కర్తవ్యం.

**తియ్యటి మాట అందరికీ ఇష్టం.కానీ హితం ఎప్పుడూ చేదుగా వుంటుంది.**



# నవంబరు నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త :

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : **9848520336.**

**మేషం :**



ధైర్యం మాత్రం స్థిరంగా ఉంటుంది. భార్యా,పుత్ర కలహం తప్పదు. పార్ట్నర్‌షిప్ వ్యాపారాలయందు జాగ్రత్తలు పాటించాలి. అధికారుల నుండి ఒత్తిడి ఉంటుంది. కుటుంబ విషయంలో బహు జాగ్రత్తలు పాటించాలి. శుక్ర, రాహు, కలయిక వల్ల అన్ని విషయముల యందు చికాకులు, తీసుకున్న ఋణములు కొత్తవి అవసరానికి తగినట్లు అందవు. శుక్ర,రాహు శాంతి చేయించుకోవడం మంచిది. విద్యార్థులకు అనుకూలము తక్కువ. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగున్నా, ఖర్చులు విచిత్రంగా వెంట పడతాయి. అదుపు చేయుము. ఆరోగ్యం విషయంలో బహు జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద యిబ్బందులు ఉండవు కానీ జాగ్రత్తలు అవసరం.

**వృషభం:**




తెలివి బాగా ప్రదర్శిస్తారు. ఓర్పు దానికి అనుసంధానం అవుతుంది. అభీష్ట భోజనము. ప్రతి పనీ కావలసిన రీతిలో చేసుకోవడం వంటివి ఉంటాయి. ఋణ విషయంగా పాతవి, కొత్తవి కూడా తెలివిగా సాధించుకుంటారు. అందరితో స్నేహమగాకలిసి సంచరిస్తారు. కుటుంబ విషయములు చాలా అనుకూలము. అన్ని విషయముల యందు చిన్న చిన్న చికాకులు వస్తున్నా విజయము సాధిస్తారు. విద్యార్థులకు కాలము యోగమే.

**మిధునం:**



మంచి జీవన శైలిసాగుతుంది. స్నేహితుల నుండి యిబ్బందులు రాకుండా జాగ్రత్త పడండి. వర్కర్స్ బాగా సహకరిస్తారు. ఉద్యోగ విధి బాగుంటుంది. అధికారుల ద్వారా ప్రోత్సాహం బాగా అందుతుంది. అంతేకాకుండా వ్యాపారం విషయంలో కూడా ఫలితాలు అనుకూలము. కుటుంబ విషయంలో మీకు ఎక్కడా యిబ్బందులు లేకుండానే పనులు నడుచును. శ్రమ అయినా కార్యజయమే. విద్యార్థులకు కాలము బహు అనుకూలము. ఆర్థిక విషయముల యందు సమస్యలు ఉండవు అనే చెప్పాలి. ఖర్చులు మీ యిష్ట ప్రకారమే అధికం అవుతాయి. ఆరోగ్యం విషయంలో యిబ్బందులు ఉండవు కాని వాతావరణ ప్రభావంతో చర్మ వ్యాధి గ్రస్తులకు యిబ్బంది అవుతుంది.

**కర్కాటకం:**



కొత్త ప్రయోగాలజోలికి పోకుండా ఉంటే కాలము అనుకూలమే. రోజూ చేయవలసిన పనులతో మీకు అనుకున్న రీతిగా సత్‌కాలక్షేపం అవుతుంది. యిబ్బందికర ఘటనలు ఉండవు. ఉద్యోగంలో మరియు వ్యాపారంలో కొత్త ప్రయోగాలు ఏమీ చేయవద్దని ప్రత్యేక సూచన. మీకు ఋణ విషయంగాచాలా వరకు అనుకూల ఫలితాలు అందుతాయి. అన్ని పనులు తెలివిగా పూర్తి చేసుకుంటారు. మితభాషణ అవసరం. విద్యార్థులకు గురుబలం బాగుంది. ఆర్థిక విషయాలయందు పెద్దగా యిబ్బందికరము ఉండదు. అలాగని లాభదాయమూ ఉండదు. ఆరోగ్య విషయంలో గురు కుజ సంచారం అనుకూలం దృష్ట్యా అంతా యోగ్యంగానే ఉంటుంది.

**సింహం :**



మంచి జీవనం కోసం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తారు. గౌరవ మర్యాదలు చక్కగా పెరుగుతాయి. అందరి నుండి మంచి సహకారం పొందుతారు. యిబ్బందులు ఉండవు. గురుశుక్ర బలం బాగుంది. ఉద్యోగ వ్యాపార విషయములయందు అందరితో సలహాలు, సహాయం పొంది లబ్ది పొందుతారు. కుటుంబ విషయం సర్వత్రా శు భమే. మరియు యితర వ్యాపారాల యందు కూడా సానుకూల ఫలితాలుంటాయి. విద్యార్థులకు యిబ్బందికర ఘటనలు ఉండవు. ఆర్థిక విషయములయందు లాభసాటిగానే ఫలితాలు ఉంటాయి. మంచి నిర్వహణ చేస్తారు. సుఖిస్తారు. ఆరోగ్య విషయంలో చిన్న చిన్న యిబ్బందులు మినహా మిగతా అంతా కూడా సానుకూలమే.


మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



మిశ్రమ ఫలితాలతో 15 వరకు, అనంతరం విశేష ఫలితాలతోను నడుచును. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో చేయు పనులు కొన్ని యిబ్బందులు కలుగచేస్తాయి. కొంత ఒత్తిడి ఉంటుంది. ఋణములు అవసరానికి తగిన విధంగా కొత్తవి దొరకవు. అయితే కుటుంబ విషయంగా చికాకులు రావడం సరిచేసుకోవడం జరుగుతుంది. వృత్తి విషయాల యందు ఎవరి మీదా ఆధారపడవద్దని సూచన. విద్యార్థులకు మంచి అనుకూలమయిన కాలము. ఆర్థిక విషయములయందు విశేషం ఉండదు. ఆర్థికం నేపధ్యంలో యిబ్బందులు రావు. శుభ సంబంధ ఖర్చు ఎక్కువ. ఆరోగ్య విషయంలో లగ్న కుజుడు ఉన్ననూ, గురు శుక్ర బలం దృష్ట్యా యిబ్బందులు ఉండవు.

**తుల :**



బహు జాగ్రత్తగా ఉండవలసిన కాలము. మీరు వాహనములు, పనిముట్లు వాడకంలో అధిక జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి ఫలితాలు చాలా తక్కువ. కుజ, శుక్ర గ్రహములు వ్యయంలో ఉన్నాయి కదా! అవి మిమ్మల్ని తరచుగా యిబ్బందులకు గురి చేస్తాయి. కుటుంబ సౌఖ్యం తక్కువ. నవగ్రహ హోమం చేయించుకోవడం తప్పనిసరి. ఎవరి వ్యవహారములలోను తలదూర్చవద్దు. మీరు జాగ్రత్తలు పాటించండి. విద్యార్థులకు విద్యా వ్యాసంగం సరిలేదు. ఆర్థిక విషయాలయందు విచిత్రస్థితి ఆదాయం బాగా ఉన్ననూ ఖర్చు నియంత్రణ సమస్యాత్మకము అవుతుంది. ఆరోగ్య విషయాలలో అంతా చికాకులు ఎక్కువ. చాలా ప్రశాంతంగా జాగ్రత్తలు పాటించాలి. మంచి కాలం కాదు.

**వృశ్చికం:**



శని, రవి, బుధ వ్యతిరేకత గురు, కుజ, శుక్ర అనుకూల ఫలితాల దృష్ట్యా చాలా మిశ్రమ ఫలితాలు అందుతాయి. అధికంగా మానసిక ఒత్తిడికి గురి అవుతారు. కుటుంబ విషయంగా వచ్చే చికాకులు తెలివిగా, తేలికగా సరిచేసుకుంటూ ఆనందంగా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగ,వ్యాపార విషయంలో మీకు చికాకులు రావనే చెప్పాలి. ఋణ విషయాలలో యిబ్బందులు ఉండవు. విద్యార్థులకు శ్రమ అధికం, ఫలితం సానుకూలం. ఆరోగ్య విషయాలలో కొద్దిరోజులు యిబ్బందిగాను, కొద్ది రోజులు ప్రశాంతంగానూ సాగిపోయే అవకాశం ఉన్నది.

**ధనుస్సు :**



చాలా మంచి కాలము. ఏలినాటి శని ప్రభావం కనబడదు. అందరితో తెలివి, స్నేహంగా ప్రదర్శించి క్రమేణా మీ యొక్క పనులు సానుకూలం చేసుకుంటారు. అన్ని పనులు సులువుగా పూర్తి అవుతాయి. ధైర్యం, తెలివి, సహనం వంటివి ప్రదర్శించిన కొద్దీ లాభాలు వస్తాయి. వృత్తి విషయంగా సానుకూల ఫలితాలు అందుతాయి. అధిక కార్యలాభములు సానుకూల స్థితితో సుఖ జీవనం చేస్తారు. విద్యార్థులకు సాధారణ స్థాయి కాలము. ఆర్థిక విషయాల యందు మంచి సౌలభ్యం ఉంటుంది. ఆదాయము, వ్యయము రెండూ కూడా సాధారణమే. ఆరోగ్య విషయంలో బహు శ్రద్ధ జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళ్ళాలి. లేని ఎడల యిబ్బందులు రాగలవు.

**మకరం :**



సాధారణ స్థాయిగా ప్రారంభమయి, విశేష ఫలితాలతో మంచి జీవనం పొందుతారు. అంతే కాకుండా ప్రతీ పనీ సానుకూలం చేసుకోవడం కోసం ఎక్కువ కృషి చేస్తారు. అన్ని పనులలో కార్యలాభం పొందుతారు. ఋణ యిబ్బరుఋు ఉండవు. విద్యార్థులకు మంచి కాలము. ఆర్థిక విషయాలయందు ఆదాయం అందడం ఎలాగ ఉన్ననూ, ఖర్చులు తెలివిగా నియంత్రిస్తారు. బాగుంటుంది. ఆరోగ్య విషయంలో విచిత్రమయిన కాలము. రక్తము, ఎముక, చర్మ రోగులకు యిబ్బందులు రాగలవు.

**కుంభం :**



ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. 15వ తేదీ తరువాత రవి సంచారంలో కొంత మంచి మార్పులు రావడం దృష్ట్యా యింకా కొంత మంచి మార్పులు తీసుకోగలరు. ఋణములు కొత్తవి, పాతవి కూడా యిబ్బందికరం కాగలవు జాగ్రత్త పడండి. ఉద్యోగ వ్యాపార విషయముల యందు చిన్న చిన్న చికాకులు వస్తాయి. అవి అన్నీ తెలివిగా దాటుతారు. కుటుంబ విషయంగా చికాకులుంటాయి. విద్యార్థులు హయగ్రీవ కవచం చదవడం మంచిది. ఆర్థిక విషయములయందు మంచి ఫలితాలు దూరమే. విచిత్ర సమస్యలు రాగలవు. ఖర్చు అదుపు తప్పుతుంది. ఆరోగ్య విషయంలో అంతా కూడా మిశ్రమ ఫలితాలతో నడుచును. హృద్రోగులు జాగ్రత్త పడవలసిన కాలము.

**మీనం :**



చిన్న చిన్న స్థాయితో అడ్డంకులు ప్రారంభం అయి, చికాకులు పొందుతారు. అంతేకాకుండా ప్రతిపనీ ఆలస్యం అవుతుంది. కుటుంబ విషయంలో యిబ్బందులు ఉంటాయి. కుటుంబ సభ్యుల నుండి సహకారం చాలా తక్కువ అందుతుంది. ఉద్యోగ,వ్యాపార విషయంలో మీకు కావలసిన సహాయ సహకారం బాగా అందిననూ చికాకులు తప్పవు. విద్యార్థులకు గురు, శుక్ర బలం అనుకూలము. ఋణావమానములకు అవకాశం ఉంటుంది. ఆర్థిక విషయముల యందు బహు జాగ్రత్తలు పాటించాలి. వృధా ఖర్చులు అధికం అవుతాయి జాగ్రత్త. ఆరోగ్య విషయంలో అంతా కూడా మిశ్రమ ఫలితాలతో ఉంటుంది. యిబ్బందులు వస్తాయి కానీ, సరి చేసుకుంటారు.

# వరులు:

యజ్ఞోపవీతం వివాహబంధం

**1.** ఆరువేలునియోగులు,గౌతమస,గర్నెపూడి రాఘవేంద్రస్వామి,15-4-1991, అశ్వని 2వ పాదం,డిగ్రి,5.9",ఎరుపు,హైదరాబాద్‌లోని జెన్‌కో,ట్రాన్స్‌కో కార్యాలయ ఆవరణలోని దేవాలయంలో పూజారి,నెలకు రూ.30వేలు,కావి: పదవ తరగతి/ఇంటర్,కాంటాక్టు: సెల్:9553431845.

**2.** వైదికి,వెలనాడు,హరితస,పుష్యమి-3వపాదం,ఈమని వెంకట సత్యమూర్తి,7-10-1977,మధ్యాహ్నం. గం॥2.45 ని॥లకు,(హైదరాబాద్), 6",బి.యస్.సి.,హైదరాబాద్‌లో రిలియన్స్‌కమ్యునికేషన్స్‌లోమేనేజరు,నెలకు.రూ.45000/-, **కా.వి:** డిగ్రి,ఉద్యోగం ఉన్నా లేకపోయినా ఫర్వాలేదు. ***కాంటాక్టు:*** తండ్రి ఈ.వి.సుబ్బారావు,ఇం.నెం.1-8-275,ఫ్లాట్ నెం.402, ఎన్‌క్లేవ్, చిక్కడపల్లి, హైదరాబాద్, సెల్:9391 320783.(3-2)

**3.** వైదికి,వెలనాడు,హరితస,శ్రిష్ఠి ఆదిత్యకిరణ్,30-12-1979,రాత్రి.10.45,రోహిణి-1వ పాదం,5.8",బి.ఏ(యం.ఏ (ప్రైవేటుగా),ఫ్యాన్సీ షాపు,యల్.ఐ.సి.ఏజెంటు,నెలకు.20వేలు,**కా.వి:** 10వతరగతి/ఇంటర్/డిగ్రి,***కాంటాక్టు:*** యస్.లక్ష్మీప్రసాదు,లక్ష్మీగ్రాండు అపార్టుమెంటు,అన్నపూర్ణ నగరు,5/5,ఫ్లాట్ నెం.102,గోరంట్ల,గుంటూరు-34,సెల్:9966766417,ఫోన్:0863-2533603(6-2)



## ఘనంగా జరిగిన ఒంగోలు వధూవరుల పరిచయవేదిక

ఒంగోలులోని స్వాతి కళ్యాణమండపం నందు ఆరవ రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహవేదిక అక్టోబరు 4వతేదీన జరిగింది. ఈ కార్యక్రమమునకు గుడ్లూరు ప్రకాశరావు,ముంచెల్ల జానకీదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర నలుమూలలనుండి 600మంది బ్రాహ్మణ వధూవరుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారిలో 10మందికి వివాహం కుదిరినది. ఈ కార్యక్రమమునకు సహాయ సహకారములు అందించిన గూడ రామ్మోహనరావుకు,యస్,కామేశ్వరప్రసాద్ (నెల్లూరు),కె.సీతారాం (తిరపతి),బ్రాహ్మణ సంఘనాయకులు కరవది రాఘవరావు, రావినూతల విశ్వనాథం లు హాజరయ్యారు.

**గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

**కుజదోషం ఉన్నవారు ప్రతినిత్యం కాత్యాయిని దేవి ముందు కొబ్బరినూనెతో దీపారాధన చేస్తే వారికి త్వరగా వివాహం జరుగుతుంది.**

**కొద్ది కాపీలే ఉన్నాయి!**

### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3

**500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా**


వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.

**వివరాలకు:**

యజ్ఞోపవీతం,శివాలయం వీధి,
మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!

### బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రము

**మీ చిన్నారుల ఫోటో పూర్తి వివరాలతో సంప్రదించండి –**




**వార్ని గృహస్థులను చేయండి !**

**తనువు-మనసులను కలిపి ఒకటిగా చేసే "వివాహ కళ్యాణ బంధమ్"**

**శర్మ పింగళి**

**E.mail: vivahakalyanabandam@gmail.com**

**Cell:7569142968.**

### ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాల రిజిస్ట్రేషన్‌కు రూ.1050/-మాత్రమే.3నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో 3నెలలు పత్రికలోను ప్రచురించి, 3నెలలు పత్రిక పంపబడును.

సెల్:9966250595

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

ఆశతో కాకుండా ఆశయంతో పనిచేస్తే ఫలితం ఆదర్శవంతంగా వుంటుంది.



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం - హైదరాబాద్

శ్రీ.ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.



## వరులు:

**1.** ఆ.ని., భారద్వాజస,ఖండవల్లి సందీప్, పుతే:23-5-1986, సమయం: ఉద యం10.00, కాకినాడ, ఎత్తు:5.7, నక్షత్రం: విశాఖ2వ పాదం, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, యం.యస్. యుయస్ఎ, ఉద్యోగం: సాఫ్ట్ వేర్ ఇంజనీర్, జీతం:సం॥ రూ.36లక్షలు కావి:బి.టెక్/శాఖాబేధం కలదు, కాంటాక్టు: తండ్రి: పార్ధసారధి, హైదరాబాద్, ఫోన్:040- 240 41472. సెల్: 9985432106.

**2.** ఆ.ని.,హరితస, గంజాము సత్యనారాయణ, పుతే: 20-7-1974, సమయం: ఉదయం 10.30, వేటపాలెం నక్షత్రంము: పుష్యమి 4వ పాదం, విద్య:యం.సి.ఎ., ఉద్యోగం: టెక్మహేంద్ర సాఫ్ట్వేర్, టీమ్లీడర్, కావి: శాఖ/ఉపశాఖ,డిగ్రీ/పీజి,కాంటాక్టు: శివరామ కృష్ణ,హైదరాబాద్, ఫోన్:040 -27973414, సెల్: 9866145583.

**3.** ఆ.ని.,హరితస,భట్రాజు రవిశంకర్, పుతే: 8-12-1983, ఉదయం: 4.05, నక్షత్రం:ఉత్తరాషాఢ 2వపాదం, విజయవాడ, ఎత్తు:5.8,ఉద్యోగం :సీటియస్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, జీతం: సంవ త్సరానికి 8లక్షలు, సొంతఫ్లాట్సు, కావి: డిగ్రీ/పీజీ, కాంటాక్టు: తండ్రి: లక్ష్మయ్య, ఆంధ్రాబ్యాంక్, హైదరాబాద్, ఫోన్:040- 27650116.

**4.** ఆ.ని,భరద్వాజ,ఉండవల్లి నవీన్ కుమార్,20-6-1985, పునర్వసు-4 పాదం, ఎరుపు,5.9",బి.టెక్,మెకానికల్,విప్రో సాఫ్ట్వేర్ ఇంజనీరు,హైదరాబాద్,టీమ్ లీడర్,వార్షి కంగా రూ.8.5 లక్షలు,ఆస్తిపాస్తులు కలవు,కావి: అదేశాఖ,డిగ్రి/సాఫ్ట్వేర్,కాంటాక్టు: తండ్రి: వుండవల్లి శేషప్రసాదు, సెల్:08645272312.

**5.** హరితస,వైదికి,వెలనాడు,ఆకెళ్ళ ప్రశాంత్ దీప్,20-10-1981, సాయంత్రం: 4.30, తణుకు,పునర్వసు-4, యం.టెక్, సాఫ్ట్వేర్,హైదరాబాద్, రూ.10లక్షలు,ప్రస్తుతం ఆస్ట్రేలి యాలో ప్రాజెక్టు,కా.వి.శాఖ/ఉపశాఖ,పి.జి/సాఫ్ట్వేరు అవసరము, అయితే ఫారెన్, కాంటాక్టు: తండ్రి: ఏ.కె.కృష్ణమూర్తి,హైదరాబాద్,సెల్: 040-27639609,9969 569400.

**6.** కౌండిన్యస,ఆరువేలనియోగులు,దేశిరాజుసునీల్ చంద్రశేఖర్,5-4-1985,మధ్యా॥ గం.12.40,హస్త-3పాదం, విజయవాడ,యమ్.యయస్. ఆస్ట్రేలియ, సాప్టవేర్ ఇంజనీరు, మల్టీనేషనల్ కంపెని,హైదరాబాద్,కా.వి: సాప్టవేర్,బ్యాంకు ఉద్యోగం,అదేశాఖ,సెల్: తండ్రి భాస్కరరావు,హైదరాబాద్, సెల్:9805458654,040-24046991.

**7.** కౌండిన్యస,ఆరువేల నియోగులు,పొత్తూరు మహేష్, 30-7- 89, గుంటూరు,ఉద॥ 12.10, 5.8"ఆరుద్ర-3,బిటెక్,నెలరూ.35వేలు,సొంత ఇల్లు,కా.వి.అదే శాఖ,సాప్టవేర్, బి.టెక్,తల్లి: నిర్మల,హైదరాబాద్, సెల్:9949754188.

**8.** సాంఖ్యాతను,ఆరువేల నియోగులు,కొనంకి వెంకటసాయి ఫణిగోపాల్, 21-9-82, రాత్రి.2.40,స్వాతి-3,గుంటూరు,శ్యాప్ కన్సలెటెంట్,విప్రో శాప్ కన్సల్టెంట్, హైదరాబాద్,సం॥12 లక్షలు,ఆస్తిపాస్తులు,తండ్రి నరసింహమూర్తి, హైదరాబాద్, ఫోన్:040- 27615048,సెల్:9441 206396,టి.నెం.2231927.

**9.** శ్రీవత్సస,ఆరువేల నియోగులు,కావూరి వై.యన్.యస్. రామ కృష్ణ,2-1281,శ్రవణం-1, 5.5",బి.టెక్,యమ్.బి.ఏ, టాక్సీకన్సల్టెంట్, నెలకు.రూ.50వేలు, అదేశాఖ, డిగ్రి, బి.టెక్, తండ్రి:నరసింహారావు, హైదరాబాద్,సెల్: 8500 884455,9700884453, 040- 32499750.

**10.** సాలంఖ్యాయనస,గోల్కొండవ్యాపారులు,తక్కెళ్ళపాటి కళ్యాణ్, 21-11-86,ఉద॥ 11.35,కాకినాడ,పునర్వసు-4, 6.2",బి.టెక్.బయోటెక్నాలజి టాటా(టెస్ ఏజెన్సీ) ఖటాన్దోహ,నెలకు రూ.75వేలు,కా.వి.ఉద్యోగని,మంచి కంపెని,కాంటాక్టు: తండ్రి: టి.సన్యాసిరావు,విశాఖపట్టణం,సెల్:9619056759.

**11.** కాశ్యపస,ఆరువేల నియోగి,ఏడిద రవికుమార్, 28-6- 1981,రాత్రి: 10.20 ,హైదరాబాద్, కృత్తిక-2వ పాదం,5.6", బి.ఏ., గవర్నమెంటు పి.డబ్లుడి అండ్ ఆర్ అండ్ బి సీనియర్ అసిస్టెంటు,నెలకు రూ.30వేలు,కా.వి: అదేశాఖ/ఉపశాఖ,డిగ్రి/ఉద్యోగం, కాంటాక్టు: తల్లి: శారద,హైదరాబాద్,సెల్: 89770 28681,సెల్:92468 28681.

**12.** పరాశర,ఆరువేల నియోగులు,వల్లూరు వెంకట నరసింహ కుమార్,1-7-1979,ఉత్తర-2వ పాదం,5.7",చామనఛాయ, బి.టెక్.,మేనేజర్ సాయి దుర్గ హౌసింగ్ ఎస్టేట్,నెలకు రూ.30 వేలు,కా.వి: అదేశాఖ/ఉపశాఖ/డిగ్రి/పదవ తరగతి/ఇంటర్,గృహిణికాంటాక్టు: డి.రవికృష్ణ,సెల్:9176250477, 7799965222.

**13.** కాశ్యపస,ఆరువేల నియోగులు,కొలిపాక కృష్ణసాకేత్, 7- 2-1987, సాయంత్రం: 6.22,రోహిణి-1వ పాదం,5.11", బి.టెక్,యం.బి.ఏ.,శ్యాప్ కన్సల్టెంట్,కా.వి: యంటెక్./యం.యస్,ఆరువేల నియోగులు,అదేశాఖ,5.3", తగ్గ కూడదు, అందమైన సాప్టవేరు, కాంటాక్టు: రామకృష్ణ,హైదరాబాద్, సెల్: 9848905357.

**14.** కౌండిన్యస-ఆరువేల నియోగులు,దేశిరాజు సునీల్చంద్ర శేఖర్,5-4-1985,మధ్యా॥ 12.40,హస్త-3వ పాదం,విజయ వాడ,యం.యస్.ఆస్ట్రేలియ, సాప్టవేర్ ఇంజనీరు, అక్టాన్ మల్టీనేషనల్ కంపెని,హైదరాబాద్,కా.వి: సాప్టవేరు/బ్యాంకు ఉద్యోగి,అదేశాఖ, కాంటాక్టు: తండ్రి:భాస్కరరావు,హైదరాబాద్, సెల్:9505458654, 040- 24046991.

**15.** వైదికి,వెలనాడు,గౌతమస, గబ్బిట వెంకట సుబ్రహ్మణ్యశర్మ, 9-12-1979, ఆశ్లేష-4,, యం.యస్.సి.,యం.ఫిల్., బి.ఇ.డి.,పి.హెచ్.డి.హిందీప్రవీణ, 5.5",టి.నెం. 1776240, కాంటాక్టు: వెంకటరామయ్య, గుంటూరు,సెల్: 9885598597.

## వధువులు:

**1.** జి.వి,శ్రీవత్సస,పానుగంటి సుమ,తెలుపు,14-4-1989,ఉదయం .9.05, విశాఖపట్నం,పుష్యమి-4,బి.డి.యస్,5.4, బెంగుళూరు లో హెల్త్కేర్ హాస్పటల్లో ఉద్యోగం, నెలకు.రూ.30వేలు, కా.వి.:శాఖ, ఉపశాఖలు, డాక్టరు/ ఇంజనీరు/ గవర్నమెంటు/ బ్యాంకు ఉద్యోగం, కాంటాక్ట్:తండ్రి:పి.నాగేశ్వరరావు, విశాఖపట్నం,సెల్:99496 86359, 9618087598.

**2.** వై.వె,హరితస,మద్దూరి హరిప్రియ, పుతే:23 - 1- 1991, నక్షత్రం : భరణి, ఎత్తు:5.1, విద్య:బి.టెక్, రంగు:ఎరుపు, ఉద్యోగం: క్రిశంన్ట్

మిగతా ప్రక్కపేజీలో . . .

**నీ జీవితంలో సాధారణమైన పనులే ఐనప్పటికీ,అసాధారణ రీతిలో చేసినపుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తారు.**

37వ పేజీ తరువాయి . . .

చెన్నయ్ జీతం:నెలకు 25వేలు, కాంటాక్టు: తండ్రి: శ్రీనివాసరావు, బెంగళూరు, సెల్:9866902910.

**3.** ఆ.ని.,కౌండిన్యస,నడింపల్లి పావని,పుతే:12-12- 1984, సమయం: ఉదయం 11.10 నక్షత్రం:పుష్యమి 3వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి.టెక్, ఉద్యోగం:కాలేజ్ లెక్చరర్, కావి:అదే శాఖ, పిజి/సాఫ్ట్‌వేర్, కాంటాక్టు: తండ్రి:సాంబశివరావు, గుంటూర్, సెల్:9949525008.

**4.** నందవదికి, కాశ్యపస, సుంకేసుల అనూష, పుతే:30-10- 1989, నక్షత్రం: స్వాతి 4వ పాదం.ఎత్తు:5.0, రంగు:ఎరుపు, విద్య:యం.టెక్, కావి:పిజి, శాఖ/పశాఖ, కాంటాక్టు: తండ్రి రాము, టెలిఫోన్, మహబూబ్‌నగర్, ఫోన్:0854- 2247577.

**5.** వై.ములికినాడు,భరద్వాజస,బి.కౌముది,16-9-1987,రాత్రి 2.10,కర్నూలు, ఆరుద్ర-3, 5.3",కా.వి:మెడికో పనిచేయుచున్న వారు (యం.డి/యనస్థీషియా, కాంటాక్టు:తండ్రి:రాఘవశర్మ, కర్నూలు, సెల్: 9490 552488,80089 59269.

**6.** గోల్కొండవ్యాపారులు భారద్వాజస, బోయనపల్లి రుక్మిణి, పుతే: 17-10-1984, సమయం: రాత్రి 7.32, రామచంద్రాపురం, నక్షత్రం: పునర్వసు 3వ పాదం, ఎత్తు:5.2, విద్య:యం.బి.బి. యస్, ఉద్యోగం:కాకినాడలో డాక్టర్, కావి:యంబిబి యస్, యండి సాఫ్ట్ వేర్, కాంటాక్టు: తండ్రి రామదాసు, కాకినాడ, సెల్:090087 67327, 918978942404.

**7.** స్మార్త,ములికినాడు,హరితస,పి.నాగప్రవల్లిక,12-9-1988,ఉత్తర- 3,5.5". ఎరుపు,యం.టెక్,హైదరాబాద్‌లోఉద్యోగం, కావి: శాఖ/ఉపశాఖ,యం.టెక్, కాంటాక్టు: తండ్రి: రామమోహనశాస్త్రి, అనంతపురం, సెల్:7032731920.

**8.** అని.కౌశికస,ఉల్లగంటి నాగ ఐశ్వర్య,5.5,1-9-90,ఉదయం. 3.15,అద్దంకి, పూర్వాషాడ, ఎరుపు,బి.టెక్.(ఐ.టి),యల్.డబ్లు.ఇ: ఆర్.యస్. నెలకు రూ.30వేలు, కా.వి: శాఖ/ఉపశాఖ,పి.జి./ సాఫ్ట్ వేర్ కాంటాక్ట్: తండ్రి వై.రాంబాబు, సెల్:996 6621489,

**9.** ఆ.ని,పరాశర,వల్లూరి లక్ష్మీ భార్గవి,16-1-1990,ఉదయం: 11. 12,కాకినాడ, 5.4",బి.ఫార్మశి,కావి: సాఫ్ట్‌వేర్/మెడికో,శాఖ,ఉప శాఖలు,కాంటాక్టు: తండ్రి: రామమోహన్,కాకినాడ,సెల్: 879072 6672,9063358322.

**10.** గౌతమస-ఆరువేల నియోగులు,చుండూరి అనూష, 26-5-87 ,రాత్రి.10. 30, గుంటూరు,5.7",బి.టెక్. యమ్.టెక్, బెంగుళూరులో ఉద్యోగ అన్వేషణ,కావి: సాఫ్ట్‌వేర్,అదేశాఖ, కాంటాక్టు: తండ్రి:కృష్ణ కుమారు,తల్లి: సావిత్రి, గుంటూరు,సెల్: 924674 9889,ఫోన్: 0863-222742.

**11.** కౌండిన్యస,ఆరువేల నియోగులు,కొలిపాక మనస్విని ఆనందమయి,24-9-1989,పునర్వసు-4పాదం, 5.4" బి.టెక్, సాఫ్టువేర్, హైదరాబాద్, నెలకు.రూ. 60వేలు,కా.వి: అదే శాఖ,సాఫ్టువేర్, కాంటాక్టు:తండ్రి: రామకృష్ణ,హైదరా బాద్, సెల్:9848 905357.

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంవేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:............................................................................................

పుట్టిన తేది:........................ నెల:.............................సంవత్సరం:...............................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:..................................

చదువు:........................................

ఎత్తు:.................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:...................................................................

....................................................................................................................................

పూర్తి చిరునామా::-..........................................................................................................

....................................................................................................................................

ఫోన్:...........................సెల్:...................................మీరు యం.ఓ.చేసినతేది:..................

**గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-**

**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**


**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik



# యజ్ఞోపవీతం వారి ద్వారా



## నైమిశారణ్యములో శ్రీ సత్యనారాయణ వ్రతము, శ్రీ రుద్ర హోమములు నిర్వహించుకొనుట

మీకు జీవితంలో కష్టనష్టాలను తొలగించుకుంటూ, తలపెట్టిన కార్యక్రమములో విజయాలను సాధించుకుంటూ మీ వృత్తి వ్యక్తిగత అభివృద్ధులకు,మీరు ఆయురారోగ్య అష్టైశ్వర్యములు పొందుటకు నైమిశారణ్యములో ప్రతి పౌర్ణమి యందు మీ పేరిట శ్రీసత్యనారాయణ వ్రతము, శ్రీసుదర్శన, శ్రీరుద్రహోమములను నిర్వహింపజేసి ప్రసాదాలను కొరియర్/రిజిష్టర్‌పోస్టులో పంపగలము.

### నైమిశారణ్య వివరములు-ప్రాశస్త్యము.

ఇది ఉత్తరప్రదేశ్ రాష్ట్రరాజధాని లక్నోకు 100కిలోమీటర్ల దూరంలో వాయువ్య దిశలో ఉన్నది. సత్యయుగములో ఆవిర్భవించినదై భారతదేశంలోని ప్రాచీన ముఖ్య అరణ్యములలో ప్రథమమైన భారతదేశ సంస్కృతి ఆధ్యాత్మికతల చరిత్రలో సంబంధం వున్న ప్రతి ఒక్కరికీ ఆశ్రమమన్నది కల్పించినదై యున్నది. చక్ర తీర్థము,ఆది గంగా,(గోమతి నది),దధీచికుండం,లింగధారిణి లలితాదేవి,రుద్రవర్త్,సర్వేశ్వర మహాదేవ్,సూతగద్ది,
వ్యాస గద్ది,హనుమాన్ గద్ది వంటి దర్శనీయమైన స్థలములెన్నో ఇక్కడ గలవు.మనము వారికే నోములు,వ్రతాలుఅన్నీ సూతిక మహర్షిచే ప్రవచింపబడినది ఇక్కడే. 18పురాణములను ప్రవచించ బడినదీ ఇక్కడే.చిరంజీవులు,మహర్షులెందరో చెట్ల రూపమున,సూక్ష్మరూపములో తపమాచరిస్తున్న ఈ అరణ్యం మహా పురాతనమైనది.పుణ్యప్రదమైనది.ఇక్కడ ఒక్క క్షణం ఆధ్యాత్మికతను కోరుకుంటే,వేలరెట్లు ఫలితమునిస్తుంది.

ప్రతి పౌర్ణమి తిథులయందు నైమిశారణ్యములో నిర్వహించుకార్యక్రమములు- పారితోషికములు

1. శ్రీసత్యనారాయణ వ్రతం,శ్రీసుదర్శన హోమము,శ్రీరుద్రహోమము ఒక్కొక్కదానికి రూ.351/-
2. పైవాటిలో ఏవైన రెండు కార్యక్రమములకు- రూ.551/-
3. పై మూడు కార్యక్రమములకు రూ.711/-
4. శ్రీసత్యనారాయణ వ్రతం,శ్రీసుదర్శన హోమము,శ్రీరుద్రహోమము లను ఒక్కొక్కదానికి (12 నెలలు) నిర్వహించుటకు- రూ.3,516/-
5. సంవత్సరములో 12 పౌర్ణమిలలో ఏవైనా రెండు కార్యక్రమాలు నిర్వహించుటకు రూ.5,116/-
6. సంవత్సరములో 12 పౌర్ణమిలలో మూడు కార్యక్రమాలు నిర్వహించుటకు రూ.7,216/-

పై మొత్తమును "యజ్ఞోపవీతం"యస్.బి.ఐ అన్‌లైన్ అకౌంట్ **30186257961** (ఐ.యఫ్.యస్.కోడ్: యస్.బి.ఐ.యన్ 0012918) లేదా సిండికేట్ బ్యాంకు అన్‌లైన్ అకౌంట్‌కు నెం. **36673070001720** ఐ.యఫ్.యస్.కోడ్ **SyNB00013667** పంపుతూ మీ గోత్రనామాలు,చిరునామా,సెల్ నెంబరు తెలిపిన యెడల,ప్రతి పౌర్ణమికి పూజాదికాలు మీ గోత్రనామాలుతో జరిపించి,మీకు ప్రసాదము,హోమ భస్మము కొరియర్/రిజిష్టర్‌పోస్టు నందు పంపగలవారము.

**ఈ కార్యక్రమములు ప్రత్యక్షంగా వచ్చి జరిపించుకునేవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.**

మరిన్ని వివరాలకు: యజ్ఞోపవీతం,5/51 శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా,

సెల్:9966250595 / 9440458966 / 9912417906 లను సంప్రదించవచ్చు.

Licensed to Post Without Prepayment No. [illegible] Despatch Date : every Month 4th
November 2015 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL [illegible], Postal Licence No. [illegible]

# మీ గృహ కార్యక్రమాలలో " యజ్ఞోపవీతం " పత్రికను భాగస్వామ్యం చేయండి !



మీ గృహములో జరిగే కార్యక్రమాల్లో " యజ్ఞోపవీతం " పత్రికను ఉచితముగా మీ ఆత్మీయులకు, బంధు మిత్రులకు అందజేయండి. "యజ్ఞోపవీతం" పత్రిక విడిప్రతి రూ. 15/- కాగా, మీకు ఈ సందర్భంగా అందించే పత్రికలకు కేవలం రూ.13/- లకే అందజేయబడుతుంది. అయితే కనీసం 20 కాపీలు రూ. 260/- యం.ఓ. లేదా డి.డి.ని పంపాలి. మీకు పంపించే ప్రతి పుస్తకంపై మీ గృహకార్యక్రమం సందర్భం పేర్కొనబడి, మీ పేరుతో మీరు ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రింట్ చేసి స్టిక్కరింగ్ చేసి అందంగా వాటిని అతికించి మీకు కొరియర్‌లో అందజేయబడతాయి.

ప్రపంచంలో బహుశా ఏ పత్రికా ఇలాంటి అద్భుత అవకాశం కల్పించలేదని భావిస్తున్నాము. ఈ అద్భుత అవకాశాన్ని మా పాఠకులు వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

గృహప్రవేశం, శ్రీ సత్యనారాయణవ్రతం, నిశ్చితార్థం, వివాహం, శ్రీమంతం, నామకరణం, స్వదేశాగమనం, నూతన వ్యాపార ప్రారంభం, కొత్తగా ఉద్యోగంలో చేరేవారు, ప్రమోషన్ వచ్చినవారు, బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇలా శుభ కార్యక్రమాలకు...., హనుమత్ జయంతి, వరలక్ష్మీ వ్రతం, నూతన ఆంగ్ల సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, తొలి ఏకాదశి, శ్రీరామనవమి, గురుపౌర్ణమి, దత్తజయంతి వంటి పండుగల సందర్భంగాను వినియోగించుకోగలరు. అంతేకాదు మీ పుట్టిన రోజు, షష్టిపూర్తి వంటి కార్యక్రమాల్లో "యజ్ఞోపవీతం" ని భాగస్వామ్యం చేసుకోండి. ఇది మన పత్రిక అని గర్వంగా చెప్పు కునేలా అహర్నిశలు కృషి చేస్తున్నాం. మీరంతు సహకారం అందిస్తారు కదూ !

**మరింత సమాచారం కొరకు :** ఏ సంచిక, ఎన్ని కాపీలు, ఏ తేదినాటికి పంపాలో, స్టిక్కరింగ్ చేయాల్సిన మ్యాటర్ మీ సెల్/ఫోన్ నెంబరుతో సహా మాకు తెలపండి. సెల్ : 99662 50595, ఫ్యాక్స్ : 08596-222325 కు తెలుపగలరు.

**వివరములకు :**
యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Edited, Printed, Published & Owned by [illegible] Mallik, 5/51, Shivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell : [illegible]
Printed at [illegible], 5/51, Shivalayam Street, Markapur, Ph: [illegible]. Editor : [illegible] MALLIK
Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur